
ఆంధ్రపత్రిక




మమతలు పెంచుకుంటూ,
మనుషులొకటిగా -
ఏకకుటుంబంగా ముందుకు
సాగే ఆధునికం!! అన్న ఆదర్శాన్ని
ప్రబోధించే అభ్యుదయ చిత్రం!
తప్పక చూడండి!!!
రామకృష్ణా * ఎస్.ఏ.టి. కంబైన్స్ వారి
కులగౌరవం
కథావిధానము: చిత్రీకరణ పర్యవేక్షణ: నిర్మాత:
యన్.టి.రామారావు. బి.ఎ., * త్రివిక్రమరావు
ఛాయాగ్రహణం: మార్కస్ బార్ట్లే * దర్శకత్వం: పేకేటి శివరాం. బి.ఎ.
ఆంధ్ర, సీడెడ్: విజయా పిక్చర్స్, నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్స్ పిక్చర్స్
VIJAYA

# ఉత్తరాలు

## ముల్కీ రూల్సు

"ఈ మధ్య సుప్రీంకోర్టు ఇచ్చిన 'ముల్కీ రూల్సు' తీర్పుతో ఇంతవరకు వున్న సందేహములు నివారణ అయినాయి. ఇప్పటికైనా ఈ సమస్య ఇతమిద్ధమని తెలిసినందుకు సంతోషం. ఈ సమస్యని, సమస్యగా ఇంకా కొనసాగించక, కోర్టు తీర్పు ననుసరించి, 'ముల్కీ రూల్సు' అసలు జర్పుటమంచిది. 'ముల్కీ రూల్సు' అమలు జర్పుట అనగా రాష్ట్ర విభజన. మంచిదే. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని వారు తీవ్ర ఆందోళన చేసినప్పుడే జరగవలసినది ఈ రాష్ట్ర విభజన. ఇకనైనా కాలయాపన జరుగకుండా విభజనకు తగిన కార్యక్రమం చేబూనుట మంచిది. ఇటు ఆంధ్రులకూ అటు తెలంగాణావారికీ శ్రేయస్కరం. అదీకాకుండా ఇంకా రాష్ట్ర సమైక్యత కోసం ప్రాకులాడుట వృథా ప్రయాస. కాలయాపన. నిజం నిష్ఠూరంగా వుంటుంది. కాని నిజం నిప్పులాంటిది. ఏదో తాత్కాలిక రాజకీయ పరిష్కారం కుదిరినా ప్రయోజనం లేదు. పరిష్కారం తాత్కాలికమే అవుతుంది కాని సుస్థిరం కానేరదు. ఎందువలన అంటే ఈ ముల్కీ రూల్సు అన్నవి ఒక జాడ్యం లాంటివి. మందు వేసినా తగ్గినట్లేతగ్గి మళ్లీ పైకి వస్తుంది. దీనికి ఆపరేషన్ ఒక్కటే మార్గం. ఈ మధ్య కేంద్ర మంత్రి శ్రీ చవాన్‌గారి సంప్రతింపులు తరువాత, శ్రీమతి ఇందిరాగాంధీగారి తుది నిర్ణయంకు కట్టుబడి వుంటామని రాష్ట్ర నాయకులు చేస్తున్న వాగ్దానాలు నీటిమీద వ్రాతలు కాకమానవు— కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజనకు ఒప్పుకోక పోవచ్చును. ఎందువలన అంటే ఇదేమాదిరిగా ఇతర రాష్ట్రాలు కూడా విభజింపబడునసే భయముచేత. కాకున్నది కాకమానదు. దానిని ఎవరు ఆపలేరు. తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల, తెలుగువారి అభ్యున్నత కోరుకునేవారైతే రాష్ట్ర విభజనకు తప్పక ఒప్పుకొని తీరవలసిందే. వేరే మార్గం లేదు

—సావిత్రి, (డెహరాడూన్)

•

'ఆలోచించవలసిన విషమ ఘడియ' అన్న టి. ప్రసాద్‌గారి వ్యాసం చదివాక ఈ లేఖ వ్రాయకుండా వుండలేకపోతున్నాము.

సుప్రీంకోర్టు ధర్మమా అంటూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్యతకి మళ్లీ విఘాతం కలిగే సమయం వచ్చింది. 'ముల్కీ' గొడవ మళ్లీ తలెత్తడంతో గతసారి తెలంగాణాలో అల్లర్లు జరిగితే, యీసారి ఆంధ్రప్రాంతంలో ప్రారంభం అవుతున్నాయి. బాధ్యత గల ముఖ్యమంత్రి కూడ నిప్పుకు నీరెత్తినట్టు వూరుకోవడం చాల ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

పైన పేర్కొనబడిన వ్యాసంలో శ్రీ ప్రసాద్ గారు యీవిధంగా వ్రాశారు— 'దేశంలో అగ్ర న్యాయస్థానం నిర్ణయానికి తిరుగులేదు. ముఖ్య మంత్రి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని 'తుది నిర్ణ

# గోకుల్ ఒక స్వానుభవం






ఆమె అందాలరాణి. వయ్యారాన్ని ఒలికించే వన్నె చిలుక.
సుగంధ, సౌందర్యం వెదజల్లి, ప్రతి ఒక్కరిని తన్మయపరచేది.

## గోకుల్

సాంటాల్ టాయిలెట్ పౌడరు

తయారీలు :
**టి.యస్.ఆర్. & కంపెని, మద్రాసు**
మద్రాసు.88

ADWAVE-TSR-18 TEL

యంగా పేర్కొన్నారు. నిజమే మరి! నేడు మన కుట్టాలంటే కూడ (శివుడికి బదులు) ఇందిరా గాంధీ గారి ప్రభావం వుంటోంది. ఒకదేశానికి అగ్రన్యాయస్థానమైన 'సుప్రీంకోర్టు'లో కూడ తనకి అనుకూలురైన న్యాయమూర్తులను నియమింప జేసుకున్నదంటే ఆమె ప్రభావం, శక్తి సామర్థ్యములు ఎంతటివో వివరించ పనిలేదు. పైగా, మనదేశంలో 'న్యాయం' కూడ డబ్బిస్తే లభిస్తోంది. ఎవరు ఎక్కువ ఖర్చు పెడితే, వారికి అనుకూలంగా 'కోర్టు' అనే తన నివాసం నుంచి పిలిస్తే పలుకుతుంది 'న్యాయం' యీ పుణ్య భూమిలో. పదవుల్లో వున్న పెద్దలందరూ, స్వంతంగా న్యాయశాస్త్రాన్ని క్రోడీకరిస్తున్న యీ రోజుల్లో న్యాయానికి కరువేమిటి?

వ్యాసకర్త వ్రాసిన మరో వాక్యం నాకు నవ్వు తెప్పించింది. ముఖ్యమంత్రి న్యాయశాస్త్ర కోవిదు లట! అందుకని వారి వ్యాఖ్యకి తిరుగులేదట!! అయ్యా, ప్రసాద్‌గారూ, ఎక్కడ నేర్చారండీ, యీ భట్రాజు పొగడ్తలు? పైగా, హైదరాబాదులో ప్రభుత్వ ఉద్యోగాలలో వున్న పదివేల ఆంధ్రులు తిరుగు ప్రయాణానికి మూటాముల్లె సర్దుకోవాలన్నారు. నిజమే మరి. ఇన్నాళ్ల నుంచి మొద్దునిద్ర పోతూన్న ఆంధ్రులకి బుద్ధి లేనప్పుడు, మీరేం చేస్తారు లెండి. ఎవరైనా అంతే.

నా లేఖని ముగించే ముందు ఒక చిన్న సందేహాన్ని నివృత్తి చేయవలసిందిగా తెలంగాణా పెద్దలను కోరుతున్నాను. నైజాం నవాబు ఎప్పుడో 1919లో ప్రవేశపెట్టిన 'ముల్కీ' నిబంధనలను, మహారాజులు, నవాబులు, సంస్థానాలు పోయాక కూడ, అఖండ భారతదేశంలోని ఏ రాష్ట్రంలోను లేని యీ విచిత్ర నిబంధనలను మనరాష్ట్రంలో అమలు జరపాలన్న ప్రతిపాదనకు అసలు అర్థమేమిటి?

ఏది ఏమైనా, ప్రశాంత జీవనం చేస్తున్న

# ఉత్తరాలు

ఆంధ్రప్రజల మనసులో కలతలకు కారణమైన యీ ముల్కీ ('మురికి' అంటే నయం) గొడవను పనిలేక రెచ్చగొట్టిన ప్రభుత్వాన్ని, బుద్ధిసూక్ష్మత గల వారెవ్వరూ క్షమించలేరు. ఎన్ని ఒప్పందాలు జరిగినా ప్రయోజనం లేని యీ తరుణములో ఆంధ్ర, తెలంగాణా ప్రజలు (సోదరులు!) ఎట్టి అవాంఛనీయ పరిస్థితులు నెలకొనక మునుపే, ప్రశాంతంగా విడిపోయి ఎవరి మనుగడ వారు, సాగించడం అన్నివిధాలా శ్రేయస్కరం! 'ఒక్క ఒరలో రెండు కత్తులు యిమడవన్న సామెత' పూరికే వచ్చిందా మరి! ఉషా, (హైదరాబాదు)

## గుంటూరులో ప్రత్యేకాంధ్రమహాసభ

నవంబరు 18, 19 తేదీలలో గుంటూరులో జరిగే ప్రత్యేక ఆంధ్ర మహాసభ ఆహ్వాన సంఘం కార్యనిర్వాహకవర్గం శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, పడింపల్లి నరసింహారావు పంతులు, నిమ్మగడ్డ సాంబశివరావు, కంబాల రామదాసు, వల్లపోతు సాంబయ్య, డా. ఎన్. వి. క్రిష్ణారావు, గుజ్జుల గంగాధరరెడ్డి, యస్. వీరాచారి, యలమంచిలి శివాజీ, యన్. విజయరాజకుమార్, కొండా సుబ్బారెడ్డి, యు. రామక్రిష్ణగార్లు ఒక విజ్ఞప్తిపత్రాన్ని వెలువరించారు.

ఆ పత్రంలో ఆంధ్ర ప్రజలకిన్నిజరిగిన అన్యాయాల్ని విపులంగా పేర్కొన్నారు. అన్ని జిల్లాల నుంచి ప్రత్యేకాంధ్ర మహాసభకి భావసమైక్యత గల ప్రతినిధులకి తమ ఆహ్వానాన్ని అందజేస్తున్నారు. ●




# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం : 24–11–72
శ్రీవిరోధినామ సం॥ కార్తిక మాసం॥ బ॥ చవితి

సంపుటము : 66 సంచిక : 11

స్థాపితం : 1908


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 50 పైసలు


## విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'కాలం మారింది'లో చంద్రమోహన్, గీతాంజలి.


తన రాజధానిలో
ఆంధ్రుడి పరిస్థితి
రెండవ తరగతి పౌరసత్వం
ఆంధ్ర
తెలంగాణ
సమైక్యత
విడిపోతేనే వారికి సుఖంగా ఉంటుంది
బంగ్లాదేశ్
కొత్త రాజ్యాంగం
నాడు
ఇందిరా.కెరటం
నేడు
తగుముఖం పట్టిన స్థితి

# హైదరాబాద్ నోట్‌బుక్

## తిరుమల రామచంద్ర

### కురువృద్ధులకు తామ్రపత్రాలు

ముల్కీ గైర్ముల్కీ వాదప్రతివాదాలతో, ప్రదర్శన ప్రభంజనాలతో కల్లోలితాలైన జంటనగరాలలో నవంబర్ 1వ తేదీన జరిగిన తామ్రపత్ర ప్రదానోత్సవం కొంచెం విచిత్రంగానే కనిపించింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినమయిన ఆనాడు 200 మంది స్వాతంత్ర్య సమర కురువృద్ధులకు తామ్రపత్రాలను గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయి సమర్పించారు. రవీంద్రభారతి కిటకిట లాడింది, స్వాతంత్ర్యయోధ ప్రేమికులతో, నెరిసిన శిరోజాలతో, వడలి పోయిన ఒడలితో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆత్మకూరు గోవిందాచార్యులు, క్రొవ్విడి లింగరాజు, శ్రీమతి సంగం లక్ష్మీబాయి వంటివారు తామ్రపత్రాలు స్వీకరించడానికి వేదికమీదికి వస్తూంటే, ఒక్కమారుగా ప్రేక్షకులంతా ఆనాటి స్వాతంత్ర్య సమర రంగం దర్శించినట్టు అనుభూతి చెందారు. అంచెలవారీగా 2000 మందికి తామ్రపత్రాలు సమర్పించ బడుతాయని మంత్రి శ్రీ హయగ్రీవాచారి అన్నారు. స్వాతంత్ర్య యోధుల పక్షాన శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు సమాధానమిస్తూ, ఆనాటి స్వాతంత్ర్య సమరగాథలు కొన్ని చెప్పారు.

### మలేషియా ఆహ్వానం

మలేషియా ప్రభుత్వం సాంకేతిక శాఖా మాత్యుడు శ్రీ డాటో ఓనే కీహాంయిగా పత్రికా ప్రతినిధులతో ఈనెల మొదట్లో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికులు తమ దేశానికి (మలేషియాకు) వచ్చి పరిశ్రమలు, వాణిజ్యం స్థాపిస్తే తమ ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సాహమిస్తుందన్న మాటలు, వివిధదేశాలలో భారతీయులు పడుతున్న ఇడుములదృష్ట్యా ఎంతమాత్రమూ ఎవరినీ ఆకర్షించలేదనే అనవచ్చు. ఒక శతాబ్దంగా భారతీయులు విదేశాలకు వెళ్ళి, అక్కడ అన్నిటినీ అభివృద్ధిపరచడం, అతిదేశీయతావాదులు వారిని వెళ్ళగొట్టడం, ఆఫ్రికాదేశాల సంఘటనలతో మనకు తెలుస్తూనే వున్నాయి. బర్మానుంచి, సింగపూర్‌నుంచి మనవారు కట్టుబట్టలతో రావడం కొత్తసంగతి కాదు. నా మిత్రులు డాక్టర్ కడప కృష్ణయ్య సారవాక్‌లో పది లక్షల విలువగల ఆస్తిని వదలివచ్చి మిలిటరీలో సర్జనుగా చేరడం జ్ఞాపకం వస్తున్నది, మానవత్వం గుర్తించని వారి దేశాలకు మనం వెళ్ళడం ఎందుకు, తల మీద గుడ్డలు వేసుకొని తిరిగిరావడం ఎందుకు అని అనిపిస్తుంది. తమ దేశంలో పెట్టుబడి - చాలా ఉంది గనుక సాంకేతిక

## శ్రీ నిక్సన్ విజయం



శ్రీ రిచర్డ్ నిక్సన్ పెద్ద మెజారిటీతో అమెరికా అధ్యక్షుడుగా ఎన్నిక అయ్యారు. ఇది ఎవరికీ ఆశ్చర్యం కలిగించే విషయంకాదు. ఆయన ఎంత మెజారిటీతో గెలుస్తాడా అన్నది మాత్రమే చర్చనీయాంశ మయినది. శ్రీ నిక్సన్ అధ్యక్షతలో అమెరికా సంయుక్తరాష్ట్రాలు కమ్యూనిస్టు దేశాల నాయకత్వం వహిస్తున్న రష్యా, చైనాలతో సంబంధాలు పెంచుకొనటానికి ప్రయత్నిస్తున్నది. అమెరికా పక్కలో బల్లెం అనతగ్గ వియత్నామ్ యుద్ధం నిలుపటానికి కృషి చేస్తున్నట్లు కనిపిస్తున్నది. శ్రీ నిక్సన్ రాజకీయ ధోరణిలో గడుసరితనం, కొంత 'మాయ' కనిపించినప్పటికీ అమెరికా శ్రేయస్సుకోసం ఎవరికీ వెనుదీయకుండా కృషి చేస్తున్నాడనే అభిప్రాయాన్ని కలిగించే పనులుకూడా ఆయన కొన్ని చేస్తున్నారనవచ్చు. ప్రస్తుతం భారతదేశం, అమెరికా సంయుక్త రాష్ట్రాలమధ్య స్నేహభావం అంత అధికంగా ఉన్నట్లు తోచదు. బంగ్లాదేశ్ వ్యవహారంలో శ్రీ నిక్సన్ అనుసరించిన విధానం మనకి అనుకూలంగా లేదు. కాని, తనదేశం బద్ధవైరులుగా చెలామణీ అవుతున్న దేశాలతో రాజీ చేసుకుంటున్న శ్రీ నిక్సన్ త్వరలో భారతదేశం ప్రాముఖ్యతని గ్రహించి మనతోనూ స్నేహంగా మెలగటానికి ప్రయత్నించ వచ్చునని ఆశిస్తూ, పోటీలో గెలిచిన కొత్త అమెరికా అధ్యక్షుడిని తగిన మోతాదులో అభినందించినా తప్పులేదు!

(ఆంధ్రపత్రిక 10-11-72)

జ్ఞానంలో శిక్షణ ఇవ్వాలని శ్రీ కోహెంయూ కోరడం మాత్రం ఉచితంగానే ఉంది. ఒక స్పష్టమైన పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ విజ్ఞానవేత్తలు, మలేషియాకు వెళ్ళనూ వచ్చు; అక్కడివారిని విజ్ఞానవంతులను చేసి తిరిగి రానూవచ్చు.

**చాకి రేవులు**


అబ్బ! ప్రపంచమంతా మారినా, మన రాజధానిలో చాకిరేవుల పరిస్థితి మారేట్టు కనిపించదు, రజకులకు కొత్త పద్ధతులు త్వరలో అలవడేట్టు కనిపించదు. జంటనగరాల సహజ జలముకురమైన హుసేన్‌సాగర్ గట్టుమీదికి వెళ్ళండి, గట్టు కింద ఓంకారధ్వనులతో మిళాయించిన దభాదభా మోతలు వినిపిస్తాయి; ఆకాశంలో చివరో తేలిపోతున్నట్టు ఎగురుతున్న పంట్లాములూ, చొక్కాలూ కనుచూపు మేరా కానవస్తాయి. టాంక్‌బండ్‌కింద విలువ నీరులోనే ఈ ఉతకడమంతా. దీని వల్ల విందరికి ఎన్నిరకాల చర్మరోగాలు వస్తాయో చెప్పలేము. ఇంతకూ లాండ్రీలు పెట్టుకొని ఇస్త్రీమడతల కట్టలు అందించి రసీదులు కటాయించే వారికే ఫాయిదా కాని, విండలో పగలల్లా పడుండి ఉతికేవారికి నెలకు గిట్టుబాటయ్యేది బొటాబొటిగా 60—70 రూపాయలే. టెరిలిన్‌లు వంటి కృత్రిమ వస్త్రాలు వచ్చిన తర్వాత తమ పరిస్థితి మరీ అధ్వాన్నమని చెప్పాడు ఒక మడివేలు. దినమంతా పని, ఇంటికివచ్చి రెండుమెతుకులు కొరకడం, అలసట పోవడానికి—అవకాశవుంటే—మదిరాపానం—ఇది పాపం వీరి దినచర్య! విద్యుచ్ఛక్తి, తక్కిన రసాయన ద్రవ్యాలు విరివిగా దొరుకుతున్న ఈ కాలంలో మనువు చెప్పిన పద్ధతులే ఇంకా వున్నాయేమో అని ఎవరైనా ఆశ్చర్య పడుతారు. సంఘ సంక్షేమానికి బాధ్యులయినవారు ఈ విషయంలో కొంచెం కరుణ చూపితే, రజకుల నడుములు అకాలంలోనే వంగిపోకుండా వుంటాయి.

**కోవెల కోయిల**

ఆమెను శ్రీమతి కోవెల శాంత అనడం కన్నా శ్రీమతి కోవెల కోయిల అనడం ఉచితం. కమ్మచ్చునుంచి లాగిన బంగారు తీగలాగే సాగే ఆమె కమ్మని గొంతులో బహుశా వంద కోకిలలయినా వసిస్తున్నాయని నా నమ్మకం. కాకపోతే, ప్రేక్షకులు ఆమె గానంతో రసప్రపంచంలో విహరించడం సంభవించదు.

శ్రీమతి శాంత హైదరాబాద్‌లోని ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలలో కర్ణాటక సంగీతోపాధ్యాయిని. ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్టభద్రురాలు; రాష్ట్ర ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ సంగీత విభూషణ, సంగీతవిశారద పరీక్షలలో అగ్రశ్రేణిలో ఉత్తీర్ణురాలు. ఆమె ఎన్నో సార్లు సంగీతపు పోటీలలో ప్రథమ బహు

(64వ పేజీ చూడండి)



ఎంత ఉత్తేజ
పూరితమైన
భావములు
ఒక్క 'టెరీన్' నుంచి
మాత్రమే వెలువడ గలవో
గమనించారా ?


అదే నాయకత్వానికి చిహ్నం
'టెరీన్'® ఎల్లప్పుడూ ఒక అడుగు ముందే. ఫ్యాషన్ పోకడలలో సరికొత్త భావాలను ఎప్పుడూ మీ కందిస్తుంది. డిజైన్లలో. నేతలో. బట్ట నిర్మాణంలో. లేక రంగులలో.
ఇప్పుడు మేము ఇంకా ముందుకు వెళ్ళాం. ఇప్పుడు మీకు 'టెరీన్' బట్టలు, ఎన్నిక చేయబడి నాణ్యత ధ్యేయంగా పెట్టుకున్న మిల్లుల నుండి లభిస్తున్నాయి. 'టెరీన్' వలె తమ రంగములో ఈ మిల్లులూ నాయకులే. ఇదివరకటి కంటే కూడా కఠినమైన ప్రమాణాల ననుసరించి ప్రత్యేకంగా తయారు చేయబడుతున్నాయి, ఈ బట్టలు, అందువల్ల 'టెరీన్' నుండి మీరు ఎంతో ఆశించవచ్చును. పొందవచ్చును.
TERENE
'టెరీన్'—
ఉత్తమమైన మిల్లులతో....
ఉత్తమమైన బట్టలపైన
® 'టెరీన్' కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

# అనామధేయుడి ఆత్మకథ

## సీరియస్‌నెస్ హాస్యరచన — ఆర్వీయ

### 17

'బావుందిరా బాబూ !'

'ఇంకా విను, మరొకదాన్నో—

'పెద్ద చదువులు చదివిన పిన్నవాడు
వేషమువేసి దిగినాడు పెద్దదొంగ...'

అని వుంది.

'ఏవిట్రా బాబూ, అర్థం కాకుండా వుందే ?!'

'ముద్రారాక్షసం వుంటే అర్థం ఎలా అవుతుంది, తాతా? 'పెద్ద దొరగ' అనే బదులు 'పెద్దదొంగ' అని పడ్డది. 'ర' అరిగిపోయి అరిగిపోయి ఆఖరికి పూర్వానుస్వారం అయి వూరుకుంది. అర్థంకూడా అంతే అయింది.'

'కట్టా !—భాషకెట్టి ఇక్కట్టు కలిగింది!'

'ఇంకోదాన్నో—

'అవువాడిగలదు అదిగాంచి, తనకు
అవాలు గావలెనని బాలుడేడ్చె!'— అని

వేసేశారు...'

'భేష్ ! భేష్! బాగుంది ఆవు వాడిగా వుంది. అది చూసి తనకి ఆవాలు కావాలని బాలుడేడ్చాడు. అదేవిటో బోధపడక మనం ఏడుస్తున్నాం.'

'అది గాదు తాతా, ముద్రారాక్షసాన్ని హతమారుస్తే కరతలామలకంగా బోధపడుతుంది. 'ఆవు పాడిగలదు — అది గాంచి తనకు, ఆ—పాలు గావలెనని బాలుడేడ్చె !'

'ఓహో...అదా సంగతి!' అని బోలెడు ఆశ్చర్యపోయేడు మా తాత.

'ఇది చెప్పకో చూద్దాం !—

'తాను నిజమందిరము సొచ్చి దరిసినంత
జెచ్చెఱన్ భావకరమూని చేరదీసె,
వరునికై వేచి వేసాలు పరమసాధ్వి
సాధు బైకొని మోహపయోధి దేలె!'
దీని భావమేమి తిరుమలేశ ?'

అన్నాన్నేను నవ్వుతూ.

మా తాత షేక్స్‌పియరు ముఖం పెట్టేశాడు.

'ఔను—దీని భావమేమి తిరుమలేశ ?— తాను నిజమందిరం చొచ్చిందా ? — భావకరము పట్టుకుందా?— వరునికై వేచిన పరమసాధ్వి ( ? ! ) సాధూపై మోహపయోధి తేలిందా ? — పూర్వార్థానికి ఉత్తరార్థానికి సంబంధంలేదు సరేగదా — ఓ మాటకి మరోమాటకి అన్వయమేనా తెలీకుండా వుంది.'

'అదే వీరి ప్రత్యేకత ! మరి అర్థం చెప్పకోగలవా ? పెద్ద పండితుడివి. విఘ్నేశ్వరాభ్యుదయ ప్రబంధకర్తవి! ముద్రణా స్ఖాలిత్యాలను తొలగించి పరిష్కరించమని ఈ పద్యం నీకిస్తే ఎలా పరిష్కరిస్తావు?' అన్నాను సవాలు చేస్తున్నట్టు.

'మరి చంపక చెబుదూ! నాకు తలాతోకా అందలేదు !'

'సరే—పరిష్కృతపాఠం విను :

'తాను నిజమందిరము సొచ్చి దరిసినంత
జెచ్చెఱన్ భామ కరమూని చేరదీసె,
వరునికై వేచి వేసాలు పరమసాధ్వి
నాధు బైకొని మోహపయోధి దేలె!'—

అర్థమైందా ?'

'ఓరి దీనస్సాదియ్యా, ఇదిరా సంగతి!'

'ఇది చెప్పు— 'గుండె డడ డడ డడ కొట్టుకొనియె' ఎలా వుంది ?'

'ఇదేమిట్రోయ్, డడడా డడడా పాటలాగుంది.'

'అదిగాదు— 'గుండె దడ దడ దడ కొట్టుకొనియె' అన్నదానికి వచ్చినపాట్లు. 'ద' అనే అక్షరం లేక, రూపసామ్యం చేత 'డ' వుపయోగిస్తే వచ్చిన అపూర్వావతారం. అప్పటినుంచే దీనికి 'దబడదక్కా తిమ్మయ్యగారి ప్రెస్సు' అని బిరుదనామధేయం వచ్చింది'— అని ఆ కథ ముగించేను

'నాయనా ! ఒద్దు. ఒద్దు. ఇక్కడ అస్సలు అచ్చు వేయించను. నామరూపాలు లేకుండా నాశం అయిపోతుంది గ్రంథం. అచ్చుకాకపోతే అదే పోయింది. భాషని ఖూనీచేస్తే కొంత భరించవచ్చు. అక్షరాన్ని నిలువునా హత్యచేస్తుంటే భరించడం దుర్భరం ! నే వచ్చిన పనైపోయింది. బస్సెప్పుడో చూడరా, పోతాను!' అన్నాడు మా తాత.

'ఇంతా వచ్చి నా గ్రంథం చూడకుండా వెళిపోతాననడం నీకు భావ్యంగా వుందా, తాతా?' అన్నాను నిష్ఠూరంగా.

'ఏ గ్రంథం?'


'అప్పుడే మరిచిపోయావు. నేను రచించిన 'ఓం ప్రథమః' అనే ఖండకావ్యమంజరీ గ్రంధాన్ని మా మండలి అధ్యక్షులవారు తమ షష్ఠ్యబ్ది మహోత్సవ సందర్భంలో స్మారక సంపుటిగా అచ్చేశారు — అదన్నమాట...'

'సరే చదివి వినిపించు...' అన్నాడు

# తిరుపతికి విమాన సౌకర్యం

హైదరాబాదునుంచి — 1972, నవంబరు, 7 వ తేదీ నుండి
మద్రాసునుంచి — 1972, నవంబరు, 10 వ తేదీ నుండి
బెంగుళూరునుంచి — 1972, నవంబరు, 12 వ తేదీ నుండి

ఇప్పుడు, మీరు తలచిన క్షణాన తిరుపతికి చేరవచ్చు! స్వామి పిలుపు విన్నంతనే స్వామిని దర్శించవచ్చు. తిరుపతి మీ రాకకై నిరీక్షిస్తోంది! హైదరాబాదు మద్రాసులలో దక్షిణ విమాన సౌకర్యం కలదు.



తిరుపతిలోని ఎడ్రసు
TTD గెస్ట్ హౌసు.
రూము నెం. 9 & 10, తిరుపతి
చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

షెడ్యూలు

| IC508 | IC 505 | IC519 | ఫ్లైట్ నంబరు | | | IC506 | IC 520 | IC507 |
|---|---|---|---|---|---|---|---|---|
| ←HS-748 (AVRO)→ | | | విమానవర్గము | | | ←HS-748 (AVRO)→ | | |
| ← ప్రతి దినము → | | | విమానములు నడుపబడు దినములు | | | ← ప్రతి దినము → | | |
| | | 0600 | డి | మద్రాసు | ఎ | | 1145 | |
| | | 0630 | ఎ | తిరుపతి | డి | | 1115 | |
| 1700 | 0820 | 0650 | డి | తిరుపతి | ఎ | 0800 | 1055 | 1635 |
| 1825 | | 0815 | ఎ | హైదరాబాదు | డి | | 0930 | 1510 |
| | 0905 | | ఏ | బెంగుళూరు | డి | 0715 | | |

పలు ప్రదేశాలకు IA ద్వారా ప్రయాణం చేయండి
**ఇండియన్ ఎయిర్‌లైన్స్**

# అనామధేయుడి ...

మాతాత నిరసంగా.

'పుస్తకం తీశాను.'

'దుర్వారోగ్ర దురూహ్య దుర్జయ మహా
దోర్వీర్య
సంజాత దుర్వర్ణ్యావేశ మదాంధ మానస
మతి
నిర్విఘ్నం సర్వంసహా నిర్విణ్ణాకుల
జీవదేవ భయ సంకుర్వాణా
హస్తాన్య ధూర్తాపూర్వ
సువర్వ మర్దనకళా
ప్రావీణ్య
పారంగతా !'

మున్నగు పద్యాల్ని పఠించిన మాతాత తలెత్తి నన్ను చూశాడు.

'ఓహో! గ్రంథాన్ని, దైవప్రార్థనతో ఆరంభించి, తల్లిదండ్రులకి మొక్కి, కవి పండితులకి, మిత్రులకి నమస్కృతులు చేసి అపూజ ఉదరపూజతో సమాప్తి చేశావు. సాంప్రదాయం చెడగొట్టకుండా దైవ ప్రార్థనతో గ్రంథాన్ని ఆరంభించడం చూస్తే—నువ్వు బుద్ధిమంతుడిలాగేవున్నావు' అన్నాడు మా తాత.

ఈ కాంప్లిమెంటరీకి అప్రయత్నంగా నాకు ముసిముసి నవ్వులొచ్చేయి. 'అయితే, పద్యాలు పసందుగా వున్నాయంటావు' అన్నాను.

'ఇవి పద్యాలా? గేయాలనుకున్నా(నా!'

విజానికివి పద్యాలే కాని గేయాల పోయగం రావాలని పంక్తుల్ని మార్చి తీర్చి దిద్దేను.'

'పద్యాల్ని గేయాల్లాగా, గేయాల్ని పద్యల్లాగా చూపించడంలో వున్న సొగసేమిటి? ఒకటిలే—నేను పూర్వకాలపు ముండావాడిని. ఈ కాలం సంగతులు నాకు చాలా బోధ పడవు. ఆడవాళ్ళ జాకెట్లతో అలంకరించు కొనే మగధీరులూ, మగాళ్ళ పేంటులో దూకితే లలనామణులూ... వాళ్ళ ఉద్దేశ్యం నాకు అర్థంకాదు. ఈ మార్చుకోవడంలో వున్న నాగరికత ఫేషను ఏమీ అర్థంకాదు... ఎందుకో నిజాన్ని కప్పిపుచ్చాలన్న తాప త్రయం?' అన్నాడు మా తాత పి గ్గా.

'పద్యాల మాదిరిగా వున్నప్పుడు చాలా మంది మిత్రులు... 'ఈ పాత చింతకాయ పచ్చడి పద్యాలెవరు చదువుతారోయ్'— అవి పెదవి చప్పరించేరు. బాగా ఆలోచించేను: తర్వాత చాలాగేయాలు పత్రికల్లో చూశాను. చాలామట్టుకి అవి పద్యాలే! కాని, ఆశ్చర్యం —అన్నీ గేయాల్లా కనబడ్డాయి. వెంటనే నా పద్యాల స్వరూపం మార్చేశాను. అసలు కొన్నికొన్ని పద్యాల్ని నేనే గుర్తు పట్టలేను. పాదాల్ని విరగ్గొట్టి పారేసి, పద్య పంక్తుల్ని తారుమారు చేసి వేసిన తర్వాత వాటిని: మెచ్చుకోని వాడు, నచ్చని వాడును, మచ్చుకైన లేడు మహాని తాత! తెలిసిందా??'

'ఇప్పటివాళ్ళ అభిరుచులేమిటో నాకు అర్థం కాదని ఇదివరకే చెప్పేను. కోవ లాకారం పైన పకారం—అన్నట్టు ఒక దిట్టమైన కవరు—దానిమీద విషయంలో సంబంధం లేని ఓ పంచరంగుల ముఖ చిత్రం···వెండితెర తారదైతే మరీ మంచిది. ఇక పేజీకి ఒక పంక్తి. పంక్తికి ఒక అక్షరం. మొత్తం అన్నీ పాతిక పేజీలు వెల: పది రూపాయలు. దానితో వాఙ్మ యాన్ని ముందుకు తీసుకు పోతున్నామని— ప్రజల్ని మరీ ముందుకి తోసుకుని పోతున్నా మని ఒకటే గోల ?'

'అయితే. ఏమిటి నీ గోల ?'

'శబ్దాలంకారాలు, అర్థాలంకారాలు: కవితా చమత్కృతి ఉండడం శోభగాని— ఈ పాదాల్ని తెగ్గొట్టి అలంకారం విపరీతం అనీ—'

'నా కవిత్వంలో ఏమిటి తక్కువగా వున్నాయి? అందులో ఆ 'దుర్వారోగ్ర దురూహ్య దుర్జయ మహాదోర్వీర్య ..'లో వున్న శబ్దాలంకారం ఎలాగుంది?'

'గజిబిడాలంకారంలా వుంది. దీనికేమైనా అర్థం వుందా ?'

'అర్థం ,అంత ప్రధానమైనది కాదు. అది చదవగానే ఎట్టి భావోద్రేకం విజృంభిస్తుంది?— అన్నది ప్రధానాంశం!'

'అర్థం తెలియకపోయినా ?'

'ఔను'

'ఎవడో నీలాంటివాడే తెలిసీ తెలియని జ్ఞానంతో అమరకోశం చదివి, కవిత్వం రాయడానికి పూనుకొన్నాడట. 'ఇత్యపులో కూయంగ, కోనంగు డేయంగ, అప్యేక దంతుండు ఆడెనహహా!'— అని రాశాడు. అలా వుంది నీ అర్థం పర్థంలేని పద్యం.'

'నా పద్యానికి అర్థం చెబుతాగాని, 'ఇత్యపులు' అంటే ఏమిటి తాతా?'

'నాకూ తెలీదు...ఆ రాసినవాడినే అడిగారట. వాడన్నాట్ట: 'అమరకోశం' బాగా చదువుకొండి తెలుస్తుంది. ఇత్యపులు అంటే కోయిలలు. ఈమాత్రమైనా తెలినివాళ్లు పండితులెలాగయ్యారయ్యా?' అని ... ఆ పండితులు అమరకోశాన్ని ఆ మూలాగ్రంగా తిరిగేశారట! కాని యేమీ లాభం లేకపోయిందట. 'ఏదీ శ్లోకం చూపించు నాయనా?' అంటే వాడు చూపించేడట:

కర్కారేటుః కరేటుస్స్యా
త్కృకణ క్రకరౌ (సమౌ)
వనప్రియః పరభృతః



కోకిలః పికః (ఇత్యపి)
— ఆ ఇత్యపి కోకిలకి పర్యాయపదం అనుకొన్నాడు. కోకిలలు కూయడం అయిపోయింది. మరి మన్మథుడు రావాలి.

**దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలు**

1. ఎండుచేపలు
2. నిర్ణయం
3. బంధాలు
4. వక్రరేఖ
5. వెండి అరటాకు
6. సమస్య

## అనామధేయుడి...

మన్మధుడికి పర్యాయ పదాలు ఏమిటా? — అని వెతుకుతే:—

మదనో మన్మథో మారః
ప్రద్యుమ్నో మీనకేతనః
కందర్పో దర్పకోనంగః

కామః పంచశరః స్మరః— అని కనబడిందట. 'దర్పకః'— 'అనంగః' అన్న శబ్దాలు సంధిలో 'దర్పకోనంగః' అయిందని తెలియక 'కోనంగుడు' మన్మధుడి పర్యాయ పదంగా భావించి 'కోనంగుదేయుంగ' అని అన్నాడు."

'మరి ఏకదంతుడంటే ఆ బాలగోపా లంకీ తెలుసు. ఈ 'అప్యేకదంతుడు ఎక్కడి నుంచి దయచేశాడు తాతా ?'

'విను మరి. వినాయకుడి పర్యాయ పదాలకోసం వెతుకుతూ వుంటే — 'వినాయకో విఘ్నరాజ, ద్వైమాతుర గణాధిపః; (అ)ప్యేకదంత హేరంబ. లంబోదర గజాననాః — అని కనబడింది. అంచేత అప్యేకదంతుడు ఆడెనహహా!' అనేసేడు. ఆహో! కవిత్వం అంటే ఇలా వుండాలి!" అంటూ కండువాతో ముఖం తుడుచుకున్నాడు మా తాత.

ఆ పూటకి గోష్ఠి చాలించేము.

* * *

మర్నాడు పుస్తకం తీశాను. మా తాతకి ఒక పద్యం చదివి విన్పించేను.

వన్య మయూరవాణి,
ఖరవాల మనోహరవేణి, తింత్రిణీ
దళసమ చారునేత్రి,
పికసామ్య వినూత్న వినీలగాత్రి, సు
మత్తాశ్వ ద్రుతయాన,
వారణ సమానన్, క్రౌంచ రూపాననన్,
పృధివీ సామ్యవిశాల మధ్య,
గృహవక్షన్ గంటిరే యెచ్చటన్ ?

(ఇంకా వుంది)

# దీపావళి కథల బాలట్ పత్రం

**దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన ఆరు కథలలో నాకు ఉత్తమమని తోచిన వరుసలో ఆరు కథలు:**

| | |
|---|---|
| మొదటి కథ | |
| రెండవ కథ | |
| మూడవ కథ | |
| నాలుగవ కథ | |
| అయిదవ కథ | |
| ఆరవ కథ | |

పంపినవారి పూర్తిపేరు: ....................................................................

చిరునామా: ....................................................................

....................................................................

....................................................................

**ఆంధ్రసచిత్రవారపత్రిక**

# దీపావళి కథల బాలట్ పోటీ

## మొదటి బహుమతి రు. 250
## రెండవ బహుమతి రు. 200
## మూడవ బహుమతి రు. 150

# "నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు"

**1972 దీపావళికి ఆంధ్రసచిత్ర వారపత్రిక నెలకొల్పిన దీపావళి కథల పోటీ వివరాలు ఇంతకిముందే ప్రచురించాము.**

*17-11-72 సంచికలో ఉత్తమ కథలుగా ఎన్నికైన ఆరు కథల ప్రచురణ పూర్తి అయింది.*

ఈ ఆరు కథలలో వరుసగా ఏవి ఉత్తమమైనవో నిర్ణయించి పాఠకులు ఎన్నుకునేందుకు ఒక బాలట్‌ని నిర్వహిస్తున్నాము.

**బాలట్‌తోపాటు వ్యాసరచన పోటీని ఒకదానిని నిర్వహిస్తున్నాము.**

పోటీకి వచ్చిన వ్యాసాలలో ఉత్తమమైన మూడింటికి వరుసగా రు. 250 మొదటి బహుమతి, రు. 200 రెండవ బహుమతి, రు. 150 మూడవ బహుమతి ఇవ్వబడతాయి.

ఈ పోటీకి సంబంధించిన యితర వివరాలు నిబంధనలు ఈ కింద యిస్తున్నాము.

## ముగింపు తేదీ 25-11-1972

1. ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచిక (10—11—72), గతవారం సంచిక (17—11—72)లలో ఉత్తమ కథలుగా ఎన్నిక అయి ప్రచురింపబడిన ఆరు కథలలో పాఠకులు తమకి ఉత్తమమని తోచిన వరుసలో మొదటి కథ, రెండవకథ, మూడవకథ, నాలుగవ కథ, అయిదవ కథ, ఆరవ కథలని ఎన్నుకుని తమ ఎన్నికకి కారణాలని వివరిస్తూ 'నాకు నచ్చిన దీపావళి పోటీ కథలు' అన్న శీర్షిక క్రింద ఒక వ్యాసం రాసి పంపాలి.

2. పాఠకులు తాము ఉత్తమమని నిర్ణయించిన వరుసలో ఆరు కథల పేర్లని ఈ పేజీలలో యివ్వబడిన బాలట్‌పత్రంలో నింపి వ్యాసంతోపాటు పంపాలి.

3. పోటీకి పంపే వ్యాసం, ఒక అరఠావు (ఎక్సర్‌సైజు పుస్తకం పేజీకి రెండు రెట్లు)ని మించి ఉండరాదు. సిరాతో రాసి ఉండాలి. కాగితానికి ఒక వైపే రాసి పంపాలి.

4. ఒక బాలట్‌పత్రంతోపాటు ఒక వ్యాసం మాత్రమే పంపాలి. బాలట్ పత్రాలు జతపరచని వ్యాసాలు పోటీకి స్వీకరింపబడవు.

5. ప్రతి వ్యాసం వ్రాత ప్రతిమీద, రాసిన వారి పూర్తి పేరు, చిరునామా ఉండాలి.

6. బాలట్ పత్రంలో కూడా బాలట్‌పత్రం, వ్యాసం పంపేవారి పూర్తి పేరు, చిరునామా ఉండాలి.

7. కవరుమీదా, వ్యాసం వ్రాత ప్రతిమీదా 'దీపావళి కథల బాలట్ పోటీ'కి అని స్పష్టంగా రాయాలి.

8. బాలట్‌పత్రం, వ్యాసం 'సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1'కి పంపాలి. వ్యక్తులపేర పంపరాదు.

9. పోటీ ముగింపు తేదీ 25—11—1972.

10. పోటీకి సంబంధించిన తుది నిర్ణయం ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపటానికి వీలులేదు.

11. ఎటువంటి పరిస్థితిలోనూ పోటీకి పంపిన వ్యాసాలు తిప్పి పంపబడవు.

12. బాలట్ పోటీ ఫలితాలు 29—12—1972 తేదీ కల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడతాయి.

13. ఇంతకిముందే తెలియచేసినట్లు బాలట్‌లో మొదటిదిగా ఎన్నికైన కథకి రు. 500, రెండవదిగా ఎన్నికైన కథకి రు. 450, మూడవదిగా ఎన్నికైన కథకి రు. 400, నాలుగవదిగా ఎన్నికైన కథకి రు. 350, అయిదవదిగా ఎన్నికైన కథకి రు. 300, ఆరవదిగా ఎన్నికైన కథకి రు. 250 ప్రత్యేక బహుమతులుగా ఇస్తాము.

**పాఠకులందరూ మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.**

# ప్రశ్నోత్తరం

**—కె. రామలక్ష్మి—**

**ఎ. వి. ఎల్. ఎస్, కొల్లిపర**

ప్రస్తుతం మన కర్తవ్యం ?

రెండుపూట్లా భోజనం!

**జి. ఎస్. ఆర్, కాకినాడ**

మంచి మనుషులు ఈ రోజుల్లో ఎందుకు నెగ్గుకుని రాలేరు ?

చెడ్డవారికి బలం ఎక్కువగా వుండడం చేత.

**జి. వి. ఎస్, గుంటూరు**

ఏమీ రాయడం చేతగానివానికి కూడా విమర్శించకల హక్కు వుందా ?

వుంది. ఎంతటి నిజ్జాడైనా—తెలివితక్కువగా ప్రశ్నించేవాడికి లోకువేకదా!

**కె. ఆర్. ఎమ్, విద్యానగరు**

భార్యకు భర్తే దైవం అంటారు కదా! మరి భర్తకు దైవం ఎవరు ?

పే పేకెట్!

**ఎస్. యు. ఆర్, మిట్టపల్లి**

సినీ పరిశ్రమలో నేనొక నటుడిగా వెలుగొందాలని అభిప్రాయపడుతున్నాను.

నాఅభ్యంతరం ఏంలేదు తమ్ముడూ, సినీ పరిశ్రమకేదైనా వుందేమో— కనుక్కో!

**టి. ఎల్. వి ఆర్, నెల్లూరు**

ఈ లోకంలో పెళ్లియైన స్త్రీలు పెళ్లికానట్టుగానే నటించుచు మంగళ సూత్రములను యింటిలో దాచి నాజూకుగా తిరిగే స్త్రీలను ఏమనాలి ?

మా ఆడవారు ఒక్క మంగళసూత్రాలనే దాస్తున్నారు. భార్యనీ పిల్లల్నైదుగురు సంతానాన్ని యింట్లో దాచి కుర్రాడిపోజులిస్తూ తిరిగే మగవాళ్ళని—చూడలేదా ఎప్పుడూ?! అలాంటివారినేం అనలేని మీరు ఆడదాన్ని మటుకు అనకలరా?

**ఎమ్. కె. ఆర్, విజయనగరం**

నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నా. ఆ అమ్మాయి రోజూ వెళ్తుంటే చూస్తూ వుంటా. ఆ అమ్మాయి కూడా చూస్తుంది. మరి నేను ఆమెతో మాట్లాడడం ఎలా ?

పో రాయి విసరండి. వెనక్కు తిరిగి కళ్ళకోపంగా చూసినా పెదవులు నవ్వేస్తే— ఫరవాలేదు— 'క్షమించు సుశీ' అంటూ మాట్లాడేయండి. ఎడంకాలి జోడు తేసి చెయ్యిపోనిస్తుందనిపిస్తే— మీ కాళ్ళకి బుద్ధి చెప్పండి. ఇదొక పద్ధతి. ఇంకా యిలా చాలా వుంటాయి.

**టి. వి. వి. ఎస్, డొంకరాయి**

తల్లి పత్రికలో జవాబులిచ్చినందుకు మీకు ఎంత ముట్టుచున్నది ?

తల్లిని పోషించవలసిన నివా? తనయా! ఖా ప్రశ్నవేసేది?! సిగ్గుగా లేదా!

**ఎం. వి. ఎస్. నిహెచ్, తెల్లపాడు**

నొప్పించక తానొవ్వనివారు ధన్యులు అన్నారు. మీ సమాధానాలు చాలామందిని నొప్పిస్తున్నాయి. అదేం బావుండలేదు మేడమ్. సరళంగా సమాధానాలివ్వడం చేతకాదా ?

నొప్పించే సమాధానాలు మందు. జాగ్రత్తగా వాడితే రోగం నయం అవుతుంది. మానితే రోగం ముదురుతుంది. సంఘంలో—ఆడదానిలోంచి పుట్టి ఆమె చేతుల్లో పెరిగి, ఆమె పెంపకం వల్ల మనిషై సంఘంలో తలెత్తుకు తిరుగుతూ, ఆమెను చేపట్టి సుఖిస్తూ— ఆమె మీద కనీసం మనిషికి చూపే గౌరవం కూడా లేని వ్యక్తులు—నొప్పించే ప్రశ్నలు వేస్తే—సరళంగా సమాధానాలివ్వాలా?! మీరిస్తారా?

నాగరికత అనే ముసుగులో పిచ్చలవిడిగా తిరుగుతూ మన సంప్రదాయాన్ని పాటించని భారత స్త్రీలపై మీ అభిప్రాయం ఏమిటి ?

ముందు ఆ సంప్రదాయం ఏమిటో చెప్పండి. భర్త చావకొట్టి చెవులు మూస్తే కిమ్మనక వుండడమా? గడపదాటక పడి వుండడమా? ఉద్యోగం చెయ్యి అంటే చేసి, ఆజీతం యిలా యియ్యి అంటే యిచ్చి సగం చచ్చిన మనిషిలా బ్రతకడమా? ఏమిటండీ ఆ సంప్రదాయం? సంప్రదాయం మూర్ఖంగా వుంటే మారడం—నేరమా?!

**ఎమ్. ఎస్. ఆర్, విశాఖపట్నం**

మనకి స్వాతంత్ర్యం ఎందుకు ?

మన కళ్లకి వెల్తురు ఎందుకు? మనం పీల్చడానికి గాలి ఎందుకు? మన హృదయానికి ప్రేమ ఎందుకు? మన ఆత్మకి—అందుకే స్వేచ్ఛ. అది ఉన్నప్పుడు దాని విలువ తెలియక పోవచ్చు. లేని మరుక్షణంలో—దాని విలువ యింతకి వేయింతలై తెలుస్తుంది. ఎప్పుడూ స్వాతంత్ర్యం స్వేచ్ఛ ఎందుకని అడక్కండి.

**జి. వి, హైద్రాబాదు**

బయాగ్రఫీకి జాగ్రఫీకీ తేడా ఏమిటి ?

ప్రాసమీది మోజుతో వేసిన ప్రశ్నలాగుంది! జాగ్రఫీ యీజ్ ఎబవుట్ మేప్స్. బయాగ్రఫీ యీజ్ ఎబవుట్ చాప్స్!

**కె. ఎ. ఎమ్, తిరుపతి**

వార్తాపత్రికలవల్ల ఏం ప్రయోజనం ?

బాగుంది— కాంపోజిషన్ రాయాలి నేను!

'నూరువేల నూర్గు తుపాకుల కంటే నూడు వార్తాపత్రికలకి భయపడతాన్నేను' అన్నాట్ట నెపోలియన్.

**వి. వి. ఎస్. క్యాతూరు**

నేను మా క్లాసులో ఒక అమ్మాయికి ప్రేమలేఖ రాశాను. బదులు జాబు ఇవ్వడం లేదు. యిప్పుడు ఏమిటి చెయ్యమంటారు?

చేసినపనికి క్షమించమని అడిగి—మీ ఉత్తరం మీకిమ్మనండి. అదే పదివేలు.

**కె. కె. ఆర్, విశాఖపట్నం**

మేధావులకీ, తెలివైనవారికి తేడా ఏమిటి కె. రా?

తాను అంత' తెల్సుకున్నందుకు గర్వపడుతుంటుంది తెలివి. తాను 'అంతా' తెలుసుకున్నందుకు నమ్రతతో తలవంచుతుంది మేధస్సు!

**బి. ఆర్, లోణవెల్లి**

అత్తమ్మగారూ, ఆడది అంటే నాకు గాడిదతో సమానం...మీకేమైనా కోపమా?

కోపంలేదు కామేశ్వర్, నీలాంటి అల్లుళ్లంటే నాకూ అంతే!! నీకేమైనా కోపమా?

**ఎ. ఏ. ఆర్, చదుము (చిత్తూరు జిల్లా)**

ఈనాడు పెరిగిపోతున్న సినిమాలలోని సెక్సు గురించి మీ అభిప్రాయం?

పెరుగుట—విరుగుటకొరకే—చూస్తున్నాంగా— అప్పుడే తగ్గుముఖం పడుతోంది.

**కె. ఎస్, కె. వి, ద్రోణాచలం**

చిన్నపిల్లలు అబద్ధం ఆడ్డానికి వెనుకాడరు. కారణం ఏమిటి ?

తప్పించుకుందుకు దగ్గరదారి అది. దాని ఫలితం ఎప్పటికప్పుడే తెలిసి పోతుంది వారికి. అంచేత నిర్భయంగా అబద్ధాలు చెప్పేస్తుంటారు.

**వె. వి. ఆర్, యర్రగుంట్ల**


అనామకుడు, అసమర్థుడు — వీటిలో తేడా వుందా? ఇద్దరూ ఒకటేనా ?

అనామకుడు: ఊరూ పేరు లేనివాడు.

అసమర్థుడు: చేతకానివాడు. తేడా లేదా మరి!



# మనసులోని మర్మము



పాలడుగ వెంకటేశ్వరరావు


రోజూ తెల్లవారకుండానే నిద్ర లేచి, తలు పేనుకోమని భార్యకి చెప్పి, ఓపిక ఉన్నంత వరకూ బయట నడచి వస్తారు శేఖరం శరీరానికి బాగా చెమట్లు పట్టి అలిసిపోయి తిరిగి యిల్లు చేరుతారు. అప్పుడె తూర్పు దిక్కున ఆకాశంలో తెలి రేకలు వ్యాపిస్తూ వుంటాయి దంత ధావనం, స్నానాదికాలు ముగించేసరికి భార్య పూజగదిని శుభ్రం చేసి, శేఖరంగారి పూజకి అన్నీ అమరుస్తుంది. సుమారు ఓ గంట పాటు పూజా కార్యక్రమంలో నిమగ్నులయి వుంటారు శేఖరంగారు పూజ నుంచి లేచే సరికి, ఓ గ్లాసుడు గోరువెచ్చటి పాలు సిద్ధంగా వుంటాయి అవి తాగి తృప్తిగా త్రేన్చి, కాస్సేపు 'గీతా పారాయణం' చేస్తారు

'ఇదంతా మాది. నేను నావాళ్ళు' అనుకుని మురిసిపోవటం, తపించటం, పెంచుకున్న ఆశలు వమ్మయితే కృంగిపోవటం కేవలం భ్రమ. ఈ భ్రమనించి బయటపడటం అంత సులభంగాదు ఎక్కడికక్కడ జారుడు కొండలు ఎదురయి మనిషిని మరల లౌకిక ప్రపంచపు లోయలలో పడవేస్తాయి ఒకసారి క్రిందికి జారితే సాలెగూడులో చిక్కుకోవటం జరుగుతుంది ఆ బంధాల్ని ఛేదించుకుని బయటపడటానికి మరల బృహత్ప్రయత్నం అవసరమవుతుంది— శేఖరంగారి ఆలోచనలు ఇటీవల ఈరకంగా రూపుదాలుస్తున్నాయి, వానప్రస్థపు పొలిమేరలలో అడుగుపెట్టారు.

గీతని ప్రక్కనవుంచి ఆలోచనలో పడిన శేఖరంగారు ఏదో చప్పుడయితే వులికిపడి ప్రక్కకి తిరిగిచూశారు.

తడబడుతున్న బుల్లి అడుగులతో కృష్ణుడు శేఖరంగార్ని సమీపిస్తున్నాడు. ఎర్రగా బూరిబుగ్గలు గిరజాలు తిరిగిన నల్లని నొత్తుజుత్తు. తెల్లని పెద్ద పెద్ద కళ్ళు తొనలుకట్టిన బుజిపోళ్ళు చిట్టి చేతులకి బంగారు మురుగులు. నడుంపైకి ఎగబాకుకుపోయిన జుబ్బా చేతులు ఆడిస్తూ దగ్గరికివచ్చి శేఖరంగారి కాళ్ళుచుట్టేశాడు కృష్ణుడు

ముసలావిడ లోపల ఎక్కడో వున్న చూసుకుంటున్నట్లు వుంది. ఒకసారి అటూ ఇటూ చూసి కృష్ణుణ్ణి అమాంతం చేతు


ఆ చక్కని,
పరిశుభ్రమైన తెల్లదనానికి
ఓ.ఓ.బి
నీలి
ఓ.ఓ.బి నీలి నీటిలో అతి సులభంగా, పూర్తిగా
కరుగుతుంది తెల్లటి దుస్తులకి నమ్మైన మంచులాంటి
తెల్లదనాన్నిస్తుంది మీ చొక్కాలకు, చీరలకు,
దుప్పట్లకు మరియు ఇతర బట్టలకు అధికమైన
తెల్లదనాన్నివ్వడానికి ఇదే అతి పొదుపైన పద్ధతి. నీలపు
మరకలుండవు పసుపు రంగుగా మారదు
ఓ.ఓ.బి నీలి భారతదేశంలోకెల్లా పెద్దదైన, ఆధునికమైన ఫ్యాక్టరీలో
పశ్చిమ జర్మనీవారి సహకారంతో తయారు చేయబడుతున్నది
తయారు చేయువారు:
అల్ట్రామెరైన్ పిగ్మెంట్స్
లిమిటెడ్ అంబత్తూరు, మద్రాసు-53
OOB
BLUE
BEST ULTRAMARINE
MADE IN INDIA BY
ULTRAMARINE & PIGMENTS LTD.
AMBATTUR MADRAS-53

ళ్లోకి తీసుకుని బుగ్గలు ముద్దు పెట్టు కున్నారు శేఖరంగారు వాడు కంగారుపడి బిత్తరపోయి ఒక్కక్షణం ఆయన్ని పరీక్షగా చూసాడు.

'ఏరా! కన్నా! బొమ్మ ఏది? వెతుక్కుం టున్నావా?' అన్నారు శేఖరంగారు నవ్వుతూ ఆయన మనసు ఆనంద పరిప్లావిత మయింది కళ్ళలో మెరుపులు తొంగి చూసేయి. కృష్ణుడు చిన్నగానవ్వి ఆయన మీసాలు పట్టుకుని లాగేడు

'అరె భడవా? కొంటె పన్లు చేస్తున్నావా? ఉండు, విన్నా' అంటూ కృష్ణుడ్ని కావిలించుకుని పరిష్వంగ సుఖం అనుభవించేరు శేఖరంగారు

ఇంట్లోనించి ముసలావిడ పిలుస్తోంది. 'కృష్ణయ్యా! ఎక్కడికి వెళ్ళేవు? ఇల్లా రా తాతగారు చదువుకుంటున్నారు వారికి చికాకు తెప్పించి కోపం తెప్పించకు ఆయన అసలే నిత్యాగ్నిహోత్రులు ఆ ఆగ్రహానికి గురయితే శపిస్తారు' ముసలావిడ ఆ మాటలు అంటూ ఆ గదిలోకి వస్తూ వస్తూనే మెట్టిల చప్పుడయింది

శేఖరం గాభరాపడి కృష్ణుడ్ని కింద దించి, గీత చేతిలోకి తీసుకున్నారు

'ఎదురుగా వున్న భగవత్స్వరూపుణ్ణి వొదని, భగవద్గీతలో ఏం చదువుకుంటున్నా రండీ?' కృష్ణుడ్ని చంకన వేసుకుని శేఖరం గార్ని నిష్ఠురంగా చూసింది, ఆవిడ

'మిమ్మల్నే'

'అబ్బ ఏమిటి' చదువుకుంటుంటే

# మనసులోని మర్మము

భంగం కలిగిస్తావు?!' విసుగ్గా చూశారు శేఖరం

'గోపాలకృష్ణుడు మిమ్మల్ని పిలు స్తున్నాడు'

'అదుగో అందుకేగా, గీతాపారాయణలో పడ్డాను'

'అబ్బ అదిగాదండీ, ఆ కృష్ణుడి సంగతి కాదండీ నేచెప్తొంట మనచంటి కృష్ణుడు, వీడు ఇందాక ఏంచేసేడో చెప్పనా?'

'' .. ... .. '

'మాట్లాడరేం ?'

'చెప్పరాదా? వింటున్నాగాదా' విసుగు నటించారు శేఖరంగారు

'ఈ పదయం మీకోసమని పాల గ్లాసులో పోసి వుంచి పొయిమీద అత్తెసరు పెట్టాను ఇంకా మీ పూజ అవలేదు ఇంతలోనే ఎక్క డ్నించి వచ్చాడోగాని కంటె తండ్రి నా వీపు మీదపడ్డాడు పడి పకపకమని నవ్వాడా మూతి పాలవాసన వేస్తుందేమిటి చెప్మా అని చూద్దునుగదా, మీ పాలగ్లాసు ఖాళీ! విన్నారా ఈ భడవపన్లు' ముచ్చటగా చెప్పుకుపోతూంది ముసలావిడ

శేఖరంగారు మొహం చిట్లించారు

'ఇదుగో నువ్వు లేనిపోనివి వూహించు కుని కొత్త సంకెళ్ళు తగిలించుకుంటు న్నావు గీతలో కృష్ణపరమాత్మ ఏం చెప్పేడో విన్నావా? ఆత్మశరీరాన్ని ఆవ హించుకున్నంతసేపూ మాయలోపడి కొట్టు మిట్టాడుతుంది ఈ మాయని ఛేదించి నప్పుడే మనిషి జ్ఞాని అయేది.'


'అవన్నీ నాకు అర్థం కావు లెండి నాకు పనుంది నేను వెళ్తున్నా' అంటూ ఆవిడ లోపలికి వెళ్ళింది, కృష్ణుడ్ని ముద్దు లాడుతూ పాతజ్ఞాపకాలు గుండెల్లో మననం అయి శేఖరంగారి మనసు చికా కయింది. ఏకాగ్రత కుదరలేదు లేచి నిల బడి, చేతికర్ర తీసుకుని గుమ్మందాటారు.

'ఇదుగో నే అలా వెళ్తున్నా తలు పేసుకో' అని వీధిలోకి వచ్చారు బిడ్డలు బిడ్డలు అని ఆత్రపడటమేగాని, ఈబిడ్డలు తప్పి తలకెత్తేది ఏముంది? లేక లేక కలి గిన సుందరాన్ని ప్రాణంతో సమంగా పెంచు కున్నారు శేఖరం చిన్నతనంనుంచి అల్లారు ముద్దుగా పెంచుకుని, ఆ కొడుకులోనే ఆశలన్నీ నిల్పుకుని బ్రతికారు మంచి చదు వులు చెప్పించి ప్రయోజకుణ్ణి చేసారు. కొడుకు సుందరం బుద్ధిమంతుడు — తన మాట జవదాటడని మురిసిపోయారు మంచి వుద్యోగం సంపాదించుకుని సుందరం సంపా దన పరుడయాడని ఆనందంతో ఉబ్బితబ్బి బ్బయ్యారు ఏ తండ్రయినా అంతకన్న ఏం కోరుకుంటాడు ?!

ఇక తన శేషజీవితం కొడుకు చల్లని నీడలో గడిచిపోవటంకన్నా కావల్సిందేమిటని పొంగిపోయాడు 'పెన్షను డబ్బులు' తమ ఇద్దరికి చాలవని కాదు అసలు తన జీవి తంలో డబ్బుకి ఏలోటూ లేదు అందుకే దానికి తను ఏనాడూ ప్రాధాన్యత ఇవ్వలేదు

సుందరం అనుకన్న విధంగా ఎదిగి వచ్చాడు ఇక వాడికి ఓ మంచి అమ్మాయిని చూసి ముడిపెట్టేసి, చల్లగా సంసారంచేసు కుంటూంటే తృప్తిగా చూసుకుని, మను మలతో, మనుమరాళ్ళతో తనూ ఒక పసి వాడయి ఆడుకోవాలని కోరుకుంది తన ముసలి మనస్సు

అయితే, అన్నీ అనుకున్నట్టు జరిగితే— జీవితం నిడుపైన నున్నని సిమెంటు రోడ్డు మీద సాగిపోయిన బండీ అయితే— ఇక విశేషం ఏముంది? కేవలం, ప్రేమ, ఆప్యా యతలతోనే నిండివున్న బ్రతుకుబండి కుదుదుడుకులు, ఎత్తువల్లాలు ఎదురవక, వాట్ని అధిగమించకపోతే సంపూర్ణత లోపించి పేలవంగానే నడిచినట్లనిపిస్తుం



దేమో!

మనిషి అందుకే కొత్త సమస్యలు కోరి తెచ్చిపెట్టుకుని ఆనందాన్ని కప్పేసిన వ్యథా పూరితమయిన అనుభూతుల్ని చేదు మాత్రల్లా మింగే పరిస్థితి ఏర్పరచు కుంటాడేమో! ఎదురుదెబ్బలు తగిలినప్పుడే మనిషికి జీవితం గురించిన జిజ్ఞాస తల ఎత్తుతుంది, కడుపునిండా తిండి వున్న జీవుడు అజీర్తితో మెలికలు తిరిగే బాధలో కొట్టుమిట్టాడే క్షణాల్లోనే భగవంతుణ్ని తలపుకు తెచ్చుకున్నట్లు

సుందరం మంచివాడే.

అయితే అతనికి మొండితనం జాస్తి. అసలు ఆ గుణం తననుంచే సుందరానికి సంక్రమించిందని భార్య ఆరోపణ తన లోపాలు తనూ తెలుసుకో ప్రయత్నిస్తు న్నాడు గనుక ఆ ఆరోపణ గట్టిగా ఖండించలేడు తను

తరాల అంతరాల గురించి తనకీ తెలుసు ఆలోచనల్లో, ఆలోకనల్లో తరానికీ తరానికీ మధ్యన వైవిధ్యం తప్పదు క్షణ క్షణానికీ మార్పులు సంతరించుకోవటం ఈ కాలగతికి గల వైలక్షణ్యం అయితే ఈ మార్పు తప్పనిసరిగా సంఘర్షణని తెచ్చిపెట్టాల్సిన అవసరం లేదు ఆ విశ్వాసం తను సుందరంమీద నిల్పుకున్నాడు తను అతన్నుంచి సేవాశుశ్రూషలు, భక్తి తత్పర తలు ఆశించలేదు కొడుకుగా సుందరానికి తన గౌరవాన్ని, తన ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టవలసిన బాధ్యత వుందని మాత్రమే నమ్మాడు తను అయితే ఆ నమ్మకాన్ని వమ్ముచేసి, తన ఇష్టంవచ్చిన రీతిలో తన జీవితాన్ని మలుచుకుని సాహసంతో తండ్రినే ఎదిరించగలవాడయాడు సుందరం

అటువంటి పరిస్థితిలోనే బంధనాల్ని తెంచుకునే ఉద్వేగాలకి మనిషి మనస్సులో పునాదులు పడేది చివరిక్షణాల్లో అయినా తన తప్పు గ్రహించి సుందరం దారికి రాక పోతాడా అని ఆశపడి తాపత్రయం చెందింది తన ముసలి మనస్సు అదేం జరగలేదు. అందుకే తను సుందరాన్ని విదిలించి సాపేక్ష సదృశంగా మారిపోయాడు

'ఇక మనం ఒకరికొకరం ఏమీకాము తిరిగి నువ్వు ఈ గడప తొక్క అవసరం లేదు. నీకు నేను ఏమీకాను అను










# మనసులోని మర్మమం

కుంటే, గడపదాటి వెళ్ళు' అని ఖండి తంగా శాసించాడు తను

మునలావిడ నెత్తీనోరూ మొత్తుకుంది. అటు కొడుకుని, ఇటు భర్తని ఎవర్నీ ఒప్పించలేక దిగాలుపడి కళ్లనీళ్లు కళ్లలోనే క్రుక్కుకుని నీర్సపడి పోయింది

'అదికాదు నాన్నగారూ! మీరు సరే నంటే మీ కోడల్ని మన ఇంటికే తీసుకు వస్తాను అందరం కలిసేవుందాము. మీరు ఆవేశపడక శాంతంగా ఆలోచించండి ఈ వయసులో మీరు ఒంటరిగా వుండటం కష్టం' అని నచ్చచెప్పబోయాడు సుందరం

తను ఆవేశంలో వూగి పోయాడు.

'ఎవర్రా నా కోడలు? నామాట కాదని నువ్వు గుళ్లో పెళ్లి చేసుకున్నప్పుడే మేము నీకు లేనట్లు లెక్క అయింది అవును ఇప్పుడు నువ్వు నీ కాళ్లమీద నిలబడ్డావు. ఇప్పుడు నీకు మా అవసరంలేదు. కనకనే మమ్మల్ని అల్లా తీసిపారేసి దిక్కు మొక్కు లేనట్టు పెళ్లి చేసుకున్నావు దొంగిలాగా అసలు నాకు బిడ్డలే లేరను కుంటాను వెళ్లు వెళ్లిపో.' అని తరిమి కొట్టాడు తను

ఆ బాధ లటువంటిది

తను ఎంత వ్యథతో ఆమాట అన్నాడో గ్రహించితే, సుందరం అప్పటికయినా చేసిన తప్పు దిద్దుకుని, మరలా తన చేతుల్లో వాలక పోతాడా? తన పనిని సమర్థించు కుంటూ, సుందరం ఎన్నోవిధాల చెప్ప బోయాడు అసలు వాడు జ్ఞానం వున్న మనిషయితే అట్లా చేతగాని పన్లుచేసి దిక్కు మొక్కులేని ఆ పిల్లని కట్టుకుని తనని నవ్వులపాలుచేసేవాడా అని?

'ఆ అమ్మాయి గుణవంతురాలండీ కుందనపు బొమ్మలా వుంటుంది ఆస్తి పాస్తులు లేవన్నమాటేగాని ఏ లోటూ లేదు అసలు మీరు ఒకసారిచూస్తే మీరే గ్రహి స్తారు' అని తనకి నచ్చచెప్పబోయింది మునలావిడ.

'ఇప్పుడు అంతా అయిపోయాక ఇక ఏను చూసి గ్రహించేదిలేదు ఇదుగో! నువ్వూ వాళ్ళగడప తొక్కటానికి వీలులేదు' అని శాసించాడు తను. కష్టాలతో నిండు వయస్సు దీనంగా చూడటం తప్ప ఏం చెయ్యలేక పోయింది ఆ పిచ్చి ఇల్లాలు, మొదట్నించి తన ధాష్టీకాని కలవాటు పడిందవటం వల్ల ఉన్నవూళ్ళోనే వేరు కాపురం పెట్టి ఉద్యోగం వెలిగిస్తున్నాడు సుందరం. ఎప్పు డయినా కాకతాళీయంగా ఎదురుపడినా తల వంచుకుపోతాడు తన తీక్షణమయిన చూపు లకి అపచారంచేసి దోషిఅయిన సుందరం తట్టుకుని నిలబడలేడు

విరక్తితో అనుబంధాల్ని తెంచుకున్నాడు తను అందుకు తనూ కుమిలిపోక తప్పు లేదు కోరికల్ని పెంచుకున్న మనస్సు నిరాశ చెందినప్పుడు వేదన భరించక తప్పదు. ఒకనాడు చిలవలు పలవలుగా పచ్చగా విస్త రించిన వృక్షం, వయసుతో పండి ఆకులు రాల్చవలసిన తరుణంలో మోడుగా నిలవక తప్పలేదు. ఆ వ్యథ విరక్తిగా మారి గీతా పారాయణమే శరణ్యమయింది తనకి.

బ్రతుకు అంతిమదశలో ప్రవేశించాక చివరి గడియల్ని ఒద్దనుకున్నా వెళ్ళ మార్చక తప్పదు దేనికయినా కాలం కలిసి రావాలి అంతవరకూ నిరీక్షణ తప్పదు. ఆ నిరీక్షణలోనే ఏండ్లూ, పూండ్లూ గడి చినా ఆశ్చర్యం లేదు తను మోడుగా మారి ఏండ్లు గడిచిపోయాయి.


ఒకరోజున ముసలావిడ కృష్ణుణ్ణి చంకలో వేసుకుని తనదగ్గరికి వచ్చింది.

'ఎవరీ బుడుతడు?' అని తను అడుగ నవసరం లేకుండానే తనే చెప్పింది. 'పక్కింటి శాస్త్రులుగారి మనవడు. పిల్ల లతో కూతురు వేగలేకపోతూందని శాస్త్రులు గారి భార్య వీడ్ని తీసుకొచ్చి పెంచుతూంది ఎంతముద్దులు మూటగడుతున్నాడో చూసారా?' అంది

తను వాడ్ని తీక్షణంగా చూసాడు

ఆ క్రూరవేధవ తనని వెక్కిరించినట్లు నవ్వాడు అప్రయత్నంగానే తన గుండెల్లో మమత పొంగింది ఈ వయసులో ఎవరిలో అనుబంధాల్ని పెంచుకోవటం తనకి ఇష్టం లేదు అయితే ఆవిడ ముచ్చట ఆవిడది. అంతా సరిగా వుండివుంటే స్వంత మన వణ్నే చంకనేసుకుని తిరగాల్సిన రోజులు పోన్లే అమాత్రం ఆనందం ఆవిడకి కూడ దని శాసించి తనెందుకు మూర్ఖుడవాలి? పసివాడు భగవంతుడితో సమానం

# ఆమె పువ్వులలో మల్లెపూవు!






మల్లెపువ్వు పూలరాణి ఈ అందాల వనిత
పుష్పోద్యానవనంలో వికసించి మల్లియలాగా
అందాల రాణిగా తయారైంది ఆమె తన లావణ్యం
మొగ్గవలె వికసించటం చూసి మురిసి పోతోంది
ఈ అందాన్ని శాశ్వతంగా నిలుపుకొనుటకు, ఆమె
ప్రతిరోజు జై సౌందర్య సబ్బును వాడుతుంది
జై సబ్బు మల్లెల సువాసనతో చర్మాన్ని మృదువుగా
మెరుపుతో ఉంచుతుంది అది అందరికీ ఆనందం
కల్గిస్తుంది మల్లెవాసన ప్రతివారినీ ఆకర్షిస్తుంది

**జై**

సౌందర్య సబ్బు
మల్లెపూల వాసనతో

టాటా ఉత్పత్తి

OBM 7002 TL

—అనుకుని తను ఏమీ అనలేదు

కృష్ణుడు అస్తమానం తమ ఇంట్లోనే వుంటాడు కూతురు బాధ చూడలేక వాడ్ని తీసుకొచ్చిందిగాని శాస్త్రులుగారి భార్యకి వాడ్ని పెంచే ఓపికా వాడి అల్లరి భరించే శక్తీ వున్నట్టులేదు. ఇంకా గడితేర వలసిన స్వయం సంతానమే ఆవిడకి బోలెడు వుంది. ఏనాటి అనుబంధమోగాని కృష్ణుడు తన ఇంటి మరోమనిషి అయిపోయాడు కృష్ణుడు వచ్చాక ముసలావిడ మొహంలో కళ వచ్చింది వాడివలన రోజంతా ఆవిడకి వ్యాపకం ఏర్పడింది వాడూ బొంగరంలా ఇల్లంతా కలియదిరుగుతూ అందకుండా ఆవిడ్ని వేపుకుతినేవాడు తనూ, ఎంతగా మూతి ముడుచుకుని కూర్చున్నా, తనదగ్గరకే వచ్చి అల్లరిచేసేవాడు తను పైపైన విసుక్కున్నా ఏం లెక్కచేసేవాడు గాదువాడు

తను ఎంత కాదనుకున్నా, కృష్ణుడిమీద ఆప్యాయత పెంచుకోలేకుండా వుండలేకపోయాడు— ఎంత తర్కించీ అందుకుగల కారణాన్ని విశ్లేషించలేకపోయాడు చిత్రం! తను తిరిగి మాయలోనే పడుతున్నాడా!?

కాదు. ఎంతమాత్రం కాదు అసలు తనకీ వాడికీ ఏం సంబంధం లేదు పసివాడు, అని కృష్ణుడిమీద వాత్సల్యం మాత్రం చూపిస్తాడు తను అదీ ఎవరికీ తెలియకుండా! ఆ మాత్రం చేత తన ధ్యేయం ఏమాత్రం భంగపడలేదు

ఆలోచనల్లోపడి సెంటరుదాకా వచ్చేసరికి అలిసిపోయారు శేఖరం

జనం కోలాహలంగా వస్తూ పోతూ వున్నారు సైకిళ్ళు, రిక్షాలు పోతూ వున్నయ్

ఆలోచనల్నుంచి బయటపడిన శేఖరం గారు 'ఏమండోయ్, శేఖరంగారు! ఈవేళప్పుడు ఏమిటిలా దయచేసారు' అన్న శాస్త్రులుగారి పలకరింపుతో వర్తమానంలోకి వచ్చారు

'ఏమంటున్నాడు, మా మనవడు? వాడు అసలు మాదగ్గరకే రాడండీ? మీ ఇంట్లోనే బాగా మాలిమి అయినట్లున్నాడు' అంటూ శాస్త్రులుగారు శేఖరాన్ని అనుసరించారు

చిర్నవ్వు నవ్వుతూ ఆయన మాటలకి వూకొడుతూ తిరుగుమొహం పట్టారు

# మనసులోని మర్మమేమి

శేఖరం శాస్త్రులు తన సంసారం విషయాలు, పిల్లల చదువులు, ఈతిబాధలు ఏకరువుపెడుతున్నారు

'అంతే నాయనా! శాస్త్రీ ఈ జీవుడు ప్రపంచంలోపడి కోరి లంపటాల్ని తగిలించుకున్నాక మాయామోహంలో, వలలో చిక్కిన పక్షిలా, తన్నుకులాడక తప్పదు' అని లోలోనే అనుకుని నవ్వుకున్నారు శేఖరం

ఉన్నట్టుండి శాస్త్రి విషయంమార్చారు

'నేను ఒకమాట చెపుతాను. తమరు కోపగించుకోనంటే' అన్నారు.

'చెప్పు శాస్త్రీ కోపగించుకోన్లే.'

'మీ అబ్బాయి సుందరం ఈమధ్య చాల చిక్కిపోయాడు మనిషిలో వుత్సాహమే లేదు ఏమిటయ్యా అంటే మాట్లాడడు చివరికి నేను బలవంతంచేసి మొన్న నిలదీసాను అతను మీ గురించి బెంగపెట్టుకున్నాడు పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నట్లనుపించేడు మిమ్మల్ని, తల్లినీ చూసి మాట్లాడాలని అతను తపించిపోతున్నట్లు నా కన్పించింది.'

'శాస్త్రీ ఇదంతా మాయయ్యా మహానుభావా! తండ్రి కొడుకు, తల్లిబిడ్డ అంతా భ్రమ ఈ భ్రమలన్నీ త్రెంచేసుకున్న నాలో మరలా నువ్వు భ్రమ కలిగిస్తున్నావు అయితే నా నిర్ణయం మారదు అంతే!' ఖండితంగా అన్నారు శేఖరం.

'అవుననుకోండి ఎంతయినా కన్నబిడ్డ గదా! పేగు సంబంధం తెంచుకుంటే పోయేదా? ఆలోచించండి పాపం మీకోడలు ఆమధ్యన జబ్బుపడిందట అన్నిటికీ సుందరం ఒక్కడూ అయి అల్లాడిపోయేడు అతనికి మీ అండవుంటే అల్లా గతిలేనట్లు అతను అవస్థపడాల్సిన అవసరం ఏమిటి?'

'అవును ఎవరి కర్మకు ఎవరుకర్తలు? అనుభవించనీ' శాస్త్రికి కనపడకుండా వుబికిన కన్నీరు తుడుచుకున్నారు శేఖరం, గుండెల్లో పొంగిన మమతని ఆగ్రహం అణగద్రొక్కి

'పట్టుదలలు కొన్ని సమయాల్లో సడలించాలి ఏదో మీకు భయపడి సుందరం అల్లా చేసాడుగాని మీ కోడలు వుత్తమురాలు. నాకు తెల్సు మచ్చలేని వంశం వాళ్ళది'

'ఈ వంశాలు ఎవర్ని వుద్ధరించను శాస్త్రీ?'

'శేఖరంగారూ! అట్లా అనొద్దు ఆలోచించండి ఎరువూ ఇంటి వాళ్ళు కొడుకునీ కోడల్ని తీసుకొచ్చి మీ కాళ్ళమీద పడేస్తాను క్షమించగల గొప్పగుణం మీలోవుందని నాకు తెల్సు. అభిమానం దెబ్బతిని మీరు అలా అయ్యారు అది వాళ్ళూ గుర్తించారు అంతకంటె మీకుమాత్రం కావలసిందేముంది? కన్నకొడుకు మీద కత్తి కట్టకండి మరి!'

'ఇప్పుడు నాకు ఏ అభిమానాలూ, దురభిమానాలు లేవు శాస్త్రీ నేను అన్నిట్నీ తెంచుకుని ఏండ్లు గడచిపోయ్యాయి.' అని సంభాషణ త్రుంచేసారు శేఖరం

ఇళ్ళు దగ్గరపడ్డాయి శాస్త్రి సెలవు తీసుకుని తన ఇంట్లోకి వెళ్ళిపోయాడు. చీకిరి బాకిరిగా వున్న సంసారంమీద శాస్త్రికి ఇంకా ఎంతో భ్రమ

ఇంట్లోకి వచ్చి మంచినీళ్ళు తాగి వుస్సు రంటూ పడక్కుర్చీలో నడుం వాల్చేరు శేఖరం

ఇంట్లో సందడి లేదు కడుపులో కామేశ్వరావు అల్లరి చేస్తున్నాడు అపరాహ్నమయింది

కృష్ణుడు ఏమయ్యాడు? నిద్ర పోతున్నాడా?

ఆవిడ ఏమయింది?

పమిటచెంగు తుడ్చుకుంటూ ముసలావిడ వచ్చింది ఆవిడ కనులు వుబ్బివున్నాయి— ఏడ్చినట్లు ఎర్రగా వున్నాయి

'ఏమిటి? అలా వున్నావు?' అడిగారు శేఖరం 'మీరు అలా బయటికి వెళ్ళాక ఉన్నట్టుండి నా కృష్ణుడికి జ్వరం వచ్చింది. మూసిన కన్ను తెరవకుండా పడివున్నాడు, తండ్రీ' అంది

'కృష్ణుడికి జ్వరమా? ఏడీ? కృష్ణుడు ఎక్కడ?' తత్తరపడి చలించి పోయారు శేఖరం

'వెంటనే వచ్చి, శాస్త్రిగారి భార్య తీసుకు వెళ్ళింది కృష్ణుడ్ని వాళ్ళ అమ్మా వాళ్ళది'

'మళ్లీ అక్కడికి ఎందుకు? డాక్టర్ని తీసుకొచ్చి చూపించా వాడ్నిగా'


'మనకెందుకు లెండి అనంగలి చెప్తే మీరు కోపగించుకుంటారని.'

'నేనంత కఠినుడ్ననుకున్నావా? అంతేనా

# రామనాథన్ క్రిష్ణన్ కి ప్రియమైన కాఫీ:




"ఉత్తేజ కల్పనకు
దక్షిణాది కాఫీ
గింజలతో
తయారయిన
కాఫీకి దీటులేదు.
నా కాఫీ మెచ్చేరు...
నెస్‌కాఫే."



అసలైన తెలుపు కాఫీకి అలవాటైనవారికి
తెలిసినట్లు. ఇతర ఇన్‌స్టంట్
కాఫీలన్నిటికన్న నెస్‌కాఫే
అత్యుత్తమమైనది దాని ప్రత్యేకం తనవంటి కాఫీ
కావాలనుకునేవారి కోసం తయారు చేశారది
అత్యుత్తమమయిన 100%
పరిశుద్ధమయిన దక్షిణాది
కాఫీ గింజలతో




## నెస్‌కాఫే

నెస్‌కాఫే మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది

ACIL 90(2) 233 TEL

# మనసులోని మర్మము

తెన్నర్థం చేసుకున్నది ?

ఆవిడ మౌనంగా వుండిపోయింది. కాసే పయ్యాక లోపలికి వెళ్లి తిరిగి వచ్చి,

'మీకు భోజనం వడ్డించాను. లేవండి.' అంది కళ్లు తుడ్చుకుంటూ.

కాళ్లు కడుక్కుని పీటమీద కూర్చుని చిత్రంగా చూసారు శేఖరం.

'అదేమిటి ? నువ్వు పెట్టుకోలేదేమిటి?'

'నాకు వద్దులెండి. ఆకలిగా లేదు. మనస్సు సరిగాలేదు.'

ఆవిడ దగ్గర కూర్చుని వడ్డించింది. శేఖరం మనస్ఫూర్తిగా అన్నం తినలేక పోయారు. కాసేపు చేతులు అటూ ఇటూ పళ్లెంలో కెలికి లేచి పోయారు, పళ్లెంలో నీళ్లుబోసి.

'అదేమిటి ? అల్లా లేచిపోయారు ? సరిగా తిననేలేదు !'

'ఏంలేదు నాకూ ఆకలిగా లేదు.' అన్నారు శేఖరం.

రోజంతా శేఖరం మనస్సు చికాకుగా వుండింది. కాలుచేతులు పడిపోయినట్లు అన్పించింది. కాలుగాలిన పిల్లిలా తిరిగారు. రోజూ మధ్యాహ్నంపూట తీసే కునుకు కళ్లమీదికి రానే లేదు. మనసును ఉగ్గబట్టుకుని ఆ విషయాన్ని విస్మరించాలని ప్రయత్నించారు, శేఖరం. కాని, సాయంత్రానికల్లా విగ్రహం పట్టు సడలింది. భార్యని పిలిచి ప్రయత్నమీంద అన్నారు. 'ఇదుగో, శాస్త్రిగారింటికి వెళ్లివద్దాంరా.'

'ఎందుకు ?'

శేఖరం తత్తరపాటు నణచుకుని సిగ్గుపడ్డారు. కాసేపు వూరుకుని అతిప్రయత్నం మీద అన్నారు. 'కృష్ణుణ్ని చూసి వద్దాం.'

'మరి !?'

'శాస్త్రిగారి బంధు వొకాయన డాక్టరు వున్నారట. కృష్ణుడు వాళ్లింటి దగ్గర వున్నాడు.'

'అయితే అక్కడికే వెళ్దాం.'

'వద్దులెండి. నే రాలేను. నడిచే ఓపిక లేదు.'

'పోనీ, రిక్షామీద వెళ్దాము, పిల్చుకు రానా ?'

'ఆ రిక్షాలు ఎక్కి నా నడుం పట్టుందండి.'

శేఖరం విసుక్కున్నారు. బతిమాలుతున్నట్లు చూసారు.

'ప్రతిదానికి కాదంటావు. మరేం చేద్దామని ? నీకు హృదయం లేదూ? వాడ్ని ఇన్నాళ్లూ పెంచిన చేతులేనా నీవి ? పసివాడని జాలి అయినా లేదా ?'

'తీవుసు. అసలు మనకి వాడు ఏమవుతాడని ? కొడుకు బిడ్డా ఏమన్నానా ? వాడేమయిపోతే మనకెందుకు ? మనం ఎందుకు తాపత్రయం పడాలి అనవసరంగా, 'పరాయమ్మ కన్నబిడ్డ.' నిదానంగా మాటలు వదలింది. 'అట్లా అనొద్దు.' 'అట్లా అనొద్దు.' అని గొణిగారు శేఖరం.

ఆ రాత్రంతా శేఖరానికి కంటిమీదికి కునుకు రాలేదు. సాయంత్రమూ ఇద్దరికీ అభోజనమే అయింది.

మధ్య మధ్య ముసలావిడని నిద్రలేపి 'ఇదుగో. ఈపాటికి కృష్ణుడికి నయమయి వుంటుందంటావా?' అని అడిగారు శేఖరం. కనులుమూసినా తెరిచినా కృష్ణుడే!

'అబ్బ ! వూరుకోండి' అని ఆవిడ విసుక్కుంది.

'ఇదుగో. నువ్వు మనిషివేనా? నిద ఎట్లాపడుతూంది? నీకింకా సుందరంమీద భ్రమ పోలేదు...ఆ కసితో నీ గుండె పాషాణమయింది.'

'తనబిడ్డమీద ఏ తల్లికిమాత్రం భ్రమ వుండదు?'

'అది నీకర్మ, అయితే ఆ విషయంలో ఇంకా నీకు నామీద కోపం వుండింది.'

'ఊహూఁ.'

'నామీద కోపాన్ని నువ్వు ఇట్లా కృష్ణుడిమీద చూపిస్తున్నావు. ఇది నీకు తగదు పాపం చేస్తున్నావు సుమా!'


'పాపంలేదు గిపంలేదు నేనూ బంధాన్ని తెంచుకున్నాను నాబిడ్డే నాకు గొనవ్వాలి పరాయిఅమ్మ కన్న కొడుకుమీద నాకేమి భ్రమ ? ఇదుగో మీరు ఇంతచేసే మరలా మాయలో పడ్తున్నారు. పడుకోండి. రేపొద్దున్నే గీత చదువుకుందురుగాని.'

శేఖరం నిరుత్తరులయేరు.

'నామాట నాకే వప్పచెప్తున్నావన్నమాట. ఏమయినా సరే ఈ మాయనే, నేను మరల మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానే. వింటున్నావా?' తీవ్రంగా అన్నారు శేఖరం.

ముసలావిడ సమాధానం చెప్పలేదు.

మర్నాడు శేఖరంగారు విలవిలలాడేరు. కాలుచేతులు ఆడలేదు గీతమీద మనసు నిలవలేదు. లైబ్రరీకి వెళ్లారు పుస్తకాలు ఆకర్షించలేదు. ఊళ్లో తిరిగారు కాళ్లనొప్పులు పుట్టేయిగాని మనసుకి స్వాస్థ్యం చేకూరలేదు. కృష్ణుడికి [illegible] వున్నాడు



గదా ! గుండెలు ఆందోళనతో తత్తర పడినయ్. ఇంటికి వెళ్ళటాన్కి మనస్సు ఒప్పలేదు.

మరేం చెయ్యటానికీ పాలుపోలేదు.

బజార్లో సుందరం ఎదురయి పలకరించ బోయేడు.

'నాన్నగారూ ?'

శేఖరంగారు చిరుబురులాడేరు. సుందరానికి సిగ్గు ఎగ్గు వుందా? చిరుబురులాడినా వదిలిపెట్టడేమిటి ?' 'ఎవరోయి నాన్నగారు?' అని విదల్చుకుని వచ్చేరు, శేఖరం. తిరుగు ప్రయాణంలో అప్రయత్నంగానే ఆయన కాళ్ళు శాస్త్రి గుమ్మం తొక్కాయి.

శాస్త్రి చిదానందుడివలె వున్నాడు !

కృష్ణుడికి జ్వరంవచ్చి, అంత జరిగినా ఆ మనిషిలో ఏమీ ఆందోళనే లేదే? చిరునవ్వులు చిందిస్తూ ఆహ్వానించి కూర్చోపెడ్తాడేమిటి? కాఫీలంటూ మర్యాదలు చేస్తాడేమిటి? అవన్నీ ఎవరికి కావాలి? ఎంతసేపూ లోకాభిరామాయణం తప్ప కృష్ణుడి విషయం ప్రస్తావించడేం? చివరికి ఆ లేక తనే అడిగారు శేఖరం.

'మన కృష్ణుడికి ఎల్లావుంది ?'

శాస్త్రి పెదిమ విరిచి నవ్వేరు. ఆ నవ్వు ఒంటిమీద కారప్పొడి జల్లినట్లు అన్పించింది.

'పిల్లలదేముంది లెండి ! ఇవాళ మంచాన పడతారు. రేపటికి లేచి కూర్చుని ఆటల్లో పడ్తారు'.

'మరేం భయం లేదుగదా! ఎప్పుడు తీసుకుని వస్తారు ?'

'ఏవోఁ ? నేను వెళ్ళనేలేదు మరలా.'

'అదేమిటి శాస్త్రీ? ఒకసారి డాక్టరింటికి వెళ్ళి చూసివద్దాం, రారాదూ ?'

'క్షమించండి శేఖరంగారూ! ఇప్పుడు నాకు అవసరమయిన పని వచ్చిపడింది. నేను రావటానికి వీలులేదు. కావాలంటే ఇంటిగుర్తులు చెప్తాను. చూసిరండి' అని ఆనమాలు చెప్పాడు, శాస్త్రి. గుడివీధిలో రావిచెట్టు ఇల్లుట వాడిది.

'సర్లే. సర్లే. అసలు మీరు ఏం మనుషులు అని? కృష్ణుడి గురించి ఆదుర్దాయే లేదే!'

'అవునండి స్వామీ. ఏదయినా తనదాకా రావాలి.' శాస్త్రి ముసిముసిగా నవ్వాడు.

పొంగివచ్చే ఆవేశాన్ని అణచుకుంటూ ఇంటికొచ్చారు శేఖరం.

ఇల్లు బోసిగా అన్పించింది. కృష్ణుడు లేని ఇల్లు ఇల్లుగా అన్పించలేదు. మరల కృష్ణుడు రావాలి. ఇల్లు కళకళలాడాలి. వాడు తన చేతికర్ర తీసి దాచి తనని ఏడ్పించాలి. వాడు తనతో దెబ్బలాడి పారిపోయి ముసలామె చంక నెక్కాలి. ఈ ముసల్దానికి ఆ బెంగేలేదు. ఏం మనుషులు ? పెంచిన ప్రేమలు ఏమయినట్లు?

ముసలావిడ వచ్చి అన్నం వడ్డిస్తానంది. అవసరంలేదని భీష్మించారు.

'నిన్ననల్లా అసలు సరిగా అన్నం ముట్టనేలేదు. ఈ వయసులో అలిగి అన్నం మానేస్తే నీరసం వస్తుంది. కోపతాపాల్లో శరీరాన్ని శిక్షించుతుంటే ఏం వుపయోగం?' అని గొణిగింది ముసలావిడ.

శేఖరంగారు మాట్లాడలేదు. మౌనమే శరణ్యంగా అయింది, ఆయనకి. కళ్ళు మూసుకుని, మంచంమీద పడుకుని సాయంత్రం దాకా ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చారు శేఖరం. ఏది ఏమయినా సరే ఆ డాక్టరింటికి వెళ్ళి కృష్ణుని చూడాలి. పిల్లలమీద పంతాలు పెట్టుకోవటం ఏమి పని? కృష్ణుడికి మంచి వైద్యం చేయించి, వాడ్ని తిరిగి తీసుకొచ్చేదాకా తనకి మనస్సు శాంతి లేదు.

శేఖరంగారు ఆ నిర్ణయానికి వచ్చేసరికి ప్రొద్దు బాగా దిగిపోయింది. లేచి మొహం కడుక్కుని లాల్చీవేసుకున్నారు. చేతి కర్ర తీసుకుని, 'ఇదుగో, నేను బయటికి వెళ్తున్నా' అన్నారు.

'ఎక్కడికి ప్రయాణం? మీరు అసలే నీర్సంగావున్నారు!' అంది ముసలావిడ.

'మరేం ఫర్వాలేదులే. ఉపవాసం ఒంటికి మంచిదేగా. ఆ డాక్టరు ఇంటికి వెళ్ళి కృష్ణుడ్ని చూసివస్తాను' అని బయటపడ్డారు శేఖరం. 'కృష్ణుడిదగ్గరకేనా ప్రయాణం?' అని పలకరించి వీధరుగమీద నుంచునివున్న శాస్త్రి ఆయన్ని చూసి నవ్వారు. కోపంతో ఇటువయిపుకి మొహం తిప్పుకుని గబగబా నడిచారు శేఖరం.

అనుబంధాలు ఏర్పాడాలేగాని అవి కనపడని బంధాలుగా మారుతాయి. ఏమీ వద్దని భీష్మించిన మనస్సే మరల చిగురించి అయోమయమయిన స్థితికి లోనవుతుంది. విచిత్రమయిన ఈ పరిణామానికి సమాధానం దొరకదు.

అస్తవ్యస్తమయిన మనస్సుతో గమ్యం లేకుండా తిరిగి తిరిగి చివరకి గుడివీధికి వచ్చారు శేఖరం. రావిచెట్టువున్న ఆ ఇల్లు దూరాన కనపడటంతోనే ఉత్సాహం పుంజుకుని అటుగా అడుగులువేసారు. ఏమయితే అయిందని తెగింపుతో.

చీకటి వెలుగులు, సమ్మిశ్రితమయి, ఆ సాయం సంధ్య ఆఖరి గడియల్లో, ఆధిక్యత కోసం పెనగులాడుతున్నాయి. చివరికి పైచేయి చీకటిదే. రావిచెట్టు ఇంటిగేటు దగ్గర రెండు నిముషాలు ఆగి తటపటాయించారు శేఖరం.

అప్పుడే ఇంటి గుమ్మంలోకి వచ్చిన ఒకస్త్రీ అడిగింది.

'ఎవరు వారు?'

'నాపేరు శేఖరం, అమ్మా. డాక్టరుగారిల్లిదేనా?' అని అడిగారు వెంటనే అప్రతిభులయ్యారు !

'నాన్నగారూ!' శేఖరం వెనుకనుంచి, సుందరం గొంతు విన్పించింది. 'రండి నాన్నగారూ ! కృష్ణుడు లోపల వున్నాడు. బాగానే ఆడుకుంటున్నాడుగాని మీగురించే గొడవచేస్తున్నాడు. రండి లోపలికి.' ఆ హఠాత్పరిణామానికి మూగపోయిన మనసుతో మరమనిషిలా సుందరం వెంట నడిచారు శేఖరం

మొద్దుబారిన మనస్సు మరి దేన్ని గురించీ ఆలోచించే స్థితిలోలేదు.

సుందరం కుర్చీ తెచ్చి వాల్చాడు.

'కూర్చోండి నాన్నా' అసంకల్పితంగానే కూర్చుని వర్తమానాన్నీ, దాని వెనుకనున్న గతాన్నీగూర్చి ఆలోచించటానికి ప్రయత్నించారు శేఖరం. ఇల్లు సామాన్యంగావుంది. గోడలుమీద పటాలు. జానకిరాముని ఎడబాటు భరించలేక ఆవిటెల్లిపోతున్న దశరథ చక్రవర్తి. ఆ ప్రక్కన గోకులకృష్ణుని విరహంలో తపించిపోతున్న రాధ.

విచిత్రమయిన పరిస్థితిలో తను తిరిగి అప్రయత్నంగానే గతాన్ని ఎదుర్కొంటున్నాడా ? కర్తవ్యం ఏమిటి? భగవత్స్వరూపుడుగా తను భావించిన కృష్ణుడు తన మనవడేనా ?

'రా. లలితా! నాన్నగారికి నాతో కలిసి నమస్కారం చెయ్యి' సుందరం.

## మనసులోని మర్మము

తన పాదాల్ని అంటిన దంపతుల్ని మన స్ఫూర్తిగా ఆశీర్వదించ కుండా వుండలేక పోయారు శేఖరం. కోడలు లోపలికి వెళ్ళేక 'కృష్ణ డేడి?' పొడిగా అడిగారు శేఖరం.

'అమ్మా కృష్ణుడ్ని తీసుకురా' అన్నాడు సుందరం. కృష్ణుడ్ని చంకనేసుకుని లోప ల్నుంచి, నవ్వుకుంటూ వచ్చింది ముసలామె. తాతని చూచి చేతులుచాచి మీదకిదూకాడు, కృష్ణుడు. 'తాతా' అంటూ ముద్దు మాటలతో శేఖరంగారి మీసాలతో ఆటలు మొదలు పెట్టేడు.

కోడలు తెచ్చి ఇచ్చిన నిమ్మరసం తీసు కుని కొడుకు అందించాడు.

అది పుచ్చుకుని గటగట తాగి గంభీ రంగా వుండిపోయేరు శేఖరం. అదొక విప రీతమయిన అవస్థ. ఆయన గాంభీర్యాన్ని భంగించటానికి ఎవరికీ ధైర్యంలేకపోయింది.

'ఏమ్రా. మహాభారత యుద్ధంలో మొదటిఘట్టం ముగిసిందా? కురుభీష్మల వారు అంపశయ్య ఎక్కారా? ఏంచేస్తాడులే పాపం! మనవల మీది ఆయన తీపి అంత సులభంగా ఒదుల్చుకునేదా?' అంటూవచ్చి శాస్త్రి కూర్చున్నాడు, నాటకంలో సూత్ర ధారిలాగా. ఆ సమయంలో, శేఖరంగారికీ భీష్మలవారే తలపుకి వచ్చారు చిత్రంగా!

మనసులోని ఈమాయ వెనకగల మర్మం ఏమిటా అన్న జిజ్ఞాస శేఖరంగార్ని ఇంకా ఒదిలిపెట్టలేదు. చెదిరిన ఆలోచనలకి పట్టుచిక్కలేదు.

మరుక్షణం అన్నీ విస్మరించి కృష్ణుడితో ఆటల్లో పడిపోయేరు పసివాడివలే శేఖరం. శాస్త్రి సుందరం ఏదోమాట్లాడు కుంటున్నారు.

లోపల్నుంచి, అత్తాకోడళ్ళు చేస్తున్న పోపు వాసనలు ఇవతలకి దూసుకువచ్చేయి. ఆకలితో గుడగుడమన్న శేఖరం ప్రేగులు, మనస్సులోగల పట్టుదలను కరిగించి సడలిం చేయి. ఎదురు తిరిగిన మనస్సు, బంధింప బడి పూర్తిగా లొంగిపోవటం, తిరిగి లోయల్లో పట్టం జరిగింది. గుళ్ళో గంటలు మ్రోగుతూన్నాయ్.

'మరి నేను వస్తాను, శేఖరంగారు. రేపు దర్శనం చేసుకుంటాను' అని నవ్వుతూ లేచి నిలబడిన శాస్త్రికి మౌనంగానే తల వూపి సెలవు ఇచ్చారు, శేఖరంగారు.





TP KS

## పదిరోజులకి అయిదు రీళ్ళు

ఉషశ్రీవారి 'ప్రేమ పక్షులు' మొదటి షెడ్యూలు అక్టోబరు 24కి పూర్తయింది. పదివాళ్ళు జరిగిన యీ షెడ్యూలులో అయిదు రీళ్ళసినిమా వచ్చినట్టు, దర్శకుడు చిన్నపరెడ్డి చెప్పారు. చిత్రంలో పనిచేసే నటీ నటులందరూ (హీరో తప్ప) పాల్గొన్నారు.

హీరో పాత్రధారి ప్రకాశ్‌కి కాలేజీ వున్నందువల్ల, ప్రథమ షెడ్యూలులో ఆయనలేని వర్కును చేసినారట.

నవంబరు 7 నుండి 14 వరకు కొత్త హీరో ప్రకాష్, నాయికలు విజయలలిత, చంద్రకళలను వుడికిస్తూ, ఉత్సాహపరిచే ప్రేమ గీతాలను మద్రాస్ మెరీనా బీచ్ సమీపాన చిత్రీకరించదలచినట్టు నిర్మాత చిన్నపరెడ్డి చెప్పారు.

'ప్రేమ పక్షులు' కథ ఆద్యంతం నవ్వుల వర్షాన్ని కురిపించే కథాంశంగానియున్నదని, ఉషశ్రీ అధినేత వ్యక్తపరిచారు.

మొదటి సెట్టు కోర్టులో ముద్దాయిలను విచారణ జరిపే దృశ్యాలకూ, జడ్జి యిచ్చే తీర్పుకు సంబంధించినది అని నిర్మాత చెప్పారు

'ప్రేమ పక్షులు' కథను రెడీ చేసి రెండు సంవత్సరాలు అయిందని, ఎప్పటికప్పుడు వాయిదా వెయ్యడం జరిగిందని చెప్పారు. ఈ చిత్రానికి మోదుకూరి మాటలను, అశ్వత్థామ సంగీతాన్ని, సుకదేవ్ ఛాయను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో కృష్ణంరాజు, కృష్ణకుమారి, రేలంగి, డాక్టరు శివరామకృష్ణయ్య, జయకుమారి, నల్ల రామమూర్తి ముఖ్య పాత్రధారులు అనిల్ ప్రభాస్ విడుదల.

# సినిమా

## జీవనతరంగాలు

## పది రీళ్ళు వచ్చింది

'ప్రేమనగర్'కి యేమాత్రం తీసిపోదు 'జీవన తరంగాలు' అన్నారు, సురేష్ అధిపతి రామానాయుడు నిజమే అనిపించింది, సినిమా చూసిన నాకు.

ప్రముఖ రచయిత్రి సులోచనారాణి వ్రాసిన 'జీవన తరంగాలు' కథ పాఠక లోకాన్ని ఎంత పరవశుల్ని చేసిందో, చిత్రం కూడా అంతకంత ఉత్తేజపరుస్తుంది. దర్శకుడు తాతినేని రామారావు చిత్రీకరణ శక్తిని మెచ్చాలో, శోభన్‌బాబు, విజయ్ పాత్ర పోషణను మెచ్చాలో, వాణిశ్రీ రోజా భూమిక నిర్వహణను మెచ్చాలో, లేక కథా విధానాన్ని మెచ్చాలో, నిర్మాత నాయుడుగారి టేస్టును మెచ్చాలో తేల్చలేకపోయేవిధంగా యీ చలనచిత్రం రూపొందుతూ వుంది అని ఘంటాపథంగా చెప్పగలను ఇక కెమెరా విషయానికొస్తే, శోభన్ బాబును యింత అందంగా ముందెన్నడూ చూడని విధంగా ఎస్ వెంకటరత్నం ప్రతిభ గోచరిస్తుంది

'జీవన తరంగాలు' చిత్రానికి పినిసెట్టి మాటలను, మార్తాండ్ ఎడిటింగును, కృష్ణారావు కళను నిర్వహిస్తున్నారు. పాత్రధారుల విషయం అంటారా లక్ష్మి, సూర్యకాంతం, గుమ్మడి, కృష్ణంరాజు, చంద్రమోహన్, పద్మనాభం, లీలారాణి గార్ని మీకు తెలియనిదేముంది పది రీళ్ళు వచ్చిందిప్పటికి—మీ ముందు ఉంటుంది రిపబ్లిక్ డే నాటికి. నవయుగ విడుదల.



'జీవనతరంగాలు'లో గుమ్మడి, లక్ష్మి శోభన్‌బాబు

## కృషికి అసాధ్య మేముంది?

కృషి సలిపితే అసాధ్యమైన దేముంది అని చంద్రకళ 'స్త్రీ' చిత్రం ద్వారా నిరూపించింది. అని నేను వ్రాస్తే, ఆమెను పొగడ్తలతో చిత్రించినట్టు పాఠకులు అంటారు. కాని పూర్ణా మూవీస్ వారి 'స్త్రీ' చిత్రం విడుదలయితే, నా కన్నా మిన్నగా మీరే ఆమెను ప్రశంసిస్తారు.

ఆడది అబలకాదు సబల అని నిరూపించిన ఒక ఉత్తమ యిల్లాలి జీవిత కథ యిది. లక్ష్యం కోసం, సర్వ మానవ సౌభిక్షంకోసం, కన్నతండ్రిని, ఎంతో ఆస్తిని తృణప్రాయంగా ఎంచి, తను ప్రేమించిన వ్యక్తికి తోడుగా, నీడగా ఉండిన ఒక పవిత్రురాలి కడుపున డబ్బును, ఆడంబర జీవితాన్ని ప్రేమించే కుమార్తె జన్మిస్తుంది తల్లి, తండ్రుల మంచితనాన్ని ఆసరాగా గైకొని, ఒక నీచుడికి మనసిచ్చి, అతడి రూపాన్ని తన గర్భంలో ధరించి, వంచింపబడుతుంది చేసిన తప్పుకు కుమిలిపోతుంది ఈ రెండు పాత్రలను అనగా తల్లి, కూతురుగా చంద్రకళ అసాధారణ నటన్ను చూపెట్టి, యీమెలో యింత టాలెంటువుందా? అన్న ప్రశ్నను లేవదీస్తుంది

## ప్రత్యగాత్మ ప్రతిభ

ఈ సినిమాను చూస్తూవుంటే, నాకు దేవదాసు, మల్లీశ్వరి గుర్తుకొచ్చింది ప్రతి స్త్రీ హృదయాన్ని కరగించి, కన్నీరు కార్పించేవిధంగా ప్రత్యగాత్మ దర్శకత్వం శోభిల్లింది ఈ చిత్రాన్ని 'మనుషులు—మారాలి' లిస్టులో చేర్చాలి నిర్మాతలు పూర్ణచంద్రరావు, శేఖర్లకు హీరోగా కృష్ణంరాజుకు లాభాన్ని తెచ్చిపెడుతుంది

## తొణకడు బెణకడు

అని శోభన్‌బాబును పేర్కొంటే ఎందుకలా సంబోధిస్తున్నావు? అని మీరడగొచ్చు. ఎందుకంటే—అతగాడికి ఎంత క్లిష్టమైన పాత్రనిచ్చినా, దాన్ని సునాయాసంగా నటించగలడు ఒళ్ళు చించుకోకుండా, అరవకుండా, అతిగాకుండా తూచి నటించగలడు ఒక పేజీ డైలాగు అయినా, ఒకటి, రెండు టేకుల్లో ఓ. కే. చెయ్యగలడు సంభాషణ ఉచ్చారణ, భావ ప్రకటన సరయిన టైమింగ్‌తో చెప్పగలడు. ఇదంతా ఎందుకు వ్రాస్తున్నానంటే, యిటీవల అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైసెస్‌వారి చిత్రం షూటింగప్పుడు శోభన్ అంత అద్భుతంగా నటించడం జరిగింది.

## 'శారద'

ఈ పేరుగల చిత్రాన్ని అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైసెస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలోని కథానాయిక పేరు శారద. ఆ పాత్రను ధరిస్తున్న నటి పేరు కూడా శారదగావడం మరొక విశేషం.


మీకు 80 పైసలు ఆదా, మళ్ళీ మళ్ళీ
వాడదగిన బిజ్ ప్యాక్‌ను నింపిన ప్రతిసారి
BIZ
ఈ విధంగా బిజ్ 5 రిఫిల్ పోలి బ్యాగ్‌తో
మీరు రు. 4 ఆదా చేసుకుంటారు
మరి మీ వంట ఇంటి సామాను, గాజు సామాను, నేలలు
ఇంకా వాష్ బేసిన్‌లు, కమోడులు మొదలైన వాటికి ఇది
వరలో ఎప్పుడూ లేని మెరుపు లభిస్తుంది! త్వరగా
నురుగు నిచ్చే, శీఘ్రంగా శుభ్రపరచే, అమోఘమైన
డిటర్జెంట్ బిజ్ అద్భుతమైన తళతళ నిస్తుంది
ఈ విధంగా బిజ్ 5-రిఫిల్ పోలి బ్యాగ్‌తో
మీరు రు. 4/- ఆదా చేసుకుంటారు.
ఎలాగో చూడండి. 5 బిజ్ లేక ఇతర
శుభ్రపరచే పిడర్ల ధర. ... ....రు. 8.75
ఒక బిజ్ 5-రిఫిల్ పోలి బ్యాగ్ ధర రు. 4 75
ఆదా రు. 4.00
BIZ
multipurpose
CLEANING POWDER
WITH SUPER DETERGENT
బిజ్ - గోద్రెజ్
ఉత్పాదన
CMGS-42-203 Tel

ఈ చిత్రానికి బొల్లిముంత మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, జి. కె. రాము ఛాయను, అంకిరెడ్డి కూర్పును నిర్వహిస్తున్నారు పి. రాఘవరావు నిర్మించే యీ చిత్రానికి కె విశ్వనాథ్ దర్శకుడు ఈ చిత్రంలో శోభన్, జయంతి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రాజబాబు, రావు గోపాలరావు ప్రధాన పాత్రధారులు జోతీ విడుదల.

## భక్తుడిగా శివాజీ !

'శివాజీని వీరావేశాలకు ప్రతిరూపంగా గాక, పరమ భాగవతోత్తముడిగా, భక్త తుకారాం వ్రాసిన అభంగాలకు దాసుడిగా చిత్రిస్తున్నాము' అన్నారు వీనస్ కంబైన్స్ సెట్లో బాక్సాఫీస్ మధుసూదనరావు.

అంజలీ పిక్చర్ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించే అపురూప చిత్ర కావ్యమే "భక్త తుకారాం". టైటిల్ పాత్రను పోషించాలన్న ఆశ అక్కినేనికి చాలాకాలంగా వుంది. ఆ పాత్రను ఒక పట్టు

# సి ని మా

పట్టనిదే నిద్రపోరాయన. పైగా ఆయన్ను ఢీకొనేది శివాజీ గణేశన్ ఇక చెప్పాలా! అక్కినేని, శివాజీలు వుంటే ప్రేక్షకులకి చాలినంత మేత

తుకారాం జీవితకథను పింగళి వారపురాని మధుర కావ్యంగా వ్రాసారు ఈ చిత్రం అక్కినేనికి, దర్శకుడు మధుసూదనరావుకు ఒక వెరైటీ అలాగే వి ఎస్. ఆర్ స్వామి, నాగేశ్వరరావు నటించే చిత్రానికి కెమరాను హ్యాండిల్ చెయ్యడం ఒక స్పెషాలిటీ సంగీతం మాటకొస్తే—ఆ తుకారాం ప్రత్యక్షమైవస్తే, ఆదినారాయణరావును ఆలింగనం చేసుకుంటాడు తుకారాం భార్యగా అంజలీదేవి, విలన్‌గా నాగభూషణం నటిస్తున్నారు గుమ్మడిని గెస్టుగా చూపిస్తున్నారు ఈ చిత్రాన్ని ఉగాది శుభ దినాన విడుదల చెయ్యాలన్న సంకల్పం నిర్మాతలతోబాటు, లక్ష్మి పంపిణీదారులకు కూడా వుంది



'రామరాజ్యం'లో చంద్రమోహన్, రోజారమణి.

## రవీంద్రాలో శోభన్

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త చిత్రం షూటింగు జనవరిలో ప్రారంభమవుతుంది నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి కుమారుడు లెనిన్‌బాబు దర్శకత్వంలో శోభన్‌బాబు హీరోగా, జమున హీరోయిన్‌గా నటిస్తారు.

## ఏ. వి. ఎమ్. లో పెద్ద హీరోలు

నేడు ప్రజలచేత, పరిశ్రమచేత పెద్ద హీరోలుగా గుర్తింపబడిన శోభన్, కృష్ణలు, కృష్ణ, శోభన్‌లు ఏ వి ఎం నిర్మించిన 'పుట్టినిల్లు—మెట్టినిల్లు' చిత్రంలో కలిసి నటించారు

తమిళంలో ప్రొఫెసర్ ప్రకాశం వ్రాసి, సినిమాగా నిర్మింపబడి, వంద దినాలు ఆడిన 'పుగుంద వీడు' చిత్రంయొక్క తెలుగు రూపమే యిది

## 'చంద్రకళ—లక్ష్మి'

కథలో హీరోలిద్దరికీ ఒక్కొక్క చెల్లెలు వున్నారు కృష్ణ చెల్లెలుగా లక్ష్మి, శోభన్ సోదరిగా చంద్రకళ నటించారు ఈ చిత్రంలో సావిత్రి కుమారుడి పాత్రను శోభన్, నాగయ్య పుత్రుడి వేషాన్ని కృష్ణ ధరించారు.

పై చిత్రానికి నంది మాటలను, సత్యం సంగీతాన్ని, మారుతీరావు ఛాయను నిర్వహించారు

'పెళ్ళికానుక'లో మరువలేని పాటలను పాడిన ఏ ఎమ్ రాజా స్వర మాధుర్యాన్ని యీ చిత్రంలో వినబోతున్నాం ఈ చిత్రం విజయా కంబైన్స్ ద్వారా విడుదవుతుంది

## బాలాజీ చిత్ర

'శోభన్‌బాబు మంచితనాన్ని, నా మిత్రుల సహకారాన్ని మరువలేను' అన్నారు శ్రీ బాలాజీ చిత్రకు దర్శకత్వం వహిస్తున్న ఎడిటరు కృష్ణ

విజయదశమికి ప్రారంభమైన యీ చిత్రం షూటింగు ప్రతినెల మూడవవారం జరుగుతుంది, అన్నారు డైరెక్టరు కృష్ణ

దర్శకుడు కృష్ణకు చాలా మంచి కథ దొరికింది దానికి తగ్గట్టు ఆర్టిస్టులు లభించడం మరింత మేలును చేకూరుస్తుంది ఈ చిత్రానికి బొల్లిముంత మాటలను, మహదేవన్ సంగీతాన్ని రామకృష్ణరావు ఛాయను నిర్వహిస్తున్నారు

కథానాయికగా వాణిశ్రీ నటించడానికి అంగీకరించింది ముఖ్యపాత్రలను 'షావుకారు' జానకి, గుమ్మడి, పద్మనాభం, సత్యనారాయణ మరియు జగ్గయ్య పోషిస్తారు నాలుగు మాసాలలో షూటింగు పూర్తవుతుంది లక్ష్మి విడుదల.

# తమిళంలో విపరీతమైన పేరు

'వసంతమాళిగై' చిత్రం విడుదలై, తెలుగులో 'ప్రేమనగర్' తెచ్చినంత పేరును, డబ్బును నిర్మాత రామానాయుడికి, అసాధారణ ప్రజ్ఞావంతురాలు అన్న పేరును వాణిశ్రీకి తీసుకొచ్చింది.

తమిళ నిర్మాతలనేకులు వాణిశ్రీని తమ చిత్రాలలో నటించవలసినదిగా కోరుతున్నారు. మంచి పాత్ర అయితేనే ఆమె అంగీకరిస్తుంది.

# రికార్డులు 'అన్నీ అయిపోయినాయి'

'వూరికి వుపకారి' రికార్డులు (గ్రామఫోను) ప్రతి కేంద్రములో మొదటిసెట్టు అయిపోయినాయి. ఏ కొట్టువాడు పెట్టినా, 'వూరికి వుపకారి' పాటలే వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో గ్రామఫోను రికార్డులకింత డిమాండు మరే చిత్రానికి రాలేదు. సంగీత దర్శకుడు సత్యం బహుధా ప్రశంసనీయుడు.

ఇక కథ విషయానికి వస్తే, ప్రతి ప్రేక్షకుడికి వచ్చే అంశాలన్నీ వున్నాయి అనే చెప్పాలి. 'లోకోభిన్నరుచి' అన్నట్టు, భిన్నమైన మనస్సులకు కావలసిన సాధన సామగ్రిని యీ కథ సరఫరా చేసింది. మాటలను రాజశ్రీ, ఛాయను రాజశ్రీ, కళను కుమార్ నిర్వహించారు.

అపకారికి కూడా వుపకారం చేసే మనస్తత్వం ఎం. ఎస్. రెడ్డిది. ఆయన చేస్తున్న మంచి పనులకు సరయిన ఫలితాన్ని 'వూరికి వుపకారి' యిస్తుంది. దర్శకుడు కె. ఎస్. ఆర్. దాసు కొత్త టేకింగును చవిచూస్తాం.

కథానాయకుడిగా చలం అన్ని రసాలను గొప్ప పాత్రను గొప్పగా చేశాడు. నాయిక అరతి కొత్తదే అయినా, శృంగార ఘట్టములందు, బరువైన సన్నివేశాలందు చక్కగానే నటించింది. మరో రెండు ముఖ్యపాత్రలను గుమ్మడి, అంజలీదేవి పోషించారు.

సుందరం మూవీస్ నిర్మించిన 'వూరికి వుపకారి' అతిత్వరలో మీ వూరికి విజయా పిక్చర్స్ ద్వారా దర్శన మిస్తాడు.

# శివాజీ పాత్రలో అక్కినేని

నడిగర్‌తిలగం శివాజీ గణేశన్ ధరించిన పాత్రలను తెలుగులో అక్కినేని అద్భుతంగా పోషిస్తారు అన్న మాట నిజమేనని 'ధర్మదాత' 'నవరాత్రి' చిత్రాలు చూసిన ప్రేక్షకులు ఒప్పుకుంటారు.

ఇప్పుడు నాగేశ్వరరావుకు మరొక క్లిష్టమైన పాత్ర లభ్యమైంది. తమిళంలో శివాజీ నటించి, ఓహో అని పేరు దెచ్చిన 'బాబు' చిత్రాన్ని ఎన్. ఎన్. భట్ కొన్నారని తెలిసింది. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

# హీరో పాత్రలో కృష్ణంరాజు

కృష్ణంరాజును విచిత్ర జాతకుడు అనడం వుచితం. కారణం— అతగాడు ప్రేక్షకులకు దర్శనమిచ్చింది కథానాయకుడిగానే. అట్టివాడు 'నేనంటే నేను' ద్వారా విలన్ అయ్యాడు. ఇప్పుడు ఒక వంక దుష్ట భూమికలను నిర్వహిస్తూనే, ఆరు చిత్రాలలో హీరో పాత్రలను పోషిస్తున్నాడు. 'స్త్రీ' చిత్రం తర్వాత, హీరోగా కృష్ణంరాజుకు యిప్పటికి రెండింతలు డిమాండు పెరుగుతుంది.

'బంగారు తల్లి' కాగానే, కృష్ణంరాజును ఎందరో ఆశీర్వదించారు, హీరో అవుతాడని. వాళ్ల దీవెన యిప్పటికి ఫలించింది.

# సాలుకు రెండు చిత్రాలు!

సంవత్సరానికి రెండు చిత్రాలు నిర్మించడం తథ్యం, అన్నారు కృష్ణకిశోర్ ప్రొడక్షన్స్ సంస్థాపకుడు శేఖర్‌బాబు. వీరు డిస్ట్రిబ్యూటరు (జ్యోతి) నారాయణరావు కుమారుడు. పరిశ్రమను గూర్చి మంచి చెడ్డలు తెలిసిన వారు.

వీరి తొలిచిత్రం షూటింగు అక్టోబరు 24న వాహినీలో ప్రారంభమైంది. దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు స్విచ్ ఆన్ చెయ్యగా, సురేష్ రామానాయుడు క్లాప్ కొట్టారు. హీరోయిన్ జమున పూజతో షూటింగు స్టార్టు అయింది.

మొదటి సెట్టు ఆసుపత్రి సెట్టు. రెండు దినాల పని జరిగింది. హీరో కృష్ణ, జమున, కృష్ణంరాజు, సూర్యకాంతం, సత్యనారాయణ, రాధాకుమారి, మిక్కిలినేని పాల్గొన్నారు. ఈ చిత్రంలో యింకా అల్లు రామలింగయ్య, రమాప్రభ, హేమలత వుంటారు. ఈ చిత్రానికి శేఖర్ కథను, పినిశెట్టి మాటలను వ్రాశారు. సంగీతాన్ని మహదేవన్, ఛాయను జి. కె. రాము నిర్వహింపు, దర్శకత్వభారాన్ని పి. చంద్రశేఖరరెడ్డి వహిస్తున్నారు.

జోతి విడుదల



'ఇల్లు—ఇల్లాలు'లో కృష్ణ, వాణిశ్రీ.

# సినిమా

## 'బడిపంతులు'

పాత్రమ నటరత్న అత్యద్భుతంగా పోషించా రని, వారికి దీటుగా అంజలీదేవి నిలబడిందని, భార్యాభర్తల అన్యోన్యానురాగం ఎలా వుండాలి అన్న దానిని వీరిద్దరి పాత్రలు వివరిస్తాయని, ప్రతి కుటుంబం పదే పదే చూడాలనిపించే విధంగా చంద్ర శేఖరరెడ్డి చిత్రీకరణ వుందని, ఆంధ్రప్రదేశ్ అంతటా గొప్పగా చెప్పుకోవడాన్ని నా చెవులారా విన్నాను. మొన్న సినిమాను చూడటం తటస్థిం చింది వారి వూహలు సరైనవని అనిపించింది నిర్మాత పేర్రాజు యీ చిత్రంతో ధనరాజుగావడం ఖాయం ఈ చిత్రం పూర్ణా పంపిణీ సంస్థకి మరొక విజయ కిరీటం తెస్తుంది

## 'కథలు చాలు'

నందినీ ఫిలింస్ వారి తృతీయ చిత్రానికి కథ కావాలి' అంటున్నారు అన్న వార్తను పాఠకులు చదివి, వారి ఆఫీసుకి అసంఖ్యాకమైన కథలను పంపించారని, ఆ సంస్థ అధినేత సుబ్బిరెడ్డి చెప్పారు ఒక్క కథలో కూడా పసలేదన్న భావాన్ని వ్యక్త పరుస్తూ, తమకు ఒక మంచి యితివృత్తాన్ని దర్శ కుడు చంద్రశేఖరరెడ్డి చెప్పినట్టు, దానినే మూడవ దాన్నిగా నిర్మించదలచినట్టు చెప్పారు

## కృతజ్ఞత !

'ఇల్లు — ఇల్లాలు' చిత్ర నిర్మాణ సారధ్యాన్ని తనకిచ్చి, తను అవలంబించిన పద్ధతికి నిర్మాతలు సుబ్బిరెడ్డి, రామసుబ్బయ్య, నారాయణ సుబ్బ రాయుడు మద్దతు నిచ్చినందుకు వారికి, తన సంపూర్ణ సహకారాన్ని అందించినందుకు కృష్ణ, వాణిశ్రీలకు, దర్శకత్వం నెరపిన చంద్రశేఖరరెడ్డికి, పత్రికా ముఖంగా తమ కృతజ్ఞతను తెలుపు తున్నారు పి. వి. రమణయ్య.

## మూడవ చిత్రం !

'ఇల్లు — ఇల్లాలు' నవంబరు 30 వ విడుదల చేస్తారట. డిశంబరు నెలంతా మూడవ కథయొక్క స్క్రిప్టు తయారీలో కూర్చుంటారట జనవరిలో షూటింగు ప్రారంభించ దలిచారట. కృష్ణ, వాణి శ్రీలే ఉంటారట దర్శకుడు పి చంద్రశేఖర రెడ్డేనట ఇవన్నీ నిర్మాణ సారధి పి. వి రమణయ్య అన్న మాటలే.

## వీనస్ కంబైన్స్ కలర్ చిత్రం

'సుమంగళి, పవిత్ర బంధం' చిత్రాలను నిర్మించిన టి గోవిందరాజన్ వీనస్ కంబైన్స్ పేరిట తయారు చేస్తున్న ఈస్ట్మన్ కలర్ చిత్రం చాలావరకు పూర్తయింది వి మధుసూదనరావు దర్శకత్వంలో సర్వాంగ సుందరంగా మలచబడే యీ చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలను, మహదేవన్ సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయను నిర్వ హిస్తున్నారు కథను పూసైన కృష్ణన్ వ్రాసినారు కళను కృష్ణారావు, ప్రొడక్షన్ను రంగరాజన్, రామా రావులు, సహకార దర్శకత్వాన్ని కోదండరామరెడ్డి చేపట్టినారు

ప్రధాన భూమికలను నాగేశ్వరరావు, వాణిశ్రీ, కాంచన, రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ, మాడా మరియు అతిధిగా పద్మనాభం పోషిస్తున్నారు

ఇప్పటికి 12 రీళ్ల చిత్రం తయారైనట్టు, అయిదు పాటలు చిత్రీకరణ జరిగినట్టు, వి మధు సూదనరావు మడివారు ఈ చిత్రం 1973 పూర్వా ర్ధంలో విడుదలవుతుంది, నవయుగా ద్వారా



'స్త్రీ'లో చంద్రకళ ద్విపాత్రాభినయం.

## మీకు తెలుసా?

మహావిష్ణు ప్రొడక్షన్స్ వారి చిత్రానికి 'శ్రీవారు, మావారు' అని పేరు పెట్టారు. లోగడ యీ చిత్రానికి 'ప్రియభాంధవి' అన్న పేరు వుండేది.

రవి ఆర్ట్ థియేటర్స్ 'ప్రజానాయ కుడు' చిత్రంలో 7 చిన్న కట్స్ మినహా మిగతాదాన్ని కేంద్ర ప్రభుత్వం అనుమ తించింది

అంజలీ పిక్చర్స్ కంబైన్స్ 'భక్తతుకారాం' లో శోభన్ మహావిష్ణువుగా నటిస్తారట

పి ఏ పి లో అక్కినేనికి, ఎస్ పి బాలసుబ్రమణ్యంచేత, చలపతిరావు పాడిం చారు. ఎస్ పి బి చిరకాలవాంఛ యీడేరిం దట.

నటి హేమమాలిని మదరాసులో పంపిణీ సంస్థను ప్రారంభించి, మూడు హిందీచిత్రా లను కొన్నదట

## తెలుగు హక్కులు

హిందీలో రికార్డ్ కలెక్షన్లు తీసుకొస్తున్న 'బే — యిమాన్' చిత్రం యొక్క తెలుగు తమిళ హక్కులను వీనస్ అధినేతలు కొన్నారని తెలు స్తోంది ఈ కథపై హీరో కృష్ణకి పెద్ద మోజు వుంది


## కె. ఎస్. పి. కుమారుని పెండ్లి !

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు శ్రీ కె. ఎస్ ప్రకాశరావు ద్వితీయ కుమారుడు చిరంజీవి రాఘ వేంద్రరావుకు (సహకార దర్శకుడు) వరహాపట్నం శ్రీ కామినేని వెంకయ్య చౌదరి కుమార్తె సౌభాగ్యవతి సరళాదేవికి అక్టోబరు యిరవై అయిదున రాత్రి గం 2.51 ని. లకు మృగశిరా నక్షత్రయుక్త సింహ లగ్న పుష్కరాంశమునందు మద్రాసులోని రాజే శ్వరీ కళ్యాణమంటపమునందు వేదోక్తంగా వివాహ మహోత్సవం జరిగింది. నాటి ర'జంతా తుఫాను లాంటి వర్షం, గాలి వున్నా, వెండి తెర అంతా తరలివచ్చి, వధూవరులను ఆశీర్వదించారు.

ఆదే రోజు సాయంవేళ కుమారి రత్నపాప నృత్యాభినయం, మాడా బహుపాత్రాభినయం ఆహూ తులకు కనువిందు నొనర్చ, షడ్రసోపేతమైన విందు భోజనము జిహ్వ నలరించింది. వధూవరులు చూడ ముచ్చటగా, చిలకాగోరం కలచందాన కని పించారు.

## దర్శకుని పెండ్లి

'పండంటికాపురం' దర్శకుడు లక్ష్మీ దీపక్



# అధిక పుష్టినిచ్చే బ్రిటా బిస్కట్లు తక్కువ ధరకు ఎక్కువ బిస్కట్లు

బ్రిటానియా బ్రిటా బిస్కట్ల నిండుగా పిల్లలకు పుష్టినిచ్చే పదార్థాలున్నాయి అవి ఎంతో పసందుగా కూడా వుంటాయి. ఈ చిన్న చిన్న బిస్కట్లను మీరెంతో ప్రీతితో తినగలరు. పైగా తక్కువ ధరకే ఎక్కువ బిస్కట్లు లభిస్తాయి.



## బ్రిటానియా బ్రిటా బిస్కట్లు

**భారతదేశంలో అతి శ్రేష్ఠమైన బిస్కట్లు** బ్రిటానియా

BBC-2768

# సినిమా

అక్టోబరు 25 న రాత్రి గం. 2 52 ని. లకు గృహస్థుడయ్యారు ఆయనకు సౌభాగ్యవతి భారతి సహధర్మచారిణి అయింది పెండ్లి సూర్యాపేట లోని శ్రీ మండాది లక్ష్మణరెడ్డి యింట జరిగింది

## దేవీ లలితాంబ

'ఎందరో తల్లులైరి, మరియెందరో తండ్రులు
భూమియందునన్
ఎందరో భర్తలైరి, సుతులెందరో, జీవికి
జన్మ లెన్నియో'

చక్కని దైవికమైన సందేశ మిస్తూ, చక్కని కథతో భారీ ఎత్తున సెట్టింగులతో, అశోక్ బ్రదర్స్ సమర్పణగా, అభిరామ మూవీస్‌వారు నిర్మిస్తున్న 'దేవీ లలితాంబ' చిత్ర నిర్మాణం పూర్తికావచ్చింది.

'మా ఇలవేల్పు' వంటి మహత్తర చిత్రాన్ని నిర్మించిన అశోక్ బ్రదర్స్ వారీ చిత్రాన్ని నిర్మించడం, ఆ చిత్రంలో కథానాయికగా నటించిన శ్రీమతి కె ఆర్ విజయ 'లలితాంబ' పాత్రను అపూర్వ ప్రతిభా విశేషాలతో నటించడం, బహుధా ప్రశంసనీయంగా వుందని రషెస్ చూచిన వారంటున్నారు

జి ఎన్. వేలుమణి స్క్రీన్‌ప్లే, దర్శకత్వాలను నెరపిన ఈ వినూత్న విశిష్ట కథా చిత్రానికి జూనియర్ సముద్రాల మాటలను, జి కె వెంకటేష్ సంగీతాన్ని, పి భాస్కరరావు ఛాయను, రామకుమార్ కళను, కూర్పును పి వి నారాయణ, ప్రొడక్షన్ను జయరావ్ నిర్వహించారు

అతి త్వరలో ఈ చిత్రం నవయుగ ఫిలిమ్స్ ద్వారా విడుదలౌతుంది

## రామరాజ్యం

ఏ వూరైనా, పల్లెగాని, పట్నంగాని, సుభిక్షమై, సుఖశాంతులతో కళకళలాడుతుంటే 'రామరాజ్యం'గా అభివర్ణించడం అలవాటు అటువంటి చోట వుండే ప్రజలు ఆనందంగా కళకళలాడుతూ తమ వూరిని గూర్చి సగర్వంగా, ఆనందంగా కలిసి బృందగానం చేస్తుంటే చూసి ఆనందించాల్సిందే గాని, వర్ణించటానికి భాష చాలదు అటువంటి గ్రామాల్లో ఒకటైన రామాపురం ప్రజలు సంతోషసాగర తరంగాల్లో పరవళ్ళు త్రొక్కుతుండగా

'సమతతో మమతతో— సాగిపోవు రాజ్యము
ఇదే రామరాజ్యము— మా గ్రామ రాజ్యము
మాకులేని దొక్కటే స్వార్థము
మాకు రానిదొక్కటే వైరము
చేతకాని దొక్కటే ద్రోహము
అందుకే మాది రామరాజ్యము'

స్వార్థం హృదయంలో ప్రవేశించనంతవరకు మనుషులు కల్మషం లేకుండా నవ్వనూ గలరు, కలతలు లేకుండా పాడనూ గలరు సమతా మమతలు మేళవించి సర్వమానవ సౌభ్రాతృత్వంతో సాగిపోగలరు కాని సర్వ అనర్థాలకు మూలం అయిన స్వార్థం మానవ హృదయాల్లో నాటుకుపోయినపుడు ఏమవుతుంది? సమాధానం రామ విజేతా వారి 'రామరాజ్యం'లో చూడొచ్చు ఈ చిత్రానికి మాటలు భమిడిపాటి, సంగీతం. ఘంటసాల., దర్శకత్వం: బాబూరావు, నిర్మాత కె ఏ. ప్రభాకర్; లక్ష్మీ ఫిలింస్ విడుదల

## విలన్ హీరోతో జయ

విలన్‌గా ప్రవేశించి, హీరోగా కూడా సమర్థుడు అని పేరు తెచ్చుకున్న శత్రుఘ్న సిన్హాతో 'గుడ్డీ'ఫేం జయభాదురి నాయికగా ఒక చిత్రంలో నటిస్తోంది. మద్రాసులో నిర్విరామంగా షూటింగు జరుగుతూ వుంది. శాండో చిన్నపదేవర్ నిర్మిస్తున్న యీ చిత్రానికి వారి తమ్ముడే దర్శకుడు. ఈ చిత్రంలో ఒక అడవి ఎద్దుతో హీరో పోట్లాడే దృశ్యాన్ని చిత్రీకరిస్తారట

## సెన్సారుపై మెహమూద్ అభిప్రాయం

మద్రాసు జెమినీ స్టుడియోలో, మెహమూద్ ముఖ్యనటుడిగా 'దోఫూల్' చిత్రం షూటింగు జరుగుతూ వుంది. స్థానిక పాత్రికేయులను అతగాడు పిలిపించి, టీ యిచ్చి సెన్సారుపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

'సెన్సారు విధానంలో మార్పు చాలా అవసరం. సినిమాలను గూర్చి సరయిన అభిప్రాయం యివ్వాలంటే, వాటిని సరిగ్గా అర్థం చేసుకునే వ్యక్తులు సెన్సారు బోర్డు సభ్యులుగా వుండాలి. సినిమావాళ్లు పడే బాధలను, మారుతున్న కాలాన్ని అర్థం చేసుకునే శక్తి సెన్సారు సభ్యులకు చాలా అవసరం' అన్నారు మెహమూద్.

- శ్రీనివాస్ ●



'ప్రేమపక్షులు' నాయికకి సూచనలిస్తున్న దర్శకుడు చిన్నపరెడ్డి.


రవిరాజ్ ప్రొడక్షన్స్ వారి
మరపురాని తల్లి
దర్శకత్వం: డి.ఎస్.ప్రకాశరావు · నిర్మాత: కేశన జయరామ్
గొల్లపూడి. కె.వి.మహదేవన్. వి.వి.రాజేంద్రకుమార్ లక్ష్మణ్‌గోరే,
VIJAYA
విజయా కంబైన్స్ · శ్రీ తారకరామా




# వారఫలం

## 24-11-1972 శుక్రవారం మొదలు 30-11-1972 గురువారం వరకు

**మేషం :** మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

**వృషభం :** వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

**మిధునం :** మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

**కర్కాటకం :** అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**సింహం :** లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కన్య :** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో శ్రమకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

**తుల :** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కల్సు కొంటారు.

**వృశ్చికం :** మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— పుణ్యకార్యాలు చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

**ధనుస్సు :** వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

**మకరం :** ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగు తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.


**కుంభం :** వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

**మీనం :** వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సు కొంటారు.

— మహేష



మీ బిడ్డకు దృఢమైన
ఆరోగ్యవంతమైన పళ్లు,
ఎముకలు ప్రాప్తించుగాక!
మీ బిడ్డకు కాల్షియం శాండోజ్ శ్రీరామ రక్ష!
స్తన్య పోషణ పొందుతున్న బిడ్డకు ఎముకలు, పళ్లు దృఢముగా, ఆరోగ్యముగా పెరుగుటకు కావలసిన కాల్షియం పూర్తిగా తల్లి పాల నుండి లభ్యం కావాలి.
తల్లి కాల్షియం శాండోజ్ సేవిస్తే, ఆమె దేహమునకు అవసరమైన కాల్షియం సులభంగా లభిస్తుంది. ఆమె పాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది.
కమ్మని రాస్ప్‌బెరీ రుచి గలిగి, చప్పరించుటకనువైన బిళ్లల రూపంలో, పరిశుద్ధమైన కాల్షియమును లభింప చేస్తుంది కాల్షియం శాండోజ్. రోజుకు 4-6 బిళ్లలు ఇస్తే చాలు ఎముకలు, పళ్లు, దృఢంగా పెరగటమేకాక సి, డి, B12 విటమినుల ప్రయోజనం కూడా లభిస్తుంది.
కాల్షియం ఉత్పత్తులలో యావత్ప్రపంచములో సిద్ధహస్తులైన శాండోజ్ వారిచే అది తయారు చేయబడింది.
రోజూ కాల్షియం శాండోజ్ సేవించండి. మీ బిడ్డ జీవితమునకు దృఢమైన పునాది వేయండి!
కాల్షియం-శాండోజ్®
SANDOZ
ప్రతి రోజు ప్రతి వారికి
బాలెంతరాలికి మామూలు మనిషికన్నా 3 రెట్లు ఎక్కువ కాల్షియం అవసరం. మీరు దాన్ని పొందుచున్నారా?
.dCP/CS/6d TEL




**జరిగిన కథ**

రామ్మూర్తికి ఇద్దరు కొడుకులూ, ఒక కుమార్తె. పెద్దవాడు ప్రసాద్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండవ వాడు కొంచెం అల్లరిపిల్లడిగా తిరుగుతుంటాడు. కుమార్తె లక్ష్మి పెళ్ళికి ఎదిగి వుంది. భార్య కామాక్షమ్మ రోగిష్టి. కాంచన ప్రసాద్ ఆఫీసులోనే పని చేస్తున్నది. ప్రసాద్, కాంచనా ప్రేమలో పడ్డారు. అందుచేత తండ్రి తెచ్చిన సంబంధానికి ప్రసాద్ ఒప్పుకోలేదు. ప్రసాద్, కాంచనలు మరింత దగ్గరయ్యారు. పెళ్ళి చేసుకున్నారు. ప్రసాద్‌కి పిల్లనివ్వాలను కున్న సర్వనారాయణకి చాలా బాధ కలిగింది. రామ్మూర్తిని అవమానం చేసుకున్నాడు. అవకాశం వచ్చినప్పుడు సాకుతో అతని ఉద్యోగంలోనుంచి తీసేశాడు. లక్ష్మికి సంబంధాలు చూస్తున్నారు. పెద్ద కొడుకు ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. కుమార్తె పెళ్ళికి ఇల్లు తనఖా పెట్టి ఆ డబ్బును కొడుకు చేతికిచ్చాడు రామ్మూర్తి.

# 8

'అమ్మాయ్! కాంచనా!' అని వీధిగుమ్మం దగ్గరనుంచే కేకలేస్తూ, యింట్లోకి వచ్చాడు పాపయ్య.

ఇంట్లోకిరాగానే చావిడిలో ఉన్న శాంత అతనికి కన్పించింది.

'రండి! అన్నయ్యగారూ' అన్నది శాంత.

'కులాసాగా ఉన్నావా అమ్మా?' అని ఆమెను పలకరించాడు పాపయ్య.

'బాగానే ఉన్నానండి.'

'అమ్మాయి యెక్కడ?' అని పాపయ్య ప్రశ్నిస్తుండగానే, కాంచన తన గదిలో నుంచి బయటకు వచ్చింది.

'ఎప్పుడు వచ్చావు బాబాయ్?'

'ఇప్పుడే వచ్చాను' అని అంటూ పాపయ్య కాంచన గదిలోనికి వెళ్ళాడు.

'అలాగ కూర్చో బాబాయ్!' అని కాంచన కుర్చీ చూపించింది.

పాపయ్య కూర్చున్నాడు.

'నేను మీ ఆఫీసుకువెడితే, నువ్వు యీవాళ సెలవు పెట్టావని అక్కడ వాళ్ళు చెప్పారు. అకస్మాత్తుగా యెందుకు సెలవు పెట్టావో, తెలుసుకొందామని అక్కడ నుంచి సరాసరి యిక్కడకువచ్చాను.'

'కొంచెం తలకాయ నొప్పిగా ఉంది. అందుకు సెలవు పెట్టాను.'

'అది సరేకాని, నిన్ను ఉద్యోగంలోనుంచి తీసివేస్తారని విన్నాను. అది నిజమేనా?'

'నిజమే, బాబాయ్! అసలు నేను చేస్తున్నది టెంపరరీ ఉద్యోగమేగా. ఇంతకాలం నుంచి సెలవులో ఉన్న క్లర్కు పిన్నప్ప వచ్చే ఫస్టు తారీకున ఉద్యోగంలో మళ్ళా ప్రవేశిస్తున్నాడు. అందుచేత నా ఉద్యోగం యీ నెలాఖరుతో సరి!'

'మరి నిన్ను పర్మనెంటు చేయించడానికి అల్లుడు యేమీ ప్రయత్నం చెయ్యలేదా?'

'హెడ్డాఫీసుకు రెండు ఉత్తరాలు రాశారు. కాని ఫలితం యేమీలేకపోయింది.'

'దానిమాటకేంగాని, నువ్వు యిలా గ రా' అన్నాడు పాపయ్య.

కాంచన వచ్చి, పాపయ్యకు దగ్గరగా ఉన్న కుర్చీలో కూర్చుంది.

'మీ మామగారికి ఆస్తిపాస్తులు యేమున్నాయో తెల్సుకొన్నావా?' అన్నాడు పాపయ్య మెల్లగా.

'ఆస్తికి యేముంది బాబాయ్? వాళ్ళ ఊళ్ళో మూడుయెకరాల పొలం ఉంది. దాని మీద యిప్పటికే పదహేనువేల రూపాయలు తనఖా ఉంది. దానికి దానికి చెల్లు' అన్నది కాంచనకూడా గొంతుక తగ్గించి.

'అలాగా! మరి నేను చెప్పినట్లుగా నీ జీతం బ్యాంకులో దాచుకొంటున్నావా?'

'నువ్వు చెప్పిన వెంటనే, బ్యాంకులో నా పేరున అక్కౌంటు పెట్టాను. ప్రతి నెలా నా జీతం పూర్తిగా బ్యాంకులోనే వేస్తున్నాను. మీ అల్లుడుగారి జీతంలో మిగిలిందికూడా నా ఖాతాలోనే జమ కడుతున్నాను.'

'అలాగే చెయ్! అన్నట్టు మధ్యాహ్నం నేను మీ ఆఫీసుకు వెళ్ళినప్పుడు అల్లుడు కూడా ఆఫీసులోలేడు. ఎక్కడకు వెళ్ళాడు?'

'వాళ్ళ నాన్నగారితోకలిసి, తనఖాపత్రం మీద సంతకం చెయ్యడానికి వెళ్ళారు. ఇల్లు కూడా తనఖా పెడుతున్నారు కదా!'

'ఇల్లుకూడా తనఖా పెడుతున్నారా? ఇప్పుడంత అవసరం యేమిటివచ్చింది?'

'లక్ష్మికి సంబంధం కుదిరింది. ఆ పెళ్ళికొడుకుకు చదువు నిమిత్తం ముందుగా మూడువేలరూపాయలు యివ్వాలట. ఇంకా పెళ్ళిఖర్చులు ఉంటాయిగా, దానికి రెండు వేలు. మొత్తం అయిదువేలరూపాయలకు యిల్లు తనఖా పెడుతున్నారు.'

'అల్లుడు యేమీ మాట్లాడకుండా తనఖాపత్రంమీద సంతకం చేశాడా? మరి తనవాటా గురించి అడగలేదా?'

'ఏమీ లేదు. బాబాయ్! వాళ్ళ నాన్న గారు పిలిచారు. ఆయన వెళ్ళారు. అంతే.'

'తనఖా యెవరు యిస్తున్నారు?'

'ఎవరో షావుకారు రాజయ్య అట. అతను తనఖా యిస్తున్నాడు'

'రాజయ్యా? అతన్ని నాకు బాగా తెలుసును. కోర్టులో మేం యిద్దరు తరుచుగా కల్సుకొంటూనే ఉంటాం. అయితే యింతకూ తనఖాపత్రం రాయడం పూర్తి అయిపోయిందా? డబ్బు యిప్పుడే తీసుకొంటున్నారా?' అని ఆతృతగా ప్రశ్నించాడు పాపయ్య.

'ఆ వివరాలు యేమీ నాకు తెలియవు. అయినా అవి అన్నీ యిప్పుడు యెందుకు బాబాయ్?'

'నువ్వు వట్టి అమాయకురాలవు. నీకు యేమీ తెలియదు. ఇప్పుడు అర్జంటుగా నేను అల్లుణ్ణి కల్సుకోవాలి' అని అంటూ పాపయ్య వెంటనే లేచాడు.

పాపయ్య గదిగుమ్మం దాటేసరికి, అప్పుడే యింట్లోకి వస్తున్న ప్రసాద్ కన్పించాడు.

'రా, అబ్బాయ్ రా! నీ వద్దకు రావడానికే బయల్దేరుతున్నాను' అని అంటూ పాపయ్య మళ్ళా గదిలోనికివెళ్ళి కూర్చున్నాడు.

'ఏమిటండీ? నాకోసం రావడం యెందుకు?' అని అన్నాడు ప్రసాద్ గదిలో అడుగుపెట్టగానే.

'ఏమిటి? ఈ యిల్లు తనఖా పెడుతున్నారట! నువ్వు సంతకం చేసేశావా? రాజయ్య డబ్బు యిచ్చాడా?'

'ఆ! సంతకం జేశాను. రాజయ్యే డబ్బు యిచ్చాడు. ఇదిగో డబ్బు!' అని అంటూ ప్రసాద్ జేబురుమాలుతో చుట్టిన నోట్లకట్టను పేంటుజేబునుంచి పైకి తీశాడు.

'ఎంత ఆ డబ్బు?' అని ఆతృతగా ప్రశ్నించాడు పాపయ్య.

'అయిదువేలు. మా అమ్మకు యిమ్మని మా నాన్నగారు నాకు యిచ్చారు' అని ప్రసాద్ ఆ నోట్లకట్టను పట్టుకొని గదిలోనుంచి బయటకు రాబోయాడు.

'అబ్బాయ్! తొందరపడకు అలాగ కూర్చో!' అని అంటూ పాపయ్యకూడా లేచాడు.

ప్రసాద్ లోపలకు తిరిగివచ్చి మంచం మీద కూర్చున్నాడు.



'ప్రసాద్! నువ్వు మా అమ్మాయికి యింత అన్యాయం చేస్తావని నేను యెప్పుడూ అనుకోలేదు' అన్నాడు పాపయ్య తన కుర్చీలో కూర్చుంటూ.

ఆమాట వినగానే ప్రసాద్, కాంచనా యిద్దరూకూడా. నిర్ఘాంతపోయారు. వాళ్ళ బాబయ్య యేదో 'ప్లాను'వేసి మాట్లాడు తున్నాడని కాంచన వెంటనే గ్రహించింది. అందుచేత ఆమె తన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చ లేదు.

'ఏమిటంటున్నారు? నేను మీ అమ్మాయికి అన్యాయంచేశానా?' అన్నాడు ప్రసాద్ ఆశ్చర్యపోతూ.

'అవును. ఇది అన్యాయం కాకపోతే యింకేమిటి?'

'ఇంతకూ, నేను అమ్మాయికి చేసిన అన్యాయం యేమిటో స్పష్టంగా చెప్పండి!' అన్నాడు ప్రసాద్ కొంచెం విసుగుతోకూడిన కంఠంతో.

'అబ్బాయ్! నువ్వు అలాగ విసుక్కొంటే కుదరదు. ఇది మీ యిద్దరి జీవితాలకు సంబంధించిన విషయం' అన్నాడు పాపయ్య.

దానికి ప్రసాద్ యేమీ సమాధానం చెప్పలేదు 'తాను సమాధానం చెప్పకపోతే పాపయ్యే అంతా స్పష్టంగా చెబుతాడు కదా!' అని అతను తనలో అనుకొన్నాడు.

పాపయ్య తన కుర్చీ ప్రసాద్‌కు దగ్గరగా జరుపుకొన్నాడు.

'మీ నాన్నగారు యిదివరకు పొలం పదిహేనువేలకు తనఖా పెట్టారు. అందులో మూడవవంతు అయిదువేలరూపాయలు నీకు వాటాగా! అది యేమైనా నీకు ఉన్నాయా?' అని ప్రశ్నించాడు పాపయ్య.

'ఇప్పటికి ఆ డబ్బు యెక్కడవుందండి? అంతా యింటి ఖర్చుకే అయిపోయింది.'

'బాగానే ఉంది. పొలం తనఖా పెట్టిన డబ్బు యింటి ఖర్చులకు అయిపోయింది. ఇల్లు తనఖా పెట్టిన డబ్బు లక్ష్మి పెళ్ళికి ఖర్చు అయిపోతుంది. ఇక నీకు నీ భార్యకు మిగిలింది యేమిటి?'

ప్రసాదుకు యీ ప్రశ్న చాలా కొత్తగా కన్పించింది. అతను యింతవరకూ, డబ్బు విషయాన్ని యీ పద్ధతిలో యెప్పుడూ ఆలోచించలేదు. అందుచేత అతను వెంటనే పాపయ్యకు యేమీ సమాధానం చెప్పలేక పోయాడు.

తన ప్రశ్నకు ప్రసాద్ యేమీ సమాధానం చెప్పలేకపోవడం, పాపయ్యకు చాలా ఉత్సాహాన్ని కలిగించింది. ఎదుటివారికి నచ్చ చెప్పడంలో చాలా అనుభవం ఉంది కాబట్టి పాపయ్య వెంటనే మళ్ళా చెప్పడం ప్రారంభించాడు.

'ఈనెలాఖరుకు నీభార్య ఉద్యోగం పోతున్నది. ఆ తరువాత మీరు యిద్దరూ కూడా నీ జీతంమీదనే ఆధారపడవలసి ఉంది. నువ్వు చేస్తున్నది కూడా ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం. ఏకారణం చేతనైనా నీ ఉద్యోగం కూడా పోయినట్లయితే, అప్పుడు మీ యిద్దరి భవిష్యత్తు యేమిటి? ఉన్న పొలం యిదివరకేపోగా, ఉండడానికి యిల్లు కూడా లేకుండా పోతుంది.

ఇప్పుడు ఉన్నది మీరు యిద్దరే కాబట్టి నీకు సంసార బాధ్యత పూర్తిగా తెలియడం లేదు. కొద్దికాలంలోనే మీకు సంతానం కలగవచ్చును. అప్పుడు నీ ఉద్యోగంలో యేదైనా ఒడుదుడుకులు వస్తే, నీ కుటుంబ పరిస్థితి యేమిటి అవుతుంది? కొద్దో, గొప్పో స్థిరమైన ఆదాయం మనిషికి అవసరం.'

పాపయ్య యిదంతా యెందుకు చెప్పాడో ప్రసాదుకు బోధపడలేదు. అందుచేత అతను 'అయితే నన్ను యిప్పుడు యేం చెయ్యమంటారో చెప్పండి' అన్నాడు విస్మపోయంగా.

'అలాగ అడిగావు. బాగా ఉంది. మీ నాన్నగారు నీ చేతికి యిచ్చిన అయిదువేల రూపాయలు నాకు యియ్యి. ఇదివరకు మీ మామగారు అమ్మిన చెరువుదగ్గరపొలం తిరిగి అమ్మకానికి వచ్చింది. ఈ డబ్బుతో ఆ పొలం నీ భార్యపేరున కొంటాను. ఆ పొలంమీద సాలుకు రమారమి వెయ్యి రూపాయల ఆదాయం వస్తుంది' అన్నాడు పాపయ్య.

'అవునండి! అలాగ చెయ్యండి!' అన్నది కాంచన ఉత్సాహంగా.

'మరి, లక్ష్మి పెళ్ళి?' అన్నాడు ప్రసాద్ మెల్లగా.

'అది మీ నాన్నగారి బాధ్యత' అన్నది కాంచన వెంటనే.

'అది కాకుండా, నువ్వు యిప్పుడు వేరే డబ్బూ తీసికోవడం లేదు. ఇదివరకు మీ నాన్నగారు పొలం తనఖా పెట్టి తీసికొన్న పదిహేనువేలరూపాయల్లో నీ వాటా అయిదు వేలరూపాయలు తీసుకొంటున్నావు అంతే. దీనికి నువ్వు యింతగా యెందుకు ఆలోచిస్తున్నావో, నాకు బోధపడడం లేదు' అన్నాడు పాపయ్య.

'ఈ డబ్బు నేను తీసుకొంటే లక్ష్మి పెళ్ళి ఆగిపోతుంది. అందుకు అందరూ నన్నే నిందిస్తారు' అన్నాడు ప్రసాద్ కొంచెం తటపటాయిస్తూ.

'ఈ డబ్బు నువ్వు తీసుకొంటే అందరూ నిన్ను నిందిస్తారు. డబ్బు తీసుకొనకపోతే యెవ్వరూ నిన్ను నిందించరు. ఈ డబ్బు నువ్వు తీసుకొనలేదనుకో. ముమ్మందు యెప్పుడైనా, నీకు అవసరంవస్తే యీ నిందించే వాళ్ళు యెవరైనా, పైసా అయినా యిస్తారా? ఒక్కళ్ళూ యివ్వరు. అందుచేత యెవరి బాగు వాళ్ళు చూసుకోవాలికాని యెవరో యేదో అంటారని చేజిక్కిన డబ్బు యెప్పుడూ వదులుకోకూడదు' అని ఖచ్చితంగా అన్నాడు పాపయ్య.

'అంతే, బాబాయ్! ప్రతిదానికి యీయన యిలాగే సందేహిస్తూ ఉంటారు. నువ్వు చెప్పినట్లుగా, యీ డబ్బు తీసికొని వెళ్ళి మన ఊళ్ళో పొలం కొని పెట్టు!' అని అంటూ కాంచన ప్రసాద్ కూర్చున్న మంచంమీదనే ఉన్న నోట్లకట్టను తీసింది.

కాంచన నోట్లకట్టను తీయడం, ప్రసాద్ చూస్తూ ఊరుకున్నాడు కాని 'వద్ద'ని చెప్పలేదు. అది ఆమెకు మరింత ధైర్యాన్ని యిచ్చింది.

'మరి మా నాన్నగారికి యేమిటి సమాధానం చెబుతాం?' అన్నాడు ప్రసాద్ కాంచనతో.

'ఇందులో సమాధానం చెప్పలేకపోవడానికి యేముంది? మావాటా డబ్బు మేం తీసుకొన్నాం' అని చెబుదాం. మీరు యిలాగ ఆలోచిస్తూ కూర్చున్నారంటే యీలోపున మీ నాన్నగారు యింటికివస్తారు డబ్బు తీసుకొంటారు మన చేతిలోనికి వచ్చిన అయిదువేల రూపాయలూ మనం వదులుకో పోతాం' అన్నది కాంచన.

'అవును. అమ్మాయ్! నువ్వు చెప్పింది నిజం. మనం యింకా ఆలస్యంచేస్తే యీ

లోపున మీ మామగారు యింటికివస్తారు. మనం యింత ఆలోచించింది అప్పుడు దండుగైపోతుంది' అని తొందరచేశాడు పాండయ్య.

'ఈ డబ్బు మా బాబయ్యకు యివ్వండి' అని అంటూ కాంచన తాను తీసిన నోట్ల కట్టను ప్రసాద్ చేతికి యిచ్చింది.

'ఇంకోసారి బాగా ఆలోచించు' అన్నాడు ప్రసాద్.

'ఆలోచించడానికి యేముందండి? అంతగా మీ నాన్నగారు యేమైనా అంటే నేను సమాధానం చెబుతాను లెండి' అని ప్రసా

డను మరింత తొందరచేసింది కాంచన:

'సరే, నీ యిష్టం' అని అంటూ ప్రసాద్ ఆ డబ్బు పాపయ్యకి యిచ్చివేశాడు.

నోట్లకట్టను అందుకొన్న తరువాత పాపయ్య 'అబ్బాయ్! నిన్ను నేను యేదో తొందరచేశానని అనుకోవద్దు. మీ యిద్దరి శ్రేయస్సునుకోరే, నేను యింతదూరం నీకు చెప్పవలసి వచ్చింది. నీకు యిష్టమైతేనే ఈ డబ్బు నేను తీసుకొని వెడతాను. లేక పోతే లేదు. బాగా ఆలోచించుకో!' అని హెచ్చరించాడు.

'ఇంకా ఆలోచించడం దేనికి లెండి? మీరు చెప్పినట్లుగా ఈ డబ్బుతో మీ అమ్మాయి పేరున పొలం కొనండి!'

'సరే, యిక నేను వస్తాను'అని అంటూ పాపయ్య ఆ డబ్బు జేబులో పెట్టుకొని బయల్దేరాడు.

పాపయ్య వీధిగుమ్మం దిగగానే, యింటికి వస్తున్న రామ్మూర్తి కన్పించాడు.

'మీరు యెప్పుడు వచ్చారు?' అని రామ్మూర్తి పాపయ్యను పలకరించాడు.

'ఇప్పుడే వచ్చాను' అన్నాడు పాపయ్య కొంచెం తడబడుతూ.

'లక్ష్మికి సంబంధం కుదిరింది. ఆ పెళ్ళివారు యిప్పుడు యింటికి వస్తారు.

# అనగనగా...

మీరుకూడా ఆ సమయంలో ఉంటే బాగుంటుంది.'

'చాలా సంతోషం. నాకు యిప్పుడు అర్జంటు పని ఉంది. ఊరుకు వెళ్ళాలి. మరొకసారి నేనే వస్తాను' అని అంటూ పాపయ్య రామ్మూర్తి సమాధానంకోసం ఎదురు చూడకుండానే వడివడిగా వెళ్ళి పోయాడు.

పాపయ్యకోసం కాఫీ తయారుచేసి తీసి కొని వచ్చిన శాంతకు అప్పుడే యింట్లోకి వస్తున్న రామ్మూర్తి కన్పించాడు.

'ప్రసాద్ యింటికి వచ్చాడా?' అని ప్రశ్నించాడు రామ్మూర్తి శాంతను చూడగానే.

'ఆ! వచ్చాడు గదిలో ఉన్నాడు.'


'నీ చేతికి డబ్బు యిచ్చాడా?'

'డబ్బా?' అన్నది శాంత ఆశ్చర్యపోతూ.

వెంటనే రామ్మూర్తి 'ప్రసాద్!' అని పిలిచాడు.

ప్రసాద్ యేమీ సమాధానం యివ్వ లేదు.

'ప్రసాద్!' అని రామ్మూర్తి మళ్ళా పిలిచాడు,




'తలకాయ నొప్పిగా ఉందటన్నడు కొన్నారు' అని గది లోపలనుంచే సమా ధానం యిచ్చింది కాంచన.

'తలనొప్పిగా ఉంటే యేదైనా టేబ్లెట్ వేసికొనలేకపోయావా?' అంటూ రామ్మూర్తి ప్రసాద్ గదిలోనికి వెళ్ళాడు.

ప్రసాద్ దీనికికూడా యేమీ మాట్లాడ లేదు.

'ఇందాక నీకు యిచ్చిన డబ్బు యేది?' అని ప్రశ్నించాడు రామ్మూర్తి.

ప్రసాద్ పక్కమీదనుంచి లేవకుండానే 'ఏం డబ్బు?' అని తిరిగి ప్రశ్నించాడు,

ప్రసాద్ తిరిగి వేసిన ప్రశ్నకు రామ్మూర్తి నిర్ఘాంతపోయాడు.

'అదే, రాజయ్యగారు యిచ్చిన డబ్బు' అన్నాడు రామ్మూర్తి గుండెలు కొట్టు కుంటుండగా.

'ఆ డబ్బు నేను తీసుకొన్నాను' అన్నాడు ప్రసాద్ సావకాశంగా పక్కమీదనుంచి లేచి కూర్చుంటూ.

ఆమాట వినగానే రామ్మూర్తి కొయ్యి బారిపోయాడు. ఏం మాట్లాడడానికి అత నికి యేమీ తోచలేదు.

అంతలో శాంత 'ఏమండీ! శివరావు గారు, శేషాచలంగారు వచ్చారు' అని అంటూ ప్రసాద్ గదిలోనికి వెళ్ళింది.

'సరే, వస్తున్నాను పద' అంటూ రామ్మూర్తి గదిలోనుంచి బయటకువచ్చాడు.

శాంతకూడా రామ్మూర్తితోపాటు గది బయటకువచ్చింది. రామ్మూర్తి ముఖంలో ఆమెకు యేదో ఆందోళన కనిపించింది. కాని ఆమె భర్తను యేమీ ప్రశ్నించడానికి అవకాశం లేకపోయింది.

అప్పటికే చావిట్లోకి వచ్చిన శివరావు, శేషాచలం రామ్మూర్తికి కన్పించారు.

'నమస్కారం అలాగ కూర్చోండి!' అని అంటూ రామ్మూర్తి వారికి కుర్చీలు చూపించాడు.

శివరావూ, శేషాచలం యిద్దరూ కూర్చున్నారు.

'కాఫీ తీసుకోండి' అని అంటూ శాంత మూడు కప్పులతో కాఫీ తీసుకొని వచ్చింది.


'కాఫీకి యేముందిలెండి! అవతల ట్రైనుకు టైము అవుతూ ఉంది' అన్నాడు శేషాచలం.

'ముందు మీరు కాఫీ తీసుకోండి' అని



అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?
నెల తరువాత...
"అతనంటే నాకు ప్రాణం. అతన్తో ఎట్లా చెప్పేది?"
Binaca
Binaca Green

# దేవాలయమే దేవుడు



బులుసు వెంకటరమణయ్య - ధర్మపథం

మనం రోడ్డుమీద ప్రయాణం చేస్తున్నప్పుడు గాని, రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు గాని, దూరంగానైనా సరే, ఏ దేవాలయమైనా కనబడితే చెయ్యెత్తి మొక్కడం భక్తులకు పరిపాటి. దేవాలయాన్ని చూడగానే దేవుడు స్ఫురణకు వచ్చి ఆతనికి నమస్కరించాలనే అభిప్రాయం కలుగుతుంది.

దీనినిబట్టి దేవాలయానికీ దేవునికీ భేదం లేనట్లు కూడా స్ఫురిస్తుంది.

ఇల్లాలు లేని యిల్లు శోభావిహీనంగా ఉంటుంది. అందువల్ల గృహిణి లేని యిల్లు అడవిగానే కానవస్తుంది. గృహానికీ, గృహిణికీ భేదం లేదని 'గృహిణీ గృహ ముచ్యతే' అనే ధర్మశాస్త్రోక్తి చెప్తున్నది. ఆ రీతినే దేవుడు లేని దేవాలయం ఆకర్షణీయం కాదు. అట్టిది పాడుపడిన దేవాలయంగా పేరుపడుతుంది.

దేవాలయం దేవస్వరూపమే అని అభిజ్ఞులు తెలియజేశారు.

ఎలాగంటే—

'శిఖరం శిర ఇత్యాహుః
గర్భదేహం గళంతథా,
మండపం కుక్షి రిత్యాహుః
ప్రాకారం జానుకద్వయమ్
గోపురం పాద మిత్యాహుః
ధ్వజం జీవన ముచ్యతే'

ప్రాకారంతో కూడి వున్న దేవాలయాన్ని చూచినట్లయితే దేవుని చూచినట్లే అని భావించాలి. దేవాలయపు శిఖరమే భగవంతుని శిరస్సు; గర్భగృహమే ఆయనకంఠం. గుడిలోని ముఖమండపమే దేవుని కుక్షి. దేవాలయ ప్రాకారపు గోడలే కాళ్ళుగా భావించాలి. గోపురమే పాదాలకు ప్రతినిధులు. ధ్వజస్తంభమే సృష్టినిర్మాణానికి ముఖ్యమైన జీవం. ఈ విధంగా దేవాలయంలోని ప్రతి భాగమూ భగవంతుని దేహంగా గ్రహించవలసి ఉన్నది.

జ్ఞానులు తమ శరీరమే దేవాలయమనీ, అందరి ఆత్మయే భగవంతుడని భావిస్తారు. ఆస్థితి రావడానికిముందు దేవాలయాన్నే దేవునిగా భావించడం సముచితంగా ఉంటుంది. ●

---

## అనగనగా...

అంటూ రామ్మూర్తి శివరావుకు, శేషాచలానికి చెరొక కాఫీకప్పు అందించాడు.

శివరావు కాఫీకప్పు తీసుకొంటూ రామ్మూర్తి ముఖంలోకి చూశాడు. రామ్మూర్తి ముఖం వెలవెలపోతూ ఉన్నట్లు అతనికి కన్పించింది.

'రామ్మూర్తిగారూ! అలాగ ఉన్నారు యేమిటి? ఒంట్లో బాగా లేదా?' అని ప్రశ్నించాడు శివరావు.

'అబ్బే, యేం లేదు. కొంచెం తలనొప్పిగా ఉంది. అంతే మీరు కాఫీతాగుతూ ఉండండి. నేను యిప్పుడే వస్తాను' అని అంటూ రామ్మూర్తి మళ్ళా ప్రసాద్ గది లోపలికి వెళ్ళాడు.

'బాబూ! శివరావుగారు, శేషాచలంగారు వచ్చి కూర్చున్నారు. వాళ్ళకు డబ్బు యివ్వాలి. ఆ డబ్బు యిలాగ యియ్యి!' అన్నాడు రామ్మూర్తి ప్రాధేయపడుతూ.

'ఆ డబ్బు నేను తీసుకొన్నానని యిందాకే చెప్పాను కదా!' అన్నాడు ప్రసాద్ విసుగుకొంటున్నట్లుగా.

'లక్ష్మి పెళ్ళినిమిత్తం అప్పు చేసిన డబ్బు నువ్వు తీసికొనడం యేమిటి?' అని రామ్మూర్తి కూడా కొంచెం కటువుగానే ప్రశ్నించాడు.

'ఇదివరకు మీరు పొలం వదిలేసినప్పుడు వేలకు తనఖా పెట్టారు కదా! అందులో మూడవవంతు అయిదువేలరూపాయలు నాకు రావలసి ఉంది. ఆ డబ్బు మినహాయించి ఈ అయిదువేలరూపాయలు నేను తీసుకొన్నాను' అన్నాడు ప్రసాద్ యేమీ తొణకకుండా.

'బాబూ! ఆ వాటాలు అవీ, యిదా సమయంలోనా? అవతల పెద్దమనుషులు వచ్చి కూర్చున్నారు, వాళ్ళకు యిప్పుడు డబ్బు యివ్వకపోతే లక్ష్మికి కుదిరిన యీ సంబంధం తప్పిపోతుంది. మన మర్యాద కూడా పోతుంది.'

'మన మర్యాద అంటూ మీరు మా మర్యాదగురించి యేమీ బాధపడనక్కరలేదు' అన్నది కాంచన మధ్యలో జోక్యం చేసుకొని.

కాంచన అన్న మాటలకు రామ్మూర్తి విస్తుపోయి ప్రసాద్ ముఖంలోనికి చూశాడు.

కాంచన అన్నమాటలకు ప్రసాద్ ఆమెను మందలిస్తాడు అని రామ్మూర్తి మొదట అనుకొన్నాడు, కాని ప్రసాద్ ముఖంలో యేవిధమైన మార్పూ రాలేదు. కాంచన మాటలకు తాను సమాధానం చెప్పినట్లయితే, వ్యవహారం అసలే చెడిపోతుందని భావించి, రామ్మూర్తి ఆ అవమానాన్ని కూడా భరించి ఊరుకున్నాడు.

(ఇంకా వుంది)

# ఓ ప్రేమ కథ

శేషగిరిరావు




ఒరేయ్! విశ్వనాథం, ఒరేయ్ చలపతీ! మిమ్మల్ని ఎనాటమీలో డిస్టెన్ చేశా రోయ్! గట్టిగా అరుసుకొంటూ రూం లోకి వచ్చాడు రాంబాంబు ఉరఫ్ రాంబాబు. 'మా నాయనే! మాబాబే, ఎంత శుభవార్త చెప్పేవురా. అయితే ఈ సాల్గ్గాస్ను కూడ వేస్తున్నమాట. అసలు పరీక్షకెళ్తేనే పాసవుతామని గ్యారంటీలేదు. అలాంటిది: పరీక్షకే పంపకపోతే మనగతేంటి? ఏంటంట???' కొంచెం విరక్తి, కొంచెం దిగులు మరికొంచెం నిరాశ నిండిన టోన్‌తో అన్నాడు విస్సు ఉరఫ్ విశ్వనాథం.

'అధైర్యపడకుము మిత్రమా! అధైర్య పడకుము. స్వల్ప యత్నమునకే నీవింత చింత చెందినచో, దశమయత్నము విఫల మైన నా పరిస్థితి ఎటులుండవలె? అసం ఖ్యావకాశము లిచ్చినది మన విశ్వవిద్యా లయము. 'వైద్యకళాశాల మహారాజ పోష కులు' అని బిరుదులిచ్చిరి మన సహ విద్యార్థులు. కావున వీరోచితముగా పోరాడె దము. అంతిమ విజయము మనదే. నేడు కాకున్న రేపైనను మనము వైద్యుల మయ్యెదము. ఇది తథ్యము'. ఈజీచైర్‌లో కూర్చొని చార్మినార్ కాలుస్తున్న చలపతి నాటక ఫక్కీలో సముదాయించాడు విశ్వ నాథంని.

'కటకటా! నేనీ దుఃఖమును భరింప లేను. చావైన ప్రసాదింపవేల దైవమా!' తనవంతు డైలాగు చెప్పాడు విశ్వనాథం.

'హోగ్యామియం[illegible]. మీ డ్రామా భాషే మిరూను. చంపుకు తింటున్నారు. అసలు పరీక్షకు వెళ్లనీయటంలేదని దిగులెందుకురా? మరి ఇష్యూన్ అయిపోయాగు ఇలాంటి వార్తలకి' నెమ్మదిగా మాతలు పెట్టేడు రాంబాబు.

'లేదురా రాంబాబు! జగమెమాయ. చదువేమాయ. అందులో ఈ మెడికల్ చదువులు బోల్డుమాయ. దిగులు చాలా ఎక్కువగా ఉంది. ఓ ఐడియా పడేయ్. 'లీలిమా'లో మాంచి ఇంగ్లీషు పిక్చరుంది పోతాం.'

'డబ్బులు, దానికలూ కు సంబంధం లేనివి ఏం లేవుగాని అంతగా కావాలంటే ఆ డ్రాయర్‌లో రేపదాను పాటలపుస్తకం ఉంది. తీసుకో.' బాయిడ్‌లో 'వాల్యూలాద్

డిసీజెస్' చదువుతూ జవాబిచ్చాడు రాంబాబు

'ఛీ! వెధవా! తమాషాగా ఉందిరా? డొక్క చీల్చేస్తాను. డోలుకట్టేస్తాను. ప్రిన్స్‌పాల్ ఆఫీసుకి కొట్టుకుంటూపోయి అక్కడ సత్యాగ్రహం చేస్తాం. డిటైన్ అయినవాళ్లను చూస్తే అందరికీ లోకువే. చివరికి, ఆ తోటీగాడు కూడ 'బాబుగారు! ఈసారికూడ పరీక్ష కెళ్లటంలేదా?' అని అడుగుతాడు. డిటైన్ అయినవాళ్లుకూడ మనుషులేనని, వాళ్లకీ మనస్సనేది ఒకటుంటుందని అది పగిలితే అతికించడానికి గమ్మెక్కడ దొరకదనీ, వీళ్లకి తెలియదా? తెలియదా అంట? అది సరేగాని, ఓ రెండుంటే పడేయ్. 'ద్వారక'కి పోయి కొంచెం కడుపులో ఏదైనా పడేసుకొంటాం' రూంలో అటూ ఇటూ పచార్లు చేస్తూ పొగ రింగు రింగులుగా వదలుతూ అన్నాడు చలపతి.

'నే నొక్కమాట చెప్తాను వినండ్రా. మరి ఒక్కక్లాసుకు కూడ వెళ్ల కుండా, డిటైన్ చేశారని డిపార్ట్‌మెంట్ వాళ్ల మీద పడి ఏడవడం ఎందుకు? క్లాసులకు సరిగ్గా వెళ్తే మిమ్మల్ని ఎవరు డిటైన్ చేస్తారు చెప్పండి. అందులో మన ఎనాటమీ ప్రొఫెసరు దేవుడిలాంటి వాడు.'

'ఇప్పుడేం చెప్పలేం. ఓ అర్ధయినా ఇదేయ్. సిగరెట్లు కొనుక్కుంటాం. కుసుమ, వనజ రాధ కాలేజీనుంచి వచ్చేవేళయింది. వాళ్లని ఇంట్లో దింపిరావాలికదా!

'ఒరేయ్, చలపతి! మెడికల్ కాలేజీలో చేరింది చదువుకోడానికా లేకపోతే అమ్మాయిలకి బాడిగార్డుల్లా పనిచేయడానికా? అసలు సిగ్గులేదంట్రా. గొప్పగా చెప్పుకొంటున్నారు'

'నీకెందుకు మేం బాడిగార్డులుగానైనా పనిచేస్తాం బంట్రోతులుగానైనా చేస్తాం. మధ్య నీకెందుకు ఏడుపు. మానవసేవయే మాధవసేవ అమ్మాయిలసేవయే అమరుల సేవ. కాబట్టి మేం అమ్మాయిల వెనుక వస్తూ ఉంటాం. నువేమో మేగజైన్‌లో వచ్చ అనూరాధ ఫోటో కత్తిరించుకొంటూ ఉండు.' అని అంటూ రాంబాబు ఇచ్చిన అర్ధరూపాయి తీసుకొని బయటకి వెళ్లి పోయారు. చలపతి, విశ్వనాథం,

# ఒక ప్రేమకథ

చలపతి, విశ్వనాథం, రాంబాబు మెడికల్ స్టూడెంట్సు. కృష్ణానగర్‌లో ఒకరూం తీసుకొని దాంట్లో బతుకుతున్నారు. వీళ్లందరిలో రాంబాబు రెగ్యులర్ స్టూడెంట్. ఏ పరీక్షకూడా రెండోసారి వెళ్లకుండా పాసయ్యిన ఘటం. చిన్నతరహా కవి. అప్పుడప్పుడు చిన్నచిన్న గేయాలు బుల్లిబుల్లి పద్యాలు రస్తూ ఉంటాడు. ఒకసారి అతని అదృష్టంకొద్దో, దురదృష్టం కొద్దో ఒకవీక్లీలో అతనిగేయం పడింది. కాని పాపం రాంబాబు బదులు రాంబాంబు అని అచ్చు తప్పుపడింది అప్పట్నించి అతని మిత్రుల తనికి రాంబాంబు అని నామధేయం ఇచ్చారు. ఇక విశ్వనాథం నాల్గోసారి ఎనాటమీ ఫిజియాలజీలకి వెళ్తున్నాడు. జల్సారాయుడు. అతడు తీరిక వేళల్లో నిద్రపోతూ ఉంటాడు నిద్ర పోనప్పుడు తింటూ ఉంటాడు. ఇవి రెండూ చేయనప్పుడు రోడ్లమీద తిరుగుతూ ఉంటాడు. అవి ఉంటే చాలు అతని జీవితంలో, ఎంతో సంతోషంగా గడిపేస్తాడు. చివరికి మన హీరోగారి సంగతి తెల్సుకుందాం. చలపతి ఇతనిపేరు తెలియని వాళ్లుండరు, మెడికల్ కాలేజీలో. ఎనాటమీలో పదోఫాస్సు మొన్ననే చూశాడు. చలపతిగురించి బుజ్జి జోకొకటి చెప్పుకొంటూంటారు జూనియర్స్. చలపతి పోన్న పుడు, అంటే నాలుగోసారి ఎనాటమీ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్‌కు వెళ్తున్నప్పుడు 'స్ప్రవన్' చాకలివాడు తేలేదంట. అప్పుడు మనోడు కేంటీన్‌లో ఎవరిదగ్గరైనా తీసుకొవచ్చునే ధీమాతో పరీక్ష పదినిమిషాలు ఉందనగా వచ్చాడంట. కేంటీన్‌లో ఎవర్నడిగినా మేం ఇవ్వం అంటే మేం ఇవ్వం మేంకూడ పరీక్షకు వెళ్తున్నాం అనే అన్నారంట. అప్పుడు చలపతికి బోల్డు కోపం వచ్చి విసుగుచెందిన విక్రమార్కుడిలా మొహం పెట్టుకొని 'స్ప్రవన్' లేకపోతే డిసెక్షన్‌కు రానివ్వరు. డిసెక్షన్ చెయ్యక పోతే పరీక్ష పాసవ్వడం అసంభవం. కాబట్టి ఒక్కోబరుకు వెళ్తే పోలే అనుకొని వచ్చేశాడంట. అది ఎంతవరకు నిజమో మనకు తెలియదు, కాని 'స్ప్రవన్' వేసుకొని చేతిలో

గ్రేస్ సెప్స్ పట్టుకొని ఎనాటమీ థియేటరు గేటుదగ్గర నుంచుంటేమాత్రం అచ్చం ట్యూటరులా ఉంటాడు. అతని క్లాసు మేట్సు చాలమంది ఇప్పుడు పి. జి. లు అతని జూనియర్లు చాలమంది అతనికిపుడు సీనియర్లు అతని సబ్‌జూనియర్లు మాత్రం అతనికిపుడు క్లాస్‌మేట్స్. అత్తా ఒక్కింటి కోడలే రిఫర్డ్స్ ఒకప్పుడు రెగ్యులర్సే; రాత్రయితే ఈగల్ని ఈజీగా చంపొచ్చు... ఇత్యాది మాడ్‌నిజాలు బోధిస్తూ క్లాస్ మైట్స్‌లో కేంటీన్‌లో గడుపుతూ ఉంటాడు.

'పాపం! అన్యాయమండీ. మరీ పదోసారి పరీక్షకెళ్ళాలంటే చాల ఇదిగా ఉంటుందండి' అని ఎవరైనా జాలిచూపితే, 'ఛ నాదేముందండీ ఆఫ్టరాల్ గుంటూరులో రాజారావు అనే అతను ఎం. బి. చదువుతూ కూతురు పెళ్ళికూడ చేశాడు. పురుషోత్తం అని నా సీనియర్ లెండి, ఇప్పుడు ఫిఫ్తియర్‌లో ఉన్నాడు. అతనికప్పుడే ఐదుగురుపిల్లలు. అంతెందుకు మన చింపాంజీ ట్యూటరుగాడులేడూ వాడు పధ్నాలుగుసార్లు వెళ్ళి వెళ్ళి ఇకనే వెళ్లలేను బాబోయ్ అని వి. సి. కి మొర పెట్టుకొంటే, ఆయన జాలిపడి ప్రమోషన్ ఆర్డరు ఇప్పించాడంట. ఎలా కట్టు కధలు, పిట్టకధలుచెప్తూ కాలం వెళ్ళబుచ్చుతుంటాడు చలపతి.

కాలచక్రం గిరగిర తిరిగిపోతోంది. మెడికల్ కాలేజీలో కొత్తగా ఎంతోమంది చేరుతున్నారు. ఎంతోమంది వదలిపెడుతున్నారు. మళ్ళీ పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని అప్పుడప్పుడు క్లాసులకు వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు చలపతి. ఒకానొక మాంఛిరోజున ప్రొఫెసర్ క్లాసు తీసుకొంటూ 'ఏసైడ్ లివర్ పెద్దది' అని చలపతిని ఒక చిన్న ప్రశ్నవేశాడు. చలపతి బుర్రలోకూడ చిన్న అనుమానం వచ్చింది. రెండు నిమిషాలు లేటంటు పిరియడ్ తరువాత 'మనకుండేది ఒక్కలివరేసర్! అది కుడివైపు ఉంటుంది.' అని తక్కువ జవాబిచ్చాడు. ఇంకేముంది ప్రొఫెసరు పొంగిపోయాడు. అబ్బాయిలు డంగైపోయారు. అమ్మాయిలు ఐస్పైపోయారు. కాని ముందు



బెంచీలో కూర్చున్న సిరిష మాత్రం పుసుక్కున నవ్వింది.

చలపతికి కోపం కట్టలు తెంచుకు వచ్చింది. అహం నురగలు కక్కుకుంటూ పొంగింది. గుడ్డొచ్చి పిల్లను వెక్కిరిస్తుందా? ఏమ్! అమ్మాయీ! నేను కాలేజీలో చేరేటప్పటికి నువ్ ఎ. బి. సి. డి. లు నేర్చుకొంటూ ఉండి ఉంటావు. అలాంటిది నన్నుచూసి కీ, కీ అని వెకిలి నవ్వులు నవ్వుతావా ?' అని మనస్సులో అనుకొని ఓసారి ఆ అమ్మాయివంక క్రూరంగా చూసి, 'సిరీషా! నీ కళ్ల ఎదుటే నేను ఎనాటమీ పాసవుతాను. ఇదేనా ప్రతిజ్ఞ' అని శపథం చేశాడు. తరువాత ఒక వారంరోజులు పుస్తకాలు ముందేసుకొని చదివేడు. కాని అప్పటికే ప్రతిజ్ఞపవర్ తగ్గిపోయింది. మళ్లీ మునపటిలా తయారయ్యాడు.

కొన్నిరోజులు తరువాత, ఎ. డి. పి. ఓరల్స్ ఉన్నాయని, ఓ రోజు చలపతి మ్యూజియంలో కూర్చొని చదువు కొంటుంటే రెండు కుర్చీల ప్రక్కన సిరిష వచ్చి కూర్చొంది. ఆ అమ్మాయివైపు చూపొకటి విసిరి, మళ్లీ పుస్తకంలో నిమగ్నమయ్యాడు చలపతి.

'ఏవండీ !'

'......................!'

'ఏవండీ !'

అనుమానం వచ్చి నలువైపులా చూసాడు చలపతి. ఎవ్వరూలేరు. అయితే ఈ అమ్మాయి నన్నే నన్నమాట పిలిచేది అని అనుకొని 'ఏమిటండీ?' అన్నాడు.

# ఒక ప్రేమకథ

'మరేం లేదండి. పోస్టీరియర్ ట్రయాంగిల్ ఎన్నిసార్లు చదివినా అర్థం కావటం లేదండి. ఒకసారి ఎక్స్‌ప్లయిన్ చేస్తారా?'

చలపతి శరీరం ఒకసారి చల్లబడి పోయింది. చచ్చేంరా నాయనా ? చిన్నప్పుడు ఆల్ జీబ్రాలా అసలు ఈ ట్రయాంగిల్స్ అంటేనే మనగుండె గుభేలు మంటుందే', అని అనుకొని, 'కన్నింగ్‌హామ్ వాల్యూమ్‌లో బాగ ఇచ్చాడు కదండీ. అది చదవండి. దాన్ని 'బైబిల్ ఫర్ ఎనాటమీ స్టూడెంట్సు' అంటారు తెల్సా'.

అదే చదివేసనండి, కాని ఏమీ అర్థం కాలేదు.'

'అరే అలాగా! రేపు మాకు ఓరల్స్ ఉన్నాయి. నేను ఈ రోజు ఎలాగైనా సాఫ్ట్‌పార్ట్స్ కంప్లీట్ చేద్దామను కొంటు న్నాను. కాబట్టి మీరు మరోలా అనుకోక పోతె రేపు ఇదేటైమ్‌కి ఇక్కడకురండి ఎక్స్‌ప్లయిన్ చేస్తాను' అని చెప్పి మెల్లగా తప్పించుకొన్నాడు.

'సరేలెండి. రేపు ఇదే టైమ్‌కి ఇక్క డికి వస్తాను' అని తియ్యగా చెప్పి వయ్యారం వలకబోస్తూ వెళ్లిపోయింది సిరీష.

ఆమె వెళ్లిపోగానే చలపతికి చదువు సాగలేదు. అబ్బ ఎంత అందంగా ఉంది. అందానికి తగ్గపేరు సిరీష. అపును అచ్చం సిరీష కుసుమంలా నాజూగ్గా ముట్టు కుంటే మాసిపోయేలా ఉంది. ఇలా ఆమె గురించి ఆలోచిస్తూన్న చలపతికి వో చిన్న అనుమానంకూడ వచ్చింది. అసలు ఎనాటమీ డిపార్ట్‌మెంటు గొడ్డుపోయినట్టు నన్నే అడిగిందేంటీ? నిజంగా అడిగిందా? లేక ఏడిపించడానికి అడిగిందా? అసలు నేను క్రానిక్ రిఫర్డ్‌నని తెలియదేమో బహుశా రెగ్యులర్ అని అనుకొంటుందేమో ? కాని ఆమె అడిగే తీరుచూస్తే సిన్సియర్‌గానే అడిగినట్లనిపించింది. ఆరోజు చలపతి అసలు నిద్రపోలేదు. ఓరల్స్ సంగతికూడ లెఖ్కచేయకుండా ట్రయాంగిల్స్ గురించి శ్రద్ధగా చదివేడు. బహుశా పబ్లిక్‌కికూడ అంత శ్రద్ధగ చదవలేదేమో ! ఎదురుగా 'గ్రాంటు అట్లాసు', 'హెడ్ అండ్ నెక్ వాల్యూమ్' 'గ్రేస్‌ఎనాటమీ' 'శివశంకర్స్ ఎనాటమీ మేడీజీ'లలో ట్రయాంగిల్స్ అన్నీ ఏకబిగిన చదివేడు. మిధ్రిడిన్ వేసుకొని మూడుగంటలవరకు చదివి నిద్రపోయాడు.


మరుసటిరోజు రిఫర్డ్స్‌కి, రెగ్యులర్స్‌కి కలిపి ప్రొఫెసర్ క్లాసు తీసుకొంటున్న పుడు చలపతిని చూసి ఓ చిరునవ్వు నవ్వింది సిరీష. ఆ నవ్వుకు తను రిప్లై ఇచ్చాడు.

ఆరోజు మధ్యాహ్నం ఓరల్స్ తరువాత మ్యూజియంలో సిరీషకు పోస్టీరియర్ ట్రయంగిల్‌తోపాటు అన్ని ట్రయాంగిల్స్ గురించి ఒక్క అనుమానం లేకుండా చెప్పే శాడు చలపతి.

'అంతా అయ్యాక, ఆశ్చర్యంగా నోరు తెరుస్తూ 'ఇంత సబ్జక్టు ఉంది. ఇంత టీచింగ్ కెపాసిటీ ఉంది. మరైతే మీ పరీక్షలు ఎందుకు పోతున్నాయండీ?' అమాయకంగా అడిగింది సిరీష.

అప్సరసలాంటి ఒక అమ్మాయి తన

హరిరామ్



చి కాల్లాంటి కళ్లు తిప్పుతూ ఒక అబ్బాయిని గొప్పగా పొగిడితే ఆ అబ్బాయికి ముందు గుండెనా ఆగిపోవచ్చు, మూర్ఛయినా పోవచ్చు, లేక మూగవాడైనా కావచ్చు.

చలపతిమాత్రం మూడో పాజిబిలిటీకి గురై య్యాడు. తాత్కాలికంగా మూగవాడై పోయాడు. రెండుమూడు నిముషాలలో తేరు కొని 'సిరీషగారూ ఒకమాట చెప్తాను

వినండి. ఒకసారి పరీక్షపోతే దాన్ని పొరపా టంటారు. రెండోసారి పోతే గ్రహపాటు అంటారు. మూడోసారిపోతే దాన్ని అలవాటు అంటారు. కాబట్టి పరీక్షలు పోవడం అల

కొట్టిపోయింది.' కిలకిల నెలయేగలా నవ్వింది సిరీష. నలభై వేల ఓల్టేజిగల నవ్వది. 'భలే తమాషాగా మాట్లాడుతారే.'

మళ్లీ అప్పడా హోటల్లో పూరీలా ఉబ్బిపోయాడు.

'ఇందాక మీరు చెప్పింది చాల బాగ అర్థమయ్యిందండి. మన ఎ. డి. పి. హేండ్ కర్చీఫ్‌ని, ఏప్రన్‌ని అటూ ఇటూ తిప్పి చెప్పినా ఇంతబాగ అర్థం కాదండి. మీకేమీ శ్రమ అనుకోకపోతే అప్పుడప్పుడు అర్థం కానివి చెప్తూ ఉండండి వెరీమెనీ థేంక్స్' అని చెప్పి వెళ్లిపోయింది.

ఆరోజునుండి చలపతి మరీ గట్టిగా చదవడం బిగిన్ చేసాడు. గ్రేస్ ఎనాటమీలో పేజీల్ని చెదపురుగులా తినేస్తున్నాడు. ఒక రోజు రాత్రి రెండుగంటలకు చలపతి చదువుతూండగా లైటు వెలగడం చూసి వాళ్ల రూం మేటు 'చలపతీ! నువ్వు మువ్వేనా?' అని ప్రశ్నించాడు.

'అవును నేను, నేనే!' అని సీరియస్‌గా చెప్పి 'గ్రే'లో మేస్టిగేటింగ్ మజిల్స్ నమలడం ప్రారంభించాడు.

అసలు చలపతి చాల మారిపోయాడు. మునుపు తొమ్మిదైతే కాని అతనికి తెల్ల

# ఒక ప్రేమకథ

వారేదికాదు. కాని ఇపుడు ఎర్లీమార్నింగ్ ఐదుగంటలకే లేచిపోతున్నాడు, మునుపు కనీసం రెండురోజుల కొకసారైనా సినిమాకు వెళ్లకపోతే అతనికి మతిపోయేది. కాని ఇపుడు 'నగరంలో చిత్రాలు' ఏము న్నాయోకూడ తెలియదు. మునుపు నెల మొదట్లో విల్స్, నెలమధ్యలో బ్రిస్టల్, నెలాఖరులో చార్మినార్ రోజూ తప్పకుండా రెండుపాకెట్లు కాల్చేవాడు. కాని ఇప్పుడు సిగరెట్లవాసనే అతనికి కిట్టదు. మరీ ఆపుకోలేనప్పుడు సిగరెట్లు తాగేవారికి వెరీ దగ్గరలో నుంచొని వాళ్ళు వదిలే పొగను అస్వాదించి తృప్తిపడేవాడు.

అది ఒకరోజు మొట్టమొదట క్లాసులో సిరీష నవ్వినప్పటినుండి ఆరోజువరకు ప్రపంచంలో ఉన్నవారందరికి వయస్సు రెండునెలలు పెరిగింది. క్లాసు అయిన తరువాత సిరీష మందహాసంచేస్తూ 'చలపతిగారూ! రేపు హార్ట్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తారా! కొంచెం కష్టంగా ఉంది.'

ఓ తప్పకుండా! రేపు మధ్యాహ్నం రెండుగంటలకు మ్యూజియంకు వచ్చేయండి.

మరునటిరోజు మ్యూజియంలో సిరీష చలపతి ఎదురెదురుగా కూర్చున్నారు. ఆరోజు ఎందుకో సిరీషను చూస్తుంటే సబ్జక్టు చెప్ప బుద్ధికాలేదు. తిండంటే పడి చచ్చిపోయే విశ్వనాధం ఒకరోజున తను చూసిన అందమైన అమ్మాయిని వర్ణిస్తూ అన్నమాటలు గుర్తుకు వచ్చాయి.

'ఒరేయ్ చలపతీ, ఆ అమ్మాయి ఎలా గుందనుకొన్నావ్! పంపర పనసపండులా ఉందిలే మైసూర్ పాక్‌లాంటి ముక్కు, కోవా కజ్జికాయిల్లాంటి కళ్ళు, వనసతొనల్లాంటి పెదాలు దానిమ్మగింజలవంటి పళ్ళు, బూరెల్లాంటి బుగ్గలు. అబ్బ! చూస్తుంటే కొరుక్కుతినేయ్యా అనిపించిందనుకో.' సిరీషను చూస్తుంటే చలపతికి కూడ అలాగే అనిపించింది మనసులో. 'షి ఈజ్ ఎస్వీట్ లవ్లీ డార్లింగ్' అని అనుకొన్నాడు. మేనర్సు మర్చిపోయి ! అలాగే చూస్తున్న చలపతితో 'ఆదేంటండీ అలా చూస్తున్నారు' అని అంది.

'ఆ! ఏంలేదు· ఇది కలయా, నిజమా లేక స్వప్నమాయా? అని అనుమానం వచ్చింది. 'కొంపతీసి మీరు ఘనినుండి దివికి దిగివచ్చిన అప్సరసకాదు కదా?'

సమాధానంగా కోలినోస్ నవ్వు నవ్వింది సిరిష.

ఆశ్చర్యంనుండి నెమ్మదిగా తేరుకొని, 'సిరిషగారూ! హార్ట్ అంటే ఏంటండి?'

'గుండె' మృదువుగా జవాబిచ్చింది.

'ఇంకేం అర్థంలేదా?'

'హార్ట్ అంటే గుండె కదండీ!'

'హార్ట్ అంటే ఇంకో అర్థంగూడ ఉందండీ, 'హృదయం.'

చిరునవ్వు నవ్వింది సిరిష.

'అవునండీ ఎనటామికల్ హార్ట్‌కి మన శరీరంలో శాశ్వతస్థానం. కాని ఈ అర్థంకల హార్ట్‌కి మనలో శాశ్వత స్థానంలేదు. దాన్ని ఎప్పుడో ఒకప్పుడు ఎవరికో ఇచ్చేయక తప్పదు...సిరిషగారూ! మీ హార్ట్‌ని ఎవరికైనా ఇచ్చారా?'

చీరచెంగు వేలుకు చుట్టుకొంటూ తోల్తా సిగ్గుపడి పోయింది సిరిష. కాని చురుకుతనం కొంచెం ఎక్కువ ఉన్న అమ్మాయి కాబట్టి గడుసుగా 'ఇచ్చాను' అని సమాధానం చెప్పింది.

'ఆ అదృష్టవంతు డెవరో నేను తెలుసుకో వచ్చా?'

'ఊఊ' అంటూ అ. ఆ. ఇ. ఈ, ఉ ఊ లు చెప్పింది.

'ప్లీజ్ చెప్పరా?'

'ఉ ఊ'

'పోనీలెండి! అంత రహస్యమైతే దాచుకోండి. చెప్పమని మిమ్మల్నేమీ బలవంతం పెట్టను.' అంటూ ఎనటామికల్ హార్ట్ గురించి క్లుప్తంగా తాను బట్టీ పెట్టిందంతా చెప్పేశాడు

తరువాత ఇలా ఆమె అడగడం అతను చెప్పడం చాలాసార్లు జరిగింది.

కిడ్నీ ఎక్స్‌పోజర్, ఫేటల్ సర్క్యులేషన్, సాఫ్ట్‌పార్ట్స్ లాంటివి అడిగి చెప్పించుకొనేది

ఇనిస్టిట్యూట్‌షనల్ ఎగ్జామ్స్ అయిపోయాయి. వోరల్స్‌లో ప్రొఫెసరు చలపతిని 'చలపతీ! నువ్వు చలపతివేనా?' అని అడిగేడు.

'నిజంస్సార్! నేను చలపతినే' అని దృఢంగా మరోసారి జవాబిచ్చేడు. కొన్ని రోజులకు అసలు పరీక్షలు వచ్చేశాయి. గడ్డాలు, మీసాలు పెంచుతూ చిక్కి శల్యమైపోతూ తెగ చదివేశాడు చలపతి.









అప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ కూడ వచ్చింది. పరీక్షలు అయిపోయాయి. బ్రహ్మాండంగా రాశాడు. తన హార్ట్‌మీద చేయి వేసుకొని నిద్రపోవడం అలవాటు చేసుకొన్నాడు చలపతి.

ఓరల్స్‌లో ఎగ్జామినర్ 'యు ఆర్ అన్‌ఫిట్' అని అన్నాడు.

'సార్ !' భయంతో అరిచాడు చలపతి.

'టుబి ఇన్ థర్డ్ ఇయర్' అంటూ తాపీగా పూర్తి చేశాడు, ఎగ్జామినర్.

'థేంక్యూ సార్, థేంక్యూ' అని చెప్పేసి రూంలోనుండి బయటకి వచ్చేశాడు. పదిహేను రోజుల్లో రిజల్ట్సు పేపర్లో వచ్చేశాయి.

* * *

ఆ రోజూ, ఆ రోజూ సిరీష చలపతిని చూసి నవ్వినప్పటినుండి ఆ రోజుకు ప్రపంచంలో ఉన్నవాళ్లందరి వయస్సు ఆరు నెలలు పెరిగింది. చిన్నచిన్నపూలు డిజైన్ ఉన్న బాటిల్ గ్రీన్ సింథటిక్ ఫైబర్‌చీర, దానిమీద మేచింగ్ 'హకోబా'బ్లవుజూ, మెడలో ఒంటిపేట ముత్యాల గొలుసు, వేసుకొని, లూజుగా వేసుకొన్న ఒంటి జడలో ఓ తెల్లటి ఒంటరి రోజా పువ్వు కుడివైపు పెట్టుకొని బీచిలో కూర్చుంది సిరీష.

ఆమె ప్రక్కనే ఇసుకలో కూర్చున్న చలపతి, 'చీర చాల బాగుంది సిరీషా. అందులో నువ్ కట్టుకొంటే మరీ బాగుంది.'

'అయితే రోజూ ఇదే కట్టుకుంటా లెండి' చిన్న జోకొకటి వేసింది.

దానికి ఇద్దరు నవ్వుకొన్నారు.

అలా శూన్యంలోకి చూస్తూ 'నేనంటే ముందునుంచి నీ కెందుకంత ఇష్టం సిరీషా? నాలో ఏం చూసి ప్రేమించావ్?'

'ఏం చూసేంటి? మనిషిని చూసి, మనసును చూసి.'

'కాదు అసలు సంగతి చెప్పవూ?'

'చెప్పను.'

'ప్లీజ్!'

'సరే నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?' పాతాళభైరవిలో రాజ కుమారుడిలా ప్రశ్నించింది.

'అబద్ధం ఎందుకు? నిజమే చెప్పు.'

అయితే ఒక చిన్నకథ చెపుతాను వినండి. అనగా అనగా ఒక మెడికల్ కాలేజీ. ఆ

## ఒక ప్రేమకథ

కాలేజీలో ఇద్దరమ్మాయిలు మూడవ సంవత్సరం చదువుకొంటున్నారు. వారిలో ఒక అమ్మాయి పేరు సిరీష. మరొక అమ్మాయిపేరు సుధ. ఇద్దరూ ప్రాణ స్నేహితులు. వారు ఒకరోజు ఎనాటమీ థియేటరులో పిచ్చాపాటీ మాట్లాడు కొంటూండగా టాపిక్ రిఫర్డ్స్‌మీదకు మళ్లింది. సుధ, చలపతి అనే రిఫర్డ్‌ను చూపెడుతూ 'అతను ఎనాటమీ పాసు అవ్వాలంటే ఇంకొక పంచవర్ష ప్రణాళిక పడుతూంది' అని అంది.

సిరీషకు ఆ అబ్బాయంటే అభిమానం

కాబట్టి సుధ అన్నమాటలకు కోపం వచ్చి 'క్లాసులకు రాడు, చదవడు కాబట్టి పరీక్షలు పోతున్నాయి. లేకపోతే ఎప్పుడో పాస్ అయ్యేవాడు. కావాలంటే పందెంకట్టు నేను అబ్బాయిని పాస్ అయ్యేలా చేయగలను' అని అంది. ఇక తక్కినదంతా డైరెక్ట్‌గా చెప్తాను వినండి. పందెం అంటే పందెం అనుకొన్నాం పండక్కి 'సీమెన్స్ స్టోరు'లో బాటిల్‌గ్రీన్ సింథటిక్ ఫైబర్‌చీర కొంది. నేనేమో వైలెట్ కలర్‌లో చిన్న చెక్స్‌ఉన్న టెరిన్‌చీర కొన్నాను. గెలిచిన వాళ్లకి వాళ్లు కొన్న చీర ఇచ్చేయాలని పందెం కట్టుకొన్నాం. పందెం మూలాన పండక్కి చీరకట్టుకోవడం పోస్ట్‌పోన్ చేశాం. దృఢంగా నిశ్చయించుకొన్నాను. చాల రోజులు ఆలోచించాను. పందెం అయితే ఈజీగానే కట్టేనుగాని దాన్ని గెలిచే ఉపాయం ఏమీ దొరకలేదు మిమ్మల్ని కూర్చోపెట్టి చదివించే అవకాశం అసలు లేదు.

పోని మీకు బుద్ధి వచ్చేటట్లు చెపుదా మనుకొంటే అది మంచి మెథడ్ కాదని పించింది. చివరికి ఒకటి ఆలోచించాను. ముందు మిమ్మల్ని ఎలాగైనా ఆకర్షించాలి. నా అందంలో నాకామాత్రం నమ్మకముంది. తరువాత మిమ్మల్ని ఎలాగైనా చదివించాలి. అందుకే మిమ్మల్ని ఎప్పుడూ సబ్జక్ట్సు తెలియని దానిలా అడిగేదాన్ని. అలా అడిగితే నైనా మీరు చదువుతారని. నేను ఆశించిందే జరిగింది...కాని...హార్ట్ గురించి చెపుతూ నా హార్ట్‌నే దోచుకుంటారని కలలోనైనా ఊహించలేదు. పందెం పందెంలా ఉండక మనిద్దరి మధ్య బంధం అయి కూర్చొంది'. నెమ్మదిగా ముద్దుముద్దుగా మురిపాలు ఒలికిస్తూ చెప్పింది సిరీష.

పందెం గెలిచాను. అనుకొన్నట్లుగా సుధ ఈ బాటిల్‌గ్రీన్ చీర ఇచ్చేసింది. ఈ చీరతోపాటు ఒక రత్నాన్ని కూడ పొందే అదృష్టం దక్కింది.' ఇసుక చేతిలో తీసుకొని చలపతి కాళ్లమీద పోస్తూ ...అంది.

నిజం !!! అంటూ వింత్ ఆప్యాయంగా భార్య నుదుటిమీద చిన్న ముద్దు పెట్టేడు చలపతి. ●

## నాయికాస్తవమ్

వందే యూత్యా మర్దనీ
వందే పార్టీ వర్ధనీ
వందే జవహర్ పుత్రికాం
వందే మౌక్తిక పౌత్రికాం
వందే పాక్ వినాశనం
వందే పావ విమోచనం
వందే 'భుట్టో' విపదాం
వందే 'బంగ్లా' వరదాం
వందే ముజీబు రక్షాకరం
వందే భారత యశకరం
వందే ప్రధానామాత్యణీ
వందే పదవి దాయిణీ
వందే దీన బాంధవి
వందే గరీబీ నిర్మూలనకరీ
వందే గందగీ క్షాళనకరీ
అనుదినం భవచ్చరణం భజామి
అనుదినం భవన్నామం జపామి
అనుదినం భవద్రూపం స్మరామి
మమ తత్ఫలం దేహి దేవి
మమ మినిష్టరీ గిరి కురు
మమ పార్టీ టిక్కెట్ కురు
అహం తవ పాదధూళిం
అహం తవ పాద రక్షం
నమస్తే 'ఇండియా ప్రియదర్శినీ'
నమస్తే 'ఇంద్రా గాంధీ నెహ్రూ'
నమస్తుం..
నమస్తే నమస్తే నమః
ప్రతిదినం నాయికా స్తవమ్ పఠేత్
రాజకీయ సుఖం లభేత్!!

బి. శ్రీరామరెడ్డి

## కలరాకి బలి!

నాగపూరుకు చెందిన వేరాంగన్‌లో ఆగస్టు 12 వ తేదీన కలరావచ్చి ఓ యిద్దరు టక్కున చనిపోయి, చాలామంది ఆ స్థితివరకూ వచ్చేశారట. ఈ దాబుణానికి కారణం ఏమిటో తేలక ఆ ఊరి పెద్దలంతా కలసి ఓ మాంత్రికుని శరణు వేడారట. రామ్‌దాస్ అనే కుర్రాడే దీనిక్కారణమని అతన్ని బలియిస్తే యీ దాబుణం ఆగిపోతుందని ఆ మాంత్రికుడు చెప్పాడట. రామ్‌దాస్ బౌద్ధమతాన్ని స్వీకరించాడట. ఆ ఊరి పెద్దలంతా కలసి రామ్‌దాసును యింట్లోంచి బయటికి లాగి, చంద్రభాగానది ఒడ్డుకు తీసుకువెళ్ళి, అతని చేత ఏవో పూజలు చేయించి, ఆనక అతన్ని బలి యిచ్చేశారట. శవాన్ని ఓ నూతిలో పారేశారట. ఈ శవం 13 వ తేదీన దొరికిందట. పోస్టుమార్టమ్, తదితర విచారణలో దొరికిన విషయాలను దాచిన నేరానికి ఆ డాక్టరుగారిని, ఓ పోలీసు అధికారిని కూడా పట్టుం అరెస్టు చేసిందటీ సంధర్భంలో.




## కేరళ నిరుద్యోగులు

కేరళలో విద్యావంతులైన వారిలో 9 లక్షల మంది నిరుద్యోగులున్నారట. వీరిలో 2068 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులనీ, 3450 మంది ఇంజనీరింగ్ డిప్లమోలనీ, 9894 మంది ఐ. టి. ఐ. సర్టిఫికేట్లువారనీ, లెక్కలుకట్టి ఆ ప్రభుత్వం తేల్చింది.

## తీగలాగితే ...

అక్టోబరు 3 వ తేదీన బెంగుళూరు మేయో హాలు భవనం రెండో అంతస్తులో ఓ గదిలో బాగా కుళ్ళిపోయిన ఓ శవం దొరికిందట. శవాన్ని ఎట్టి విధంగానూ గుర్తుపట్ట లేకపోవడంవల్ల నగరంలో కనబడకుండా పోయిన వారి జాబితాల కోసం పోలీసు తీవ్రంగా ప్రయత్నించిందట. చివరికి సెయింట్ జోసఫ్ కాలేజీ క్యాంటీను సొంతదారు అక్టోబరు ఒకటో తేదీనుంచీ కనబడడం లేదని తెలుసుకుని, ఆతనికి చెందినవారికి శవం ఫోటోలు చూపిందట. గుర్తుపట్ట లేకపోయిందువల్ల తిరిగి విచారణ ప్రారంభించిందట.

# ఒక వారం విపరీతం
## ఫాలాక్షుడు


దక్షిణ కెనరాలో శంకర నారాయణ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ఓ ఆస్తి వ్యవహారాలలో 1962లో ఆతను వేలిముద్రలు వేసినట్టు ఆరాలు తీసి, ఆ వేలిముద్రలతో శవం వేలి ముద్రలు పోల్చిచూసి, యీ శవం అతనిదే అని నిర్ధారించిందట పోలీసు. పోలీసు కథనం ప్రకారం ఆతను కృష్ణ అనే అతనికి తన క్యాంటీను యిచ్చేస్తానని అతని వద్ద వో అయిదొందల రూపాయలు తీసుకుని ఎగనామం పెట్టినట్టు, తత్ఫలితంగా ఆతను (సెప్టెంబరు 29 రాత్రి) నిద్రపోతుండగా, క్రిష్ణ అతన్నో రాయితో తల చితకేసి, చంపేసినట్టు తేలింది.

## సర్పంచి హత్య

22 వ తేదీ (అక్టోబరు) న గుంటూరుజిల్లా వంగిపురం గ్రామ సర్పంచి రామయ్య అనే ఆయన యింటి మీదకు కొంతమంది నక్సలైటు అనబడే వారు దాడిచేసి, ఆయన్ను పొడిచి చంపి, ఇంట్లోంచి నగానట్రా ఎత్తుకు పారిపోయారట.

## నిరోధ్‌ల కొరత!

పవిత్ర భారత దేశంలో నిరోధ్ తయారీ చాలటం లేదట. తయారీకన్నా నిరోధ్ కొనుగోలు చాలా ఎక్కువైనందువల్ల దేశంలో నిరోధ్ కొరత ఏర్పడిందట. తత్ఫలితంగా జపాన్ నుంచి 510 లక్షల నిరోధ్‌లను మనం దిగుమతి చేసుకుంటున్నామట - సర్వేజనాః సుఖినోభవన్తు.




## అతివ సాహసం!

అమృత్‌సర్‌లో వుత్సాహవంతులైన కొంతమంది వ్యక్తులు సిటీబస్సును నిప్పెట్టబోయేసరికి అందులో ప్రయాణీకులందరూ చరచరా దిగిపోయారట. మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న డాక్టరు సీతాశర్మ అనే ఆవిడ మాత్రం బస్సు దిగక, 'ఈ బస్సు ప్రజల సొమ్ము. దీన్ని . . . మన సొమ్మును మనమే నాశనం చేసుకోవాలని మీరు కోరుకుంటే కానివ్వండి. కానీ నేను మాత్రం బస్సు దిగను. బస్సుతో పాటు నన్ను కూడా బూడిద చెయ్యండి' అన్నదట. దాంతో ఆ వుత్సాహవంతులు నీళ్ళుకారి, జారుకున్నారట. ఆమెను అభినందిస్తూ ఆ ప్రభుత్వం ఆమెకు వో రెండు ప్రత్యేక యింక్రిమెంట్లు యిచ్చేశారట. ఆవిడ మాటవిగాద ధ్వంసకాండ మామూలున్న వారికి పారితోషకం మాటేమిటి మరి?

## కవరులో విషం!

అక్టోబరు 2 వ తేదీన బాన్‌లోని ఇజ్రేలీ రాయబారి కార్యాలయానికో గోధుమవన్నె కవరు వచ్చిందట. ఆ ఎడ్రసు సొంతదారు ఎవరూ లేనందువల అనుమానంతో అక్కడి వారా కవరును పోలీసులకు వప్పగించారట. ఆ కవరు లోపల మరో కవరు వుందని, ఆ కవరుకు విషపు పదార్థం వంటిది పూతపూసి వున్నదనీ, వాతావరణం తగలగానే ఆ విషం విజృంభించే స్వభావం కలిగి వున్నదని పోలీసులు తేల్చారట. ఇంతకీ ఆ కవరు ఎవరు ఎవరికి రాసిన ప్రేమలేఖో మాత్రం తెలియలేదు.




## చింతాడు కొమ్మన నగల మూట!

మైసూరు రాష్ట్రానికి చెందిన మడివాలా అనే చోట వో వడ్డీ వ్యాపారస్తుని యింట్లో ఒక దొంగ ప్రవేశించి, నగలు, వాచీలు ఎగ్గైరా 19 వేల రూపాయిల కిమ్మతు చేసేవి దొంగిలించి, (ఆగస్టు 16 న) అవి తీసుకుపోయి హాస్కూర్ అనే చోట వో చింతచెట్టు చిటారు కొమ్మకు మూట గట్టాడట. ఈ దొంగ ఆగస్టు 15 వ తేదీనే విడుదలయ్యాడట. పోలీసులు అతి చాకచక్యంగా యీ చింతచెట్టు చిటారు కొమ్మనున్నమూట చేజిక్కించుకున్నారు. ●

# విద్యార్థి

తేజోవతి




### జరిగిన కథ

తల్లికి ఇష్టంలేకపోయినా ఎం. ఎ. లో చేరాడు విద్యార్థి. తన అన్నకూతురు లక్ష్మిని విద్యార్థి వివాహం చేసుకుని జీవితంలో స్థిరపడాలని తల్లి సంకల్పం. కాని, లక్ష్మి ఎవరినో ప్రేమిస్తున్నట్లు తెలుసుకున్న విద్యార్థి, మేనమామతో వాదం పెంచుకుని తిరిగి వచ్చేస్తాడు, జ్ఞానాంబ విద్యార్థిని బాగా ఆకర్షించింది. ఇద్దరూ బాగా చనువుగా వుంటున్నారు లక్ష్మిని ప్రేమించిన మధూని నేతికి పట్టుకున్నాడు విద్యార్థి. కాని, అలాంటి మోసగాణ్ణి పెళ్ళిచేసుకోనంది లక్ష్మి. మధూకి బుద్ధి చెప్పి పంపించాడు విద్యార్థి. టెర్మినల్ పరీక్షలు అయిపోయాక ఇంటికి వెళ్ళాడు విద్యార్థి. తల్లి తెచ్చిన సంబంధానికి అతను ఇష్టపడలేదు. పెళ్ళి అన్నప్పుడల్లా అతని మనసులో జ్ఞానాంబ మెదులుతూ వుంది.

## 20

సాయం సమయం... ప్రొద్దు పడమటికి వాలే వేళ ... మిట్టమధ్యాహ్నం మిడిసిపడిన మార్తాండుడు క్రమంగా భూమిలోకి క్రుంగిపోతున్న వేళ...తమ ప్రియబాంధవుని పతనాన్ని చూడలేక కమలాలు ముఖాలు ముడుచుకునే వేళ ... ప్రపంచం వెలుగుకు వీడ్కోలిచ్చి చీకటిని ఆహ్వానిస్తున్నవేళ ...

బస్సు దిగివస్తూనే వుస్సురంటూ పంచలోవున్న పడక్కుర్చీలో వాలిపోయి, 'ఆశా !.. కాసిని మంచినీళ్ళియ్యమ్మా ...' అని కేక వేశాడు

ఆశ గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి ఇస్తూ, 'అన్నయ్యా...మొన్న నీకో టెలిగ్రాం వచ్చిందన్నయ్యా' అని చెప్పింది.

మంచినీళ్ళు త్రాగబోతున్నవాడల్లా ఆగి, 'టెలిగ్రామా ?!... ఏదమ్మా?' అన్నాడు ఆదుర్దాగా గ్లాసు క్రింద పెట్టేసి.

పరుగున వెళ్ళి తెచ్చియిచ్చింది ఆశ.

'జ్ఞానాంబ సీరియస్...స్టార్ట్ యిమ్మీడియట్లీ...జె. ఎల్...అన్న పొడి అక్షరాలు ...' అతడి కళ్ళు బైర్లుకమ్మాయి ... మెదడు మొద్దుబారినట్లయింది.

'మంచినీళ్ళు తాగలేదేం?...ఏమిటా టెలిగ్రామ్ అన్నయ్యా?' అని ప్రశ్నించింది.

'మా స్నేహితుడికి చాలా సీరియస్‌గా వుందిట' ఎలాగో పెగిలించుకుని అన్నాడు.

'అయితే యిప్పుడు వెంటనే వెళ్ళాలా అన్నయ్యా?'

అప్పటికిగానీ అతడు వెళ్ళాలన్న విషయం తట్టలేదు...వెంటనే కుర్చీలోంచి లేచాడు... అలా లేవడంలో కాలుతగిలి గ్లాసు నీళ్ళు ఒలికిపోయ్యాయి...లోపలికి వెళ్ళి పర్సులో కొంత డబ్బు పెట్టుకుని బయలుదేరాడు విద్యార్థి ధనమ్మగారికికూడా చెప్పకుండా.

గుంటూరు చేరుకునేసరికి చీకటిపడింది. ...ఊళ్ళో కరెంటుపోయింది కాబోలు ఎక్కడా లైట్లు లేవు...ఊరునంతా చీకటి కొండచిలువ మింగేసినట్లుగా వుంది... బస్సుస్టాండునుండి సరాసరి జ్ఞానాంబ గదికే రిక్షా మాట్లాడుకున్నాడు.

ఆ యింట్లో చీకటి రాజ్యమేలుతున్నట్లుగా వుంది...ఇంటి ముందు పొగడచెట్టు ఆ చీకట్లో భయోత్పాదకంగావున్నది ... అన్నిటికంటే భయంకరమైన నిశ్శబ్దం...గదిలో బుడ్డి దీపం వుండనా ఆరిపోనా అన్నట్లు వెలుగుతోంది. ... పంచలో జ్ఞానాంబ తాలూకు కుంటి కుర్చీ కనిపించలేదు...

అదిరే గుండెలతో లోపల కడుగు పెట్టిన విద్యార్థి...వెన్నెల దిన్నెదుకు చాపమీద లేచి కూర్చున్న లక్ష్మిని చూచి,

'జ్ఞానాంబ ఏదీ లక్ష్మీ ?...ఎలావుంది తనకు?' అని అడిగాడు కంపిత స్వరంతో.

వీడిపోయిన జుట్టును మళ్ళీ వేలుముడి వేసుకుంటూ, 'మొన్ననగా టెలిగ్రాం యిచ్చాను. వెంటనే అందలేదా బావా?' అని అడిగింది లక్ష్మి మెల్లిగా.

'నేను యివ్వాళ సాయంత్రమే అక్కయ్యా వాళ్ళ వూరినుండివచ్చాను, ఆశ టెలిగ్రాం చూపించగానే పరుగెత్తుకు వచ్చాను ... జ్ఞానాంబ ఎక్కడవుంది?... ఆస్పత్రిలో చేర్పించారా?...ఏ వార్డు తెలుసా లక్ష్మీ... నీకు?...రిక్షాకూడా అట్టే పెట్టి వచ్చాను. త్వరగా చెప్పు లక్ష్మీ...'

'లేరు బావా... జ్ఞానాంబగారు లేరు.. ఈ ప్రపంచంలోనే లేరు...'

'లక్ష్మీ ? !...' ఒక్కసారిగా కుప్పకూలినట్లు అక్కడే కూలబడిపోయ్యాడు...

'అవును బావా... నేనయినా ఆరోజే వచ్చాను కాబట్టి కడసారి చూడగలిగాను... నువ్వు వెంటనే వస్తే...కళేబరాన్నయినా చూస్తావనుకొన్నాను ..అయితే చనిపోయిందని యిస్తే అక్కడే కుప్పకూలి పోతావని సీరియస్ అని యిచ్చాను.'

విద్యార్థి తలపట్టుకుని కూలబడిపోయి అయోమయంగా చూస్తున్నాడు ...

'టైఫాయిడ్ వచ్చిన విషయమే నాకు తెలియచెయ్యలేదు...అది తగ్గాక ఆరోగ్యం విషయం అశ్రద్ధ చేసిందిట... మందులూ టానిక్కులూ వ్రాసి యిస్తే ఏవీ వాడలేదుట .. మళ్ళీ జ్వరం తగిలినా యింక సెలవు లేదు' అంటూ రెండు రోజులు స్కూలుకు కూడా వెళ్ళిందిట ... మూడోరోజు సంధి పేలి అప్పుడు యింటి వాళ్ళు హాస్పిటల్లో చేర్పించి, వాళ్ళు వాళ్ళకు టెలిగ్రాం యిచ్చారట ... వాళ్ళు వచ్చాక నాల్గురోజులకు ... అంతా అయిపోయింది...' కారే కన్నీళ్ళను చీరచెరగుతో తుడుచుకుంటూ చెప్పుకుపోతుంది లక్ష్మి...

విద్యార్థికి వేమీ వినపడ్డం లేదు ... గుండెల్లో పెద్ద బరువు పెట్టినట్లుగా, శరీరంలోని సర్వాంగాలూ చైతన్యశక్తిని కోల్పోయినట్లుగా, గొంతుకలో ఏదో పెద్ద వుండ అడ్డుపడినట్లుగా వుంది తప్ప కంటి వెంట ఒక్కబొట్టుకూడా నీటిచుక్క రా

లేదు...

'అయ్యగారూ?...' రిక్షావాలా బయట నుండే కేకవేశాడు...

విద్యార్థి మెల్లిగా లేచాడు... 'వస్తాను... లక్ష్మీ...' అనేసి నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ వచ్చి రిక్షాలో కూచున్నాడు... ఇంటిముందు రిక్షాదిగి, జేబులో చెయ్యిపెట్టి చేతికందిన నోటు తీసి యిచ్చాడు... అది ఐదరూపాయల నోటో, పదరూపాయలనోటో కూడా చూడలేదు...

చీకటిలో తడుముకుంటూ తాళంతీసి లోపలికెళ్ళి క్యాంప్‌కాట్‌మీద వాలిపోయాడు...

చుట్టూ చీకటి...అంతులేని చీకటి...

ఈ అనంత విశ్వంలో తను ఒంటరిగాడు...

చీకటిలో స్మశానంలో ఒంటరిగా నడుస్తున్నలాంటి భయమేదో ఆవహించిందతడిని...

అగాధమైన సముద్ర మధ్యంలో ఒంటిగా యీదుతూ అలసిపోయిన ఈతగాడి నిస్సహాయత... కానీ ఈ చీకటి... యీ నిశ్శబ్దం... యీ ఒంటరితనం... యీ తుఫానే తనకు కావాలనిపిస్తోందిప్పుడతడికి...

ఊళ్ళో కరెంటు వచ్చింది... కానీ విద్యార్థికి ఆ చీకటే ఆప్యాయంగా వున్నట్టుంది... లేచి లైటు వేసుకోకుండా అలాగే పడుకున్నాడు...

ఆ రాత్రేకాదు మర్నాడు కూడా లేవలేదు విద్యార్థి...పచ్చి మంచినీళ్ళుకూడా ముట్టలేదు ... ఇంటివాళ్ళు అప్పుడప్పుడూ వచ్చి, 'కాఫీ కావాలా?...భోంచేస్తారా?' అని అడిగి వెళ్ళేవాళ్ళు... ఏమీ వద్దన్నాడు విద్యార్థి...

మర్నాడు పొద్దున లక్ష్మి వచ్చింది...

పెరిగినగడ్డం, లోతుకుపోయిన కళ్ళు, పీక్కుపోయిన ముఖం, గిజిగాడి గూడులా వున్నజుట్టు, పంచాపి కంటుకుపోయిన



విద్యార్థి వైపు చూచి విశ్వసిస్తేత అయింది లక్ష్మి.

'ఏం బావా వొంట్లో బాగా లేదా?... నా కెందుకు కబురు చెయ్యలేదూ?'

'లక్ష్మీ ఎందుకు వచ్చావు లక్ష్మీ యిక్క

# విద్యార్థి

డికి?...రాకు యీ యింట్లోకిరాకు...నాకు దగ్గరగా రాకు...నా నీడ పడేచోట కూడా అడుగు పెట్టకు...జ్ఞానాంబవున్న ఆ యిల్లు కూడా ఖాళీచేసి వేరే యిల్లు తీసుకో... నాకు లక్ష్మీ ... నేనూ, జ్ఞానాంబా శాపోప హతులం ... మేము ఎక్కడవుంటే అక్కడ సర్వనాశనం తప్పదు లక్ష్మీ...' అన్నాడు పిచ్చిగా...

'ఫరవాలేదులే బావా ... నీకా భిగు లొద్దు ... నేను ఎక్కడవుంటే అక్కడ మంచే జరుగుతుంది' అంటూ దగ్గరకువచ్చి ఒంటిమీద చెయివేసి చూసింది ... ఒళ్ళు అవగింజవేస్తే పేలిపోయేంత వేడిగా వుంది...

ఇంతలోకే యిల్లుగలవాళ్ళమ్మాయివచ్చి 'ఇదిగోండి విద్యార్థిగారు పాలు మా యింట్లో పోయించుకోమంటే పోయించుకున్నాం... కాఫీ పెట్టి యిస్తామన్నా వద్దన్నారు, నిన్నటినుండీ ఏమీ తీసుకోలేదు' అంటూ పాలు యిచ్చింది...

లక్ష్మి వెంటనే స్టౌ అంటించి కాఫీ పెట్టింది విద్యార్థి వద్దంటున్నా విన కుండానే...

'ముందీ కాఫీతాగు బావా...'

'వద్దు...నాకు తాగాలని లేదు... నన్ను బలవంతం చెయ్యకు ... నువ్వు తాగెయ్.'

'ఏమిటి బావా యీ పిచ్చి?... పోయిన వాళ్ళతో పోతామా ? ... ఏమీ లేకుండా ఎన్నాళ్ళలా వుపవాసాలు చేస్తావు ? ... నామాట విని తాగుబావా ...' ప్రాధేయ పడింది...

'నేనెందుకు పోతాను లక్ష్మీ!...జ్ఞానాంబ అదృష్టవంతురాలు ... శాపంగా మారిన జీవితంనుండి కనీసం విముక్తి అయినా లభించింది ... నాకు ఆ అదృష్టం కూడా వుండదులే లక్ష్మీ...'

'ఏమిటి మరీ యింత బేలగా అయి పోతున్నావ్ బావా?...నీకో ఆశయం వుంది... ఒక లక్ష్యం వుంది...ఆ లక్ష్యం ఏం చెయ్య దల్చుకున్నావ్ ? ... అనుకున్నది సాధించి తీరుతానని అన్ని బీరాలు పలికినవాడివి అన్నిటినీ మర్చిపోయ్యావా?'

'వొద్దు... లక్ష్మీ వొద్దు ... ఆమాట ఎత్తవద్దు. నాకు భయం వేస్తుంది...మన జీవితాలు యిలా బానిసల్లా వెళ్ళిపోవాల్సిందే. చచ్చినపాముల్లా, కుక్కిన పేనుల్లా, విధి చేతిలో కీలుబొమ్మల్లా ఆడాల్సిందే . . మనకు ఆశలు వద్దు... ఆశయాలూ వద్దు. లక్ష్యాలూ వద్దు ... వాటిని సాధించాలనే

# పళ్ళు, కూరగాయలు సులభ పద్ధతిలో నిలువచేయండి

మీకు నచ్చిన పళ్ళు, కూరగాయలు సంవత్సరమంతా కావాలని మీరు అభిలషిస్తారా? అలా అయితే భారత ప్రభుత్వం నిర్వహించే కమ్యూనిటీ కేనింగ్ అండ్ ప్రిజర్వేషన్ సెంటర్‌ను సందర్శించండి. మీకు నచ్చిన పళ్ళతో జామ్, జెల్లీ, పచ్చళ్ళు, రసాలు, పానీయాలు, ఊరగాయలు, మార్మలాడ్ తయారుచేయించుకోండి. ఈ కేంద్రాన్ని సందర్శించి పళ్ళు, పంచదార ఎంత పరిమాణంలో కావాలో సంపాదించండి. వాటిని తీసుకెళ్ళి నామ మాత్రము చెల్లించి మీకు కావలసిన పదార్థాలు తయారు చేయించుకోండి.

శిక్షణ: అవి తయారుచేసే పద్ధతి కావాలన్నా నేర్చుకోవచ్చు. శిక్షణ ఉచితము. రెండు వారాల్లో పనినేర్చుకుని యోగ్యతా పత్రము పొందవచ్చు.



కమ్యూనిటీ
కేనింగ్ అండ్
ప్రిజర్వేషన్
కేంద్రము

6, రామచంద్ర అయ్యర్ వీధి,
త్యాగరాయనగర్, మద్రాసు-17
ఫోన్ : 444478

బ్లాక్-1, కుమార పార్క్,
వెస్ట్ ఎక్స్టెన్షన్ బెంగళూరు-20
ఫోన్ : 26976

2-2-2, యూనివర్సిటీ రోడ్,
హైదరాబాద్-7.
ఫోన్ : 71678

నం. XXVII/17,
వలంజంబలమ్, త్రిపుణితుర రోడ్,
ఎర్నాకులమ్, కొచ్చిన్-18
ఫోన్ : 32261

davp 72/336

# విద్యార్థి

లేదా వద్దు...వద్దు లక్ష్మీ వద్దు ... విధికి ఎదురుతిరిగి జ్ఞానాంబ ఏమయింది? ... నేను ఇంక ఎదురు తిరగను' ఆవేశంగా అన్నాడు విద్యార్థి...

'ఛీ! ... జ్ఞానాంబగారితో యిన్నాళ్ళ స్నేహంలో నువ్వు నేర్చుకున్నదిదేనా? ... ఈ మాటలే ఆవిడ విని వుంటే ఆత్మహత్య చేసుకుని వుండేది ... అదృష్టవంతురాలు యిలా నీరికి మాటలు వినకుండా చచ్చిపోయింది.'

'లేదు లక్ష్మీ...తను బ్రతికున్నన్నాళ్ళూ నేర్పిన పాఠాలు వేరు, చచ్చిపోయి నేర్పిన పాఠం వేరు...'

'బావా ... అసలావిడ అదృష్టవంతురాలు కాబట్టే అడుగడుగునా బేజారెత్తి పొయ్యే నీలాంటి బలహీనుడ్ని పెళ్ళిచేసుకోకుండా చచ్చిపోయింది. ప్రాణాలు అయినా యిచ్చిందిగానీ లక్ష్యం వదలలేదు... చివరికి సంధి పుట్టి అంత్యఘడియల్లో వున్నప్పుడు కూడా ... 'నేనే గెలుస్తాను... గెలుపు నాదే' నంటూ కేకలు పెట్టిందిట. నీకావిడ పేరెత్తే అర్హతకూడా లేదు బావా.'

'లక్ష్మీ ... నువ్వేమన్నా అను ... నేను ఎదురు తిరగను...జ్ఞానాంబ తనను నమ్ముకున్న వాళ్ళందర్నీ నట్టేట్లో ముంచి పోయింది...నేనుకూడా అలాగే పోతే మా అమ్మ గతేంకావాలి?...మా చెల్లి తమ్ముళ్ళు ఏం కావాలి?'

లక్ష్మి క్షణంసేపు మాట్లాడలేదు ... కాస్సేపు ఆలోచించి,

'అవును బావా...నువ్వన్నట్టు జ్ఞానాంబలా నువు నీ వాళ్ళను అన్యాయం చెయ్యకూడదు...మీ అమ్మని, చెల్లెళ్ళని ఎవరు చూస్తారు...పైగా చదువంటూ 'బోలెడు అప్పుకూడా చేశావ్...నీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోకపోతే ఎలా బావా...ఆలోచించు.' లక్ష్మి అతడి మంచందగ్గర కూర్చుని ఏసి పిల్లవాడిని బుజ్జగించినట్టు బుజ్జగిస్తూ, కాఫీ చల్లారుతూ అంది. 'లే బావా' అని.

విద్యార్థి ఏదో ఆలోచిస్తున్నాడు ... యాంత్రికంగా లేచి గ్లాసందుకుని మెల్లి మెల్లిగా తాగేశాడు...మళ్ళీ పడుకున్నాడు ఏదో ఆలోచిస్తూ.

లక్ష్మి లేచి తలుపులు దగ్గరవేసి బయటకు వెళ్ళిపోయింది... మరో అరగంటలో డాక్టరును తీసుకువచ్చింది...విద్యార్థి ఒక్కసారి మిర్రుమిర్రున చూచాడు ... కానీ ఆయన ముందు ఏమనగలడు ?...,డాక్టరు జ్వరం చూసి...యింజక్షను యిచ్చి కొన్ని టాబ్లెట్స్ యిచ్చి వెళ్ళిపొయ్యాడు.

లక్ష్మి మళ్ళీ ఐదునిముషాల్లో కాఫీ పెట్టి టాబ్లెట్ తెచ్చియిచ్చింది.

'నాకక్కరలేదు .. నేను వేసుకోను ... అసలు ఎవర్నడిగి తీసుకొచ్చావ్ డాక్టర్ని?'

'బావా ... నువ్వొకసారి అన్నావ్ గుర్తుందా?... 'నువ్వు నాకు మేనమామ కూతురివి. మనది రక్తసంబంధం ... ఈ బంధం తెగిపోదు' అని...నిజం బావా ఆ బంధం తెగిపోదు.'

'నాతో ఎవరికీ ఏ బంధాలు వద్దు... నాకు ఏమాత్రలూ వద్దు...ఆ మాత్రలూ మందూ ఎత్తి దిబ్బలోకొట్టు. నాకక్కరలేదు' మారాం చేస్తున్నట్టు అన్నాడు.

'బావా...వస్తేందుకు కావచ్చింది... నేనింతదాకా వచ్చి మంచినీళ్ళుకూడా గొంతులో పోసుకో లేదు... నిన్నింతా కన్పించకపొయ్యేవరకి ఎలావున్నావో చూచిపోదామనివచ్చాను,


పార్లే గ్లూకో-
బిస్కట్లు
ఎక్కువ రుచిగలవి-
ఎక్కువ శక్తితో
నిండినవి
విటమిన్లు,
ప్రోటీన్లు,కాల్షియమ్‌వున్న
పాలు,గోధుమ,పంచదార,
గ్లూకోస్‌ల శ్రేష్ఠత
ఎల్లప్పుడూ వీటిలో
వుంటాయి.
PARLE
BISCUITS
Gluco
పిల్లలు పార్లే బిస్కట్లు తినాలి
పెరిగి ఆనందంతో వుండాలి
భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు పార్లే గ్లూకో

నువ్వు మాత్ర వేసుకుని కాస్సేపు పడుకుంటే నేను యింటికి వెళ్ళి గుప్పెడు మెతుకులు తిని వస్తాను...నువ్వు యిలాగే మొండిగా వుంటే నేనూ యిలాగే కూచుంటాను...



నీ యిష్టం...' అన్నది.

'కూచో...నువ్వు తినకపోతే నాకు బాధను కున్నావా?...'

లక్ష్మి మాట్లాడలేదు...మంచం పక్కన కూర్చుని విసురుతోంది... అరగంట గడిచింది...లక్ష్మి లేవలేదు.

ఛరున లేచాడు విద్యార్థి.

'లే...ఇక్కడినుండీ లే...ముందు నా యింటినుంచీ పో...నువ్వుకాదూ... నన్నీ పరిస్థితికి తెచ్చింది... ఆనాడు నువ్వావిధంగా అనకపోతే నేనీ చదువులోకి దిగివుండేవాడిని కాను...ఇప్పడీ స్థితిలో వుండేవాడినీ కాను... లే...లేచి నా యింట్లోంచి పోతావాపోవా?' అయూనపడ్డాన్నే లేచాడు శివమెత్తినట్టు.

లక్ష్మి కదలలేదు.

'కొట్టు బావా...కొట్టు ... నువ్వు ఏ శిక్ష విధించినా భరిస్తాను...కానీ ఒక్కటి మాత్రం నిజం బావా...కొన్ని కొన్నింటి విలువ అందివచ్చిన రోజు తెలియదు ప్రయత్నపూర్వకంగా సాధించుకుంటే తప్ప...కాని నువ్వు బయటికి గెంటే తలు నేనుకున్నా నేను తలువవతలే కూర్చుంటాను. నీ యిష్టం' అంది.

హతాశుడయ్యాడు విద్యార్థి... అతడికి నీరసంవలన మాటలు రావటం లేదు. ఇక ఎక్కువ మాట్లాడలేక పొయ్యాడు.

'అబ్బా! ... నువ్వెక్కడ దొరికావు మొండీ...' చేతులెత్తి కసికొద్దీ తల బాదుకున్నాడు విద్యార్థి ... 'పొయ్యి మాత్ర పొయ్యి...కాఫీ పోస్తావో... మందు పోస్తావో, విషమే పోస్తావో పొయ్యి...' అంటూ నోరు తెరిచాడు.

లక్ష్మి నవ్వుతూ మాత్రవేసి కాఫీ తాగించింది. 'నేను నీ మరదల్ని బావా. నువ్వు మొండి అయితే నేను జగమొండిని' అన్నది.

ఆ తర్వాత అరగంటలో యింటికెళ్ళి భోజనంచేసి వచ్చింది. గంటగంటకూ టెంపరేచర్ చూస్తూ మందు యివ్వడాని కని ఆ రాత్రికి అక్కడే పడుకోదల్చుకున్న లక్ష్మిని చూచి, 'నువ్వు నీ గదికి వెళ్ళిపో... లేనిపోని మాటలు వస్తాయి. ఆరోజు పుత్తి పుణ్యానికే అన్నాడు మధూ...రాత్రికి నన్ను ఏ పెళ్ళివచ్చి ఎత్తుకెళ్ళదులే నువ్వు యింటికెళ్ళు' అన్నాడు విద్యార్థి...

'వచ్చినమాట ఎలాగూ వచ్చింది. పేరెలాగూ చెడిపోయినదాన్నే. నీకు అంతగా భయంగావుంటే నేను పక్క యింటివాళ్ళింట్లో పడుకుని గంటగంటకూ లేచి వస్తాను సరేనా.'

'ఏదో ఏడువ్వు బాబూ...ఇక నీకు నేను చెప్పలేను' అని విసుక్కున్నాడు విద్యార్థి.

వారం రోజులకు జ్వరం తగ్గి పత్యం పెట్టారు విద్యార్థికి. అతడికి జ్వరమైతే తగ్గిందికానీ అతడికి టేబిలుమీది పుస్తకాలన్నీ కాటెయ్యడానికి సిద్ధంగా వున్న విషసర్పాల్లా అనిపిస్తున్నయి ... ఇక పుస్తకం ముట్టనన్నాడు ... 'చదువు' మాటెత్తనన్నాడు. లక్ష్మి ఎంతో చెప్పిచూసింది. సమ్మె ముగిసి కాలేజి తెరిచారు. సత్యం వాళ్ళ నాన్నగారు పోయినందున అతడింకా రాలేదు కానీ మిగతా ఫ్రెండ్స్‌వచ్చి చూసి వెళ్ళారు. వాళ్ళందరూకూడా ఎంతో చెప్పి చూశారు. కానీ విద్యార్థి వినలేదు. చదువు మానుతానని ఖచ్చితంగా చెప్పాడు.

ఆరోజు విద్యార్థి బలవంతం మీద స్కూలుకు వెళ్ళింది లక్ష్మి. అతడికి యిక

ఎక్కడ వుండ బుద్ధిపుట్టలేదు: నెమ్మదిగా లేచి లేని ఓపిక తెచ్చుకుని సామానంతా సర్దుకోడం మొదలుపెట్టాడు. అలా సర్దుతుంటే గోడనున్న వేంకటేశ్వరస్వామి పటం కన్పించింది. దాన్ని చూసి మనసులోనే అడిగాడు 'ఏంసామీ! తృప్తిగా వుందా యివ్వాడు?...మనుషుల్ని యిన్ని కష్టాలు పెట్టి నువ్వు బావుకునేదేమిటి?... అభీష్టాలు తీర్చుకుంటూ, హా ఆత్మతృప్తిని పొందనివ్వకుండా ఆటంకాలు కల్పించి నువ్వు ఏం మూటగట్టుకుంటావ్? అయిందిగా నీ కోరిక తీరింది. నేను వదుల్తు



మానేస్తున్నాను, ఇక నిశ్చింతగా వుండు' చాలా కసిగా అనుకున్నాడు.

ఆ మాటలకు ఆ పటం నవ్వుతున్నట్లుగా అనిపించింది విద్యార్థికి!...పరుగు పందాలలో దమ్ముపట్టి పరుగెడుతుంటే ఎదురు వచ్చి 'డాష్'యిచ్చి పడగొట్టి, నవ్వుతున్నట్లనిపించింది విద్యార్థికి. పళ్ళు పటపట కొరికాడు.

ఒక్క విసురున లేచి ఆ పటాన్ని గోడ నుండిలాగి...నేల కేసి కొట్టబోయ్యాడు విద్యార్థి.

కానీ తన చేతిలోవున్న ఆపటం...యింకా విజయగర్వంతో...యింకా యింకా వికృతంగా నవ్వుతున్నట్లనిపించింది...ఆ విజయాట్టహాసం అతడి మనోవీథిలో మార్మ్రోగినట్లయింది!...

ఒక్కసారి వెర్రి ఆవేశంవచ్చింది విద్యార్థికి...అతడిలో నిద్రాణమైవున్న ఏదో శక్తి జాగృతమై, తోకతొక్కిన కోడె త్రాచులా లేచినట్లయింది... కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి ... శరీరం ఆపాదమస్తకం వణికిపోతోంది...ఆయాసంతో ఉచ్ఛ్వాస నిశ్వాసలు వేగంగా జరుగుతున్నాయి ...

ఏయ్ దేముడా! గెలిచాననుకొని నవ్వుతున్నావ్ కదూ?...

కానీ...నువ్వు గెలవలేదు ... నేను ఓడిపోలేదు...ఓడిపోనుకూడా.

ఇదుగో నిన్ను పగలగొట్టడం అసమర్థుడి లక్షణం అవుతుంది... నేను పగలగొట్టను...ఇదుగో మళ్ళీ యిక్కడే పెడతాను...మానున్నాడు ... నీముందే నిన్ను ఓడించేస్తాను...నా లక్ష్యం సాధించి తీరుతాను...కానీ...ఇదుగో దేముడూ యిటు చూడు.

నేను మనిషిని. నేను సంకల్పించింది సాధించి తీరుతాను...

కానీ ఒక్క షరతు...నామీద కసితో వాళ్ళను ఏమన్నా చేశావా?...అది నీచేతగానితనమవుతుంది...ఏమన్నా చెయ్యదల్చుకుంటే... యిదుగో నేనున్నాను ... నన్ను చెయ్యి...సరేనా?...

ఎదుటనున్న వ్యక్తితో మాట్లాడుతున్నట్లే అన్నాడు తన వూహాప్రత్యర్థితో విద్యార్థి.

పటాన్ని యధాస్థానంలో పెట్టేశాడు. వర్థిపవన్నీ విప్పి మళ్ళీ యథాస్థానంలో సరే సి, ద్విగుణీకృతోత్సాహంతో కాలేజికి బయలుదేరాడు.

(ఇంకా వుంది)

---

## హైదరాబాద్ ...

(7వ పేజీ తరువాయి)

మతులు అందుకుంది. పూర్వపు రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రివంటి ప్రముఖుల సమక్షంలో ఆమె అసంఖ్యాకంగా కచేరీలు చేసింది. ఆమె సంగీతాన్ని దైవస్వరూపంగా, కృతిని ఆధ్యాత్మిక ప్రపంచ ప్రాప్తి నావగా భావిస్తుంది. పారలౌకిక విషయాలకేకాక సంగీతాన్ని ఎన్నో మానసిక, బౌద్ధిక వ్యాధుల నివారణకూ వినియోగించవచ్చునని, ఆమె విశ్వాసం: అదే ఆమె ఆదర్శం ఆర్తులకు సంగీతంతో సంతోషశాంతులు చేకూర్చడం లక్ష్యమైన ఈమెను శ్రీమతి శాంత అనడమూ సార్థకమవుతుంది.

**జామ్‌బాగా? జమునిబాగా?**

మొజ్జంజాహీ మార్కెటునుంచి నవరంగ్ టాకీస్‌వరకు ఎప్పుడూ ఏదో, ప్రమాదంలో చిక్కుకుని కిటకిటలాడుతూ పోతున్నట్లున్న జనసందోహంనుంచి వెలుపలికి వచ్చిన వారిని చూస్తే వూలదండ వేసి ఊరేగిద్దా మనిపిస్తుంది, నాకు. ఆ గుంపునుంచి బయటపడిన సైకిలారోహికి పరమ వీరచక్రం, బతికివుండగానో, మరణానంతరమో లభించవలసిందే! పళ్ళమండీలు ఇరువైపులా మధుర గంధాలు వెదజల్లుతూంటే, ముదిగిన కుళ్ళిన పళ్ళతో ఉక్కిరిబిక్కిరయిన పెంట్లతోట్లు దుర్గంధాలు కక్కుతూంటే, కుళ్ళిన పళ్ళను మేయడానికి తండోపతండాలుగా గుమిగూడిన గోమాతలు, మహిషభగినులు — ఆహా! ఆ ఫర్లాంగూ దాటి వచ్చినవాడు హమ్మయ్య అనుకుంటూ, నవరంగ్ టాకీస్ ప్రకటన చిత్రాలు చూస్తూ, క్షణం నిలబడి సేద తీర్చుకొని వెళ్ళతాడు—అదృష్టవంతుడు. దురదృష్టవంతుడు వికలాంగుడు కావడం, మరణించడం సహజం — అక్టోబరు లోనే అలాటి దుర్ఘటన జరిగింది. అందుకళ్ళే ఈ ప్రాంతాన్ని జామ్‌బాగ్ అనడంకన్నా జమునిబాగ్, లేక యమారామం అంటే బాగుంటుందేమో! అలాటి అపరిశుద్ధ ప్రాంతంలో అమ్మే పళ్ళతో ఎన్ని అంటురోగాలు అయాచితంగా ఆమడలు పయనిస్తాయో కూడా చెప్పలేము. మునిసిపాలిటీకిన్నా, చైతన్యంలేని, పరిశుభతా దృష్టిలేని పౌరులే దీనికి కారణమని నేనంటాను.

**ఉపశ్రుతి**

'నీవు ఆంధ్రోడివా? అన్నది రాగలత—తొమ్మిది సంవత్సరాల నా మేనగోడలు. 'ఔను' అన్నాను. 'మరి ఎట్ల నే? మామయ్య ఆంధ్రోడంట!' అక్క చెల్లెలు వసుప్రదవైపు తిరిగి ప్రశ్నించింది. నేను పరిశీలిస్తున్నాను. 'మనం తెలంగాణా వాళ్ళం. మరి మామయ్య ఆంధ్రావాడు. గెట్ల?' అని చిన్నచెల్లెలు వాగీశ్వరివైపు తిరిగి ప్రశ్నార్థకంగా తలవూపింది వసుప్రద. ముగ్గురికీ ఐదునిమిషాలు ఏమీ తోచలేదు పెద్ద సమస్య. పసిపాపల రక్తంవరకు వెళ్ళిన సమస్య—పరిష్కారం ఏమిటా అని పరిశీలిస్తున్నాను. 'మన మామయ్యే కదవే!' అని ముత్యాలు ఒలికించింది వాగీశ్వరి. ●

---

అవీ—ఇవీ


**తెలుగు నాటికల పోటీ ఉత్సవం**

గత రెండు సంవత్సరాలలో నిర్వహించినట్లే, యీ సంవత్సరం కూడా ఆంధ్ర అసోసియేషన్ అక్టోబరు 6, 7, 8 తేదీలలో తెలుగునాటికల పోటీ ఉత్సావాన్ని నిర్వహించింది. అసోసియేషన్ ఆవరణలో జరిగిన యీ ఉత్సవంలో ఏడు ఏకాంకి నాటికలు ప్రదర్శించారు. సమకాలీన సమస్యలపై ఆధారపడిన యీ నాటికలు మంచి పోటీపడి, కళాప్రియులను అలరించాయి. ఈ ఏడు పోటీలో ప్రత్యేక ఆకర్షణ — స్త్రీలు మాత్రమే నటించిన రెండు నాటికలు:— 'లాకౌట్', 'మండోదరి మహిళా మండలి'. (ఒ. వి.)

* * *

స్థానిక శ్రీహనుమంతరాయ గ్రంథాలయ కార్యనిర్వాహక వర్గం వారి అధ్వర్యాన అక్టోబరు 23వ ప్రముఖ సంఘసేవకులు జాతీయవాది శ్రీ వెలిదండ్ల హనుమంతరావుగారి 40వ వర్ధంతి ఉత్సవాలతో పాటు పాటల పోటీలను ఎనిమిది రోజులపాటు నిర్వహించారు (ఒ. వి.)

Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press 6 & 9 Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor: S. Radhakrishna.



1972 వసంతకాలానికి కొత్తరకం ఉడుపులు ధరించిన మోడల్ అమ్మాయి పేరు సోంజాపుజిన్. ఇటీవల లండన్‌లో వీటి ప్రదర్శన జరిగింది.



శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు
తలనొప్పి, ఫ్లూ, పంటినొప్పి,
ఒళ్లునొప్పులని
వెంటనే పోగొడ్తాయి
శాలోఫెన్‌లోని ఔషధాలు
డాక్టర్లు సిఫార్సు చేసేవే.
శాలోఫెన్ ఉన్నచోట
బాధ ఉండదు.
SALOFEN
ANALGESIC TABLETS
SALOFEN